WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, ఏప్రిల్ 8, 2025

సంపుటి - 21 సంచిక 201 వెల - 7 పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

TV3 CHANNEL

రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి
సంతాపం తెలిపిన సీఎం చంద్రబాబు 2

## నా వార్నింగ్‌ను చైనా లెక్క చేయలేదు

డొనాల్డ్ ట్రంప్



**అమెరికా:** అమెరికా ప్రతీకార సుంకాల దెబ్బకు ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు కుప్పకూలుతున్నాయి. కానీ ట్రంప్ మాత్రం తగ్గేదే లేదంటున్నారు. తన వ్యూహం ఫలితాన్ని ఇస్తోందని చెప్పుకొచ్చారు. ఇంధన ధరలు, ద్రవ్యోల్బణం తగ్గుతోందని అన్నారు. అమెరికాకు జవాబుగా చైనా సుంకాల విధించడంపై కూడా మండిపడ్డ ట్రంప్ ఇదంతా మునుపటి అమెరికా అధ్యక్షులు చేసిన పనే అంటూ గయ్యిమన్నాడు. తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ఆయన పెట్టిన పోస్టు ప్రస్తుతం కలకలం రేపుతోంది. ‘‘ఇంధన ధరలు తగ్గాయి. వడ్డీ రేట్లు కూడా తగ్గాయి (ఫెడరల్ రిజర్వ్ తన నత్తనడక మాని వడ్డీ రేట్లను తగ్గించాలి). ఆహారం ధరలు కూడా తిరోగమనంలోనే ఉన్నాయి. అసలు ద్రవ్యోల్బణమే లేదు. అమెరికా విధానాలను దుర్వినియోగ పరిచిన వారి నుంచి బిలియన్‌ల కొద్దీ డబ్బును రాబడుతున్నాం. కానీ చైనా మాత్రం అమెరికాపై సుంకాలు విధిస్తోంది. ఇప్పటికే ఉన్న సుంకాలకు తోడు అదనంగా మరో 34 శాతం టారిఫ్ విధించింది. నా వార్నింగ్‌ను లక్ష్య పెట్టలేదు. అమెరికా ▸▸తరువాయి2లో

# ఏ సమస్య ఉన్న మా ఇంటి తలుపు తట్టండి

**24 గంటలు అందుబాటులో ఉంటా: మంత్రి**
- మంగళగిరి ప్రజా సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటాం

వివరాలు 2లో..

మన ఇల్లు.. మన లోకేష్ కార్యక్రమం ప్రారంభించిన మంత్రి లోకేష్



*మంగళగిరి ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని మంత్రి లోకేష్‌కుమార్ అన్నారు. నారా లోకేష్ సోమవారం మంగళగిరి నియోజకవర్గంలో మూడో రోజు ‘మన ఇల్లు. మన లోకేష్’ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన కొలనుకొండ, ఉండవల్లి, ఇప్పటం గ్రామాలతో పాటు మంగళగిరి పద్మశాలి బజారుకు చెందిన మొత్తం 624 లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను మంత్రి నారా లోకేష్ అందజేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని చంద్రబాబుతో చేసిన ఛాలెంజ్ నిలబెట్టుకున్నానని అన్నారు.*

**అమరావతి (నినాదం):**
మంగళగిరి చేనేత సోదరులకు హ్యాండ్లూమ్ క్లస్టర్, స్వర్ణకారుల కోసం జేమ్స్ అండ్ జ్యువలరీ పార్క్ వస్తుందని, సులభంగా అయ్యే పట్టాలు ఈ ఏడాది ఇచ్చేస్తానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. పడుతుందని, అటవీ, ట్యాంక్ బండ్ ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వడం చాలా కష్టసాధ్యమని, అయినా మూడు సంవత్సరాల్లోపు ఇస్తామని , మొత్తం 7వేల మంది దరఖాస్తు చేసుకుంటే.. అందులో 4,000 మంది ఒక మంగళగిరి నియోజకవర్గంలో ఉన్నారన్నారు. ఈ పట్టాన్ని రిజిస్టర్ చేసుకునే అవకాశం కూడా ఉందని రెండేళ్ల తర్వాత అమ్ముకునే హక్కు ఎన్డీయే ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మంగళగిరి నియోజవర్గాన్ని అభివృద్ధిలోకి తీసుకువెళతానని, ప్రజలు తనప ఉంచిన



## నిలిచిన వైద్య సేవలు

ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వానిది అంతులేని నిర్లక్ష్యం

పేరుకు రైజింగ్ స్టేట్ - ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల


**విజయవాడ, (నినాదం):**
ఏపీలో సోమవారం నుంచి నెట్వర్క్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు నిలిచిపోవడంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి స్పందించారు. ఆరోగ్య శ్రీ సేవలకు సంబంధించి కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆరోగ్య శ్రీ బకాయిలు విడుదల చేయకుండా వైద్య సేవలు ఆపేదాకా చూశారని ఫైర్ అయ్యారు. పేదోడికి వైద్యం అందని ద్రాక్ష అయ్యిందని, ఆరోగ్య శ్రీ అనారోగ్య శ్రీగా మారిందంటూ విమర్శలు గుప్పించారు. పేరుకు రైజింగ్ స్టేట్.. కానీ వైద్య సేవలకు దిక్కులేదంటూ వ్యాఖ్యలు చేశారు. పేదోడి ఆరోగ్యానికి రాష్ట్రంలో భరోసా లేదన్నారు. ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వానిది అంతులేని నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఆరోగ్య శ్రీ సేవల కింద రూ.3500 కోట్లు పెండింగ్ పెట్టడం నిజంగా సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 9 నెలలుగా పూర్తి స్థాయిలో బకాయిలు విడుదల చేయకుండా వైద్య సేవలు ఆపేదాక చూడటం అంటే ఆరోగ్యశ్రీపై సర్కారుకున్న చిత్తశుద్ధి ▸▸తరువాయి2లో



## యువతిపై అత్యాచారయత్నం

ప్రతిఘటించి తప్పించుకున్న యువతి

రోజురోజుకూ అమ్మాయిలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. బయటకు వెళ్లిన వారు జాగ్రత్తగా ఇంటికి ఇస్తారా అనే సందేహం తల్లిదండ్రుల్లో తీవ్ర భయాందోళలను కలిగిస్తోంది. ఈనేపథ్యంలోనే మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దుండగులు యువతిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డారు. కానీ యువతి మాత్రం భయపడిపోకుండా తనను తాను రక్షించుకునేందుకు కీచకులతో పోరాడింది. ▸▸తరువాయి2లో



## వైఎస్ జగన్ పర్యటనను అడ్డుకోబోం

ఎమ్మెల్యే పరిటాల సునీత



**అమరావతి (నినాదం):** చట్టం ఎవరికీ చుట్టం కాదని.. తప్పు చేస్తే ఎవరైనా శిక్ష అనుభవించాల్సిందే అని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో బీసీలపై విచ్చలవిడిగా దాడులకు పాల్పడ్డారని.. అప్పుడు లేని ప్రేమ ఇప్పుడే బీసీలపై జగన్‌కు పుట్టుకొచ్చిందంటూ ధ్వజమెత్తారు. బీసీ వర్గీయుడైన రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్‌ను ‘బ్రోకర్’ అంటూ సంబోధించడం వైఎస్ జగన్ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ▸▸తరువాయి2లో

## పోలీసుల విచారణకు హాజరైన ప్రభావతి



**అమరావతి (నినాదం):**
గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ ప్రభావతి పోలీసుల విచారణకు హాజరయ్యారు. సోమవారం ఉదయం విచారణ నిమిత్తం ప్రభావతి ఒంగోలు ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. అయితే మధ్యాహ్నం విచారణకు హాజరుకావాలని ఎస్పీ దామోదర్ చెప్పారు. దీంతో ఎస్పీ కార్యాలయం నుంచి ప్రభావతి తిరిగి వెళ్లిపోయారు. ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజుపై కస్టోడియల్ టార్చర్ కేసులో డాక్టర్ ప్రభావతి ఐదవ నిందితురాలిగా ఉన్నారు. ఈకేసులో రెండు రోజుల పాటు ప్రభావతిని విచారించేందుకు ఎస్పీ దామోదర్ ముందస్తుగా ఆమెకు నోటీసులు ▸▸తరువాయి2లో

# అప్పుడు చెప్పా... ఇప్పుడు సాకారం

మీతో పాటు నడిచి మీ కష్టాన్ని చూశాను కనుకనే ఈ రహదారులను పోరాడి సాధించాను



- డోలీ మోత తప్పాలని నిర్ణయం తీసుకున్నా
- డబ్బులను చాలా జాగ్రత్తగా ఖర్చు చేస్తున్నాం
- గంజాయి వ్యసనంకులోను కాకూడదని మనవి
- ప్రజల్లో తిరిగి తాము కష్టాలను తెలుసుకుంటున్నా
- జిల్లా పర్యటనలో బిజీబిజీగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**అల్లూరి జిల్లా (నినాదం):**
జిల్లా పర్యటనలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిజీబిజీగా గడిపారు. అరకులోయలో అడవి తల్లి బాట కార్యక్రమాన్ని ఉపముఖ్యమంత్రి ప్రారంభించారు. ఇందు లో భాగంగా అల్లూరి జిల్లా డుంబ్రిగూడా మండలం పోతంగి పంచాయతీ పెద పాడు గ్రామంలో జన్మన్ పథకం కింద మంజూరైన ▸▸తరువాయి2లో

## ఇది హిందూ-ముస్లిం అంశం కాదు

- వక్ఫ్ చట్టానికి సవరణలు చేయడాన్ని ముస్లిం, క్రైస్తవ సంస్థలు స్వాగతించాయి
- ఇందతా దేశంలో అల్లర్లు తరహా పరిస్థితి సృష్టించేందుకు జరుగుతున్న ప్రయత్నం
- మీడియా సమావేశంలో బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా

**న్యూఢిల్లీ, (నినాదం):**
పార్లమెంటులో ఆమోదం పొంది, రాష్ట్రపతి ఆమోదముద్ర పడిన వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలవుతున్న పలు ప్రజాప్రయోజనాల వ్యాజ్యాలపై బీజేపీ విమర్శలు గుప్పించింది. వీటిని "ఓట్ బ్యాంక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్లు"గా పేర్కొంది. ▸▸తరువాయి2లో



## అక్రమ మైనింగ్ కేసు

పోలీసుల విచారణకు హాజరైన ప్రభాకర్‌రెడ్డి



**అమరావతి (నినాదం):**
ఊరబండి ప్రభాకర్ రెడ్డి పోలీసుల విచారణకు హాజరయ్యారు. సోమవారం ఉదయం న్యాయవాదిని వెంటపెట్టుకుని మరీ రూరల్ డీఎస్పీ కార్యాలయానికి వచ్చారు ప్రభాకర్ రెడ్డి. కాగా.. ఈ కేసులో మరో ముగ్గురికి పోలీసులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చిన్న అల్లుడు గోపాలకృష్ణారెడ్డి సహా ప్రభాకర్ రెడ్డి, చైతన్యకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. సోమవారం ఉదయం 11 గంటలకు నెల్లూరు రూరల్ ▸▸తరువాయి2లో

## నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో వైద్యసేవలు బంద్

**అమరావతి (నినాదం):**
ఆంధ్రప్రదేశ్ లోని సోమవారం నుంచి నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో వైద్యసేవలు లిచిపోనున్నాయి. తమకు రావాలసిన బకాయిలు చెల్లించాలని వివిధ దశల్లో నెట్‌వర్క్ ఆసుపత్రుల యాజమాన్యం ఆందోళనలు చేశారు. ఇటీవల జిల్లా కలెక్టర్లకు ఏపీ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ వినతిపత్రాలు ఇచ్చింది. సుమారు రూ.3,500 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని ఆసుపత్రుల సంఘం చెబుతోంది. ▸▸తరువాయి2లో



## గిన్నిస్ బుక్ రికార్డు దిశగా మహా సూర్య వందనం



అరకు డిగ్రీ కళాశాల వేదికగా సోమవారం మహా సూర్య వందనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 20 వేల మంది విద్యార్థులు 108 సార్లు సూర్య నమస్కారాలు చేశారు. 13000 వేల మంది ఆడపిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ▸▸తరువాయి2లో

## 26 మంది నక్సలైట్లు లొంగుబాటు



**దంతేవాడ, (నినాదం):** ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరో గట్టి దెబ్బ తగిలింది. వచ్చే ఏడాది మార్చిలోగా దేశంలో మావోయిస్టులను పూర్తిగా ఏరివేస్తామని కేంద్ర హోం శాఖ అమిత్‌షా పదేపదే చేస్తున్న హెచ్చరికలు, రాష్ట్ర ప్రభుత్వ పునరావాసాల చర్యలతో దంతేవాడలో 26 మంది మావోయిస్టులు సోమవారంనాడు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో రివార్డులు ప్రకటించిన పలువురు మావోయిస్టులు కూడా ఉన్నారు. కొద్ది నెలలుగా భద్రతా బలగాలకు, నక్సల్స్‌కు మధ్య పలు ఎన్‌కౌంటర్లు చోటుచేసుకున్నాయి. అయితే క్రమంగా నక్సల్స్‌లో మార్పు కనిపిస్తోంది. లొంగిపోవడానికి ఇచ్చికంగా ముందుకు వస్తున్నారు. ▸▸తరువాయి2లో

## ఏపీపీఈసెట్ నోటిఫికేషన్ విడుదల

**అమరావతి (నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వ్యాయామ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం నిర్వహించే ఏపీపీఈసెట్ నోటిఫికేషన్‌ను కన్వీనర్ ప్రొఫెసర్ పాల్‌కుమార్ విడుదల చేశారు. ఆన్‌లైన్ ద్వారా జూన్ 7లోపు దరఖాస్తులు పంపించాలని ఆయన సూచించారు. రూ.1000 అపరాధ రుసుంతో జూన్ 11లోపు, రూ.2 వేల అపరాధ రుసుంతో ఏప్రిల్ 13లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.



## నా వార్నింగ్‌ను చైనా లెక్క చేయలేదు

విధానాలను దుర్వినియోగ పరి వారు ఎంతో కూడబెట్టారు. దీనంతటికీ కారణం మునుపటి అమెరికా నాయకులదే. అమెరికాకు జరిగిన నష్టానికి వారే కారణం. అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా నిలపాలి'' అంటూ ట్రంప్ దేశప్రజలకు పిలుపునిచ్చాడు. అమెరికా విధానాలను దుర్వినియోగపరుస్తూ భారీగా లబ్ధి పొందిన దేశాల్లో చైనా నెం.1 అని ట్రంప్ తిట్టిపోస్తున్న విషయం తెలిసిందే. అయితే, ట్రంప్‌కు భయపడేదే లేదంటున్న చైనా కూడా అగ్రరాజ్య ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలను విధించింది. ఏప్రిల్ 10 నుంచి 34 శాతం అదనపు సుంకం అమల్లోకి వస్తుందని పేర్కొంది. ప్రపంచవాణిజ్య సంస్థలో కూడా అగ్రరాజ్యంపై ఫిర్యాదు చేస్తానని వెల్లడించింది. అరుదైన ఖనిక సంపద ఎగుమతులను కూడా నిలిపివేస్తామని వార్నింగ్ ఇచ్చింది. ఇదిలా ఉంటే, అమెరికా ప్రభుత్వ సుంకాల కాణంగా ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉందని అమెరికా ఫెడరల్ రిజర్వ్ చీఫ్ జెరోమ్ పావెల్ హెచ్చరించారు. నిరోద్యోగిత పెరిగే ముప్పు కూడా అధికంగా ఉందని అన్నారు. ''సుంకాల ప్రభావం అనుకున్న దానికంటే ఎక్కువగానే ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు. అయితే, ఇంత త్వరగా పరపతి విధానంలో మార్పు కూడా సబబు కాదని స్పష్టం చేశారు. మరోవైపు, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు. అమెరికా కేంద్ర బ్యాంకును అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారని జెరోమ్‌పై ఆరోపణలు గుప్పించారు.

## గిన్నిస్ బుక్ రికార్డు దిశగా మహా సూర్య వందనం

ముఖ్య అతిథిగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమాన్ని పరిశీలించి వరల్డ్ రికార్డ్ యూనియన్ సంస్థ సర్టిఫై చేయనుంది. సూర్య నమస్కారాల కార్యక్రమంలో పాడేరు డివిజన్‌లోని 60 ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. గత ఐదు నెలల నుంచి విద్యార్థులు సూర్య నమస్కారాల కోసం శిక్షణ తీసుకున్నారు. 200 మంది వ్యాయామ ఉపాధ్యాయులు సూర్య నమస్కారాలను పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ అధికారులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడారు. సూర్య నమస్కారాలు 108 సార్లు చేస్తారంటే ఆశ్చర్యం అనిపిస్తోందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి చెప్పారు. అసాధ్యమన్న పనిని గిరిజన విద్యార్థులు సుసాధ్యం చేస్తున్నారని తెలిపారు. 108 సార్లు ఆసనాలు వేయాలంటే ఎంతో ఓపిక కావాలని చెప్పారు. ఆసనాలతో క్రమశిక్షణ, ఓపిక చదువుపై శ్రద్ధ పెరుగుతుందని అన్నారు. మహా సూర్య వందనం గిన్నిస్ బుక్ రికార్డు సాధించాలని తెలిపారు. ఇంతటి మంచి కార్యక్రమం నిర్వహిస్తున్న అల్లూరి జిల్లా యంత్రాంగానికి మంత్రి గుమ్మడి సంధ్యారాణి ధన్యవాదాలు

## పోలీసుల విచారణకు హాజరైన ప్రభావతి

ఇచ్చారు. నోటీసులు అందుకున్న ప్రభావతి ఉదయం 10 గంటలకు విచారణకు వచ్చారు. కానీ ఎస్పీ కార్యాలయంలో మీ కోసం కార్యక్రమంతో పాటు డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ ఉండటంతో ఎస్పీ బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 1:30 గంటకు హాజరుకావాలని ప్రభావతికి పోలీసులు తెలిపారు. దీంతో వెళ్లిపోయిన ప్రభావతి తిరిగి 1:30 గంటలకు విచారణకు రానున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి నరసాపురం ఎంపీగా ఉన్న రఘురామ కృష్ణంరాజుపై కస్టోడియల్ టార్చర్ జరిగినప్పటికీ మెడికల్ రిపోర్డులు మార్చి కోర్టుకు నివేదించారంటూ ప్రభావతిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణలపై ఫిబ్రవరి 7న మొదటి సారి ప్రభావతి విచారణకు హాజరైనప్పటికీ దాటవేత ధోరణిలోనే సమాధానం ఇచ్చారు. ఎస్పీ దామోదర్ అడిగిన ప్రతీ ప్రశ్నకు తెలియదు, గుర్తులేదు అంటూ సమాధానం ఇచ్చారు. దీంతో మరోసారి ప్రభావతిని విచారించేందుకు నోటీసులు ఇచ్చారు పోలీసులు. నేడు, రేపు విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఈరోజు ఉదయమే ప్రభావతి విచారణకు వచ్చారు. అయితే ఎస్పీ బిజీ షెడ్యూల్ ఉండటంతో మధ్యాహ్నం విచారణకు హాజరు అవ్వాలని చెప్పడంతో ప్రభావతి తిరిగి వెళ్లిపోయారు. .

## యువతిపై అత్యాచారయత్నం

**హైదరాబాద్, (నినాదం):** అయితే యువతి కూడా ఎక్కడా తగ్గకుండా వారితో ధైర్యంగా పోరాడిరది. కామాంధుల నుంచి తనను తాను కాపాడుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించింది. ఒక్కసారిగా దుండగులు మీదకు రావడంతో వారిని అడ్డుకునేందుకు అక్కడే ఉన్న రాళ్లతో దాడి చేసి తప్పించునేందుకు ప్రయత్నించింది. చివరకు ఆ దుండగుల భారి నుంచి ఎలాగోలా తప్పించుకుని వెంటనే మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుంది. యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మధ్య కాలంలో రైల్వే స్టేషన్ సమీప ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయంటూ పలు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి నేపథ్యంలో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో భద్రత పెంచాలంటూ పలు డిమాండ్‌లు వ్యక్తమవుతున్నాయి.

## నిలిచిన వైద్య సేవలు

ఏంటో అర్థమౌతోందన్నారు. పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగమే ఇదంతా అంటూ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుంచే ఆరోగ్యశ్రీ అనారోగ్య శ్రీగా మారిందన్నారు. పేదోడికి వైద్యం అందని ద్రాక్ష అయ్యిందని అన్నారు. వైద్య సేవలను విస్తృత పరుస్తామని వైద్యానికి గ్లోబల్ సిటీగా చేస్తామని, గొప్పలు చెప్పే చంద్రబాబు ముందు ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయాలని అన్నారు. ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టినా అవి చెల్లించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానిదే అని తెలుసుకోవాలన్నారు. వెంటనే ఆసుపత్రుల యాజమాన్యాలను చర్చలకు పిలవాలని డిమాం డ్ చేశారు. తక్షణం వైద్య సేవలను తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ కింద వైద్యం అందక ఏ ఒక్కరూ మృతిచెందినా అవి కూటమి ప్రభుత్వం చేసిన హత్యలే అవుతాయని గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. పేదవారి ఆరోగ్యానికి సంజీవనిలా మారిన ఆరోగ్య శ్రీ పథకానికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వైఎస్ షర్మిల పేర్కొన్నారు. సుమారు రూ.3500 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని, తమ బకాయిలు చెల్లించాలంటూ నెట్వర్క్ ఆస్పత్రుల యాజమాన్యం డిమాండ్ చేస్తూ నేటి నుంచి వైద్య సేవలను నిలిపివేయాలని నిర్ణయించారు. బకాయిల చెల్లింపులపై వివిధ దశల్లో ఆందోళనలు చేపట్టినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతోనే గత్యంతరం లేని పరిస్థితుల్లో సేవలను నిలిపివేయాల్సి వస్తోందని ఏపీ స్పెషాలిటీ ఆస్పత్రుల అసోసియేషన్ వెల్లడించింది. గతంలో వైసీపీ ప్రభుత్వం సుమారు 2500 కోట్ల రూ పాయల వరకు బకాయిలు పెట్టిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.



# అప్పుడు చెప్పా... ఇప్పుడు సాకారం

రహదారులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. మూడు నెలలు క్రితం చెప్పానని.. ఈరోజు కల సాకారమైందని అన్నారు. డోలీ మోత తప్పాలని నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. ఇక్కడ పర్యాటకం అభివృద్ధి అవ్వాలని ఆకాంక్షించారు. వైసీపీ హయాంలో మొత్తం 90 కిలోమీటర్లు రోడ్లు వేస్తే.. కూటమి 8 నెలల్లో 1069 కిలోమీటర్లు రోడ్లు వేశామని.. ఇది కూటమి ప్రభుత్వానికి వైసీపీకి మధ్య ఉన్న తేడా అని చెప్పుకొచ్చారు. కూటమికి ఓట్లు వెయ్యక పోయినా ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రం మొత్తం 3700 గ్రామాలు ఉంటే ఇంకా 1177 ఆవాసాలకు రోడ్లు వేయాలన్నారు. మొత్తం రూ.1005 కోట్లు కేటాయించారని తెలిపారు. డబ్బులను చాలా జాగ్రత్తగా ఖర్చు చేస్తున్నామని అన్నారు. పెదపాడులో 12 సమస్యలు దృష్టికి తెచ్చారని.. వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. గిరిజన ప్రాంతంలో గంజాయి వ్యసనంకు లోను కాకూడదని మనవి చేశారు. యువత గంజాయి సాగు చేయొద్దని... పర్యాటక ప్రాంతంలో అనేక అవకాశాలు చేజెక్కించుకోవాలని సూచించారు. రోడ్లు అభివృద్ధి చేశాకా... అంబులెన్సు గిరిజన మారుమూల ప్రాంతాలకు వెళ్తున్నాయన్నారు. గిరిజనుల కష్టంలో అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని వెల్లడించారు. దేశం మొత్తం పర్యాటకులను ఆకర్షించే అరకు పర్యాటక అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు, మంత్రి దుర్గేష్‌లతో మాట్లాడతానని అన్నారు. 15 ఏళ్ళ పాటు కూటమి పాలన ఈ రాష్ట్రంలో కొనసాగాలన్నారు. రాష్ట్రానికి మేలు చేసేలా చంద్రబాబు ఆలోచనలు చేస్తారని తెలిపారు. ప్రజల్లో తిరిగి తాము కష్టాలను తెలుసుకుంటున్నామని.. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి అవ్వాలని.. అదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కాగా.. జన్మన్ పథకం కింద అల్లూరి ఏజెన్సీకి 167 రోడ్లు మంజూరయ్యాయి. పెదపాడు గ్రామంలో గడ్డపార పట్టి భూమి పూజ చేశారు పవన్ కళ్యాణ్. ఈ సందర్భంగా పెదపాడు గ్రామస్తులతో సుమారు రెండు గంటల పాటు పవన్ సమావేశమయ్యారు. ఆపై అంగన్వాడి కేంద్రంలో గర్భిణులకు కిట్లను పంపిణీ చేశారు. గ్రామంలోని చిన్నారులకు తనతో తెచ్చిన స్వీట్ బాక్సులను పంచిపెట్టారు ఉపముఖ్యమంత్రి. గ్రామస్తులతో ముఖాముఖిలో గ్రామస్తులు అడిగిన 12 సమస్యలను ఆరు నెలల్లోపు పరిష్కరించాలని కలెక్టర్ దినేష్ కుమార్‌కు డిప్యూటీ సీఎం సూచించారు. ఇదేకాక మీ గ్రామానికి మరింత సదుపాయాలను సమకూర్చేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. 'మీతో పాటు నడిచి మీ కష్టాన్ని చూశాను కనుకనే ఈ రహదారులను పోరాడి సాధించాను' అని అన్నారు. ఈ నియోజకవర్గంలో మాకు ఓటు వేయకపోయినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. తాను చర్చించుకుని ఈ రహదారులను మంజూరు చేయించామన్నారు. గ్రామానికి సుమారు ఒక కిలోమీటర్ దూరం నుంచి నడుచుకుంటూ గిరిజన మహిళలతో మాట్లాడుకుంటూ గ్రామానికి చేరుకున్న పవన్ కళ్యాణ్ గ్రామస్తులతో మాట్లాడుతూ ఒరియా భాషలో గిరిజనులకు నమస్సుమాంజలు తెలిపారు. గ్రామస్తులు పండించిన మిల్లెట్లను పరిశీలించి వాటిని రుచి చూశారు.

# ఏ సమస్య ఉన్న మా ఇంటి తలుపు తట్టండి

బాధ్యతను కచ్చితంగా నెరవేరుస్తాన్నారు. స్వచ్ఛందంగా సేవ చేసేందుకే కుటమి ప్రభుత్వం మీ ముందుకు వచ్చిందని, వెయ్యి కోట్ల రూపాయల ఆస్తిని ఒక రూపాయి అవినీతి లేకుండా ప్రజలకు ఇస్తున్నామని, మీకు ఏ సమస్య ఉన్న తమ ఇంటి తలుపు తట్టండి .. 24 గంటలు అందుబాటులో ఉంటానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. కాగా బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.1,000 కోట్ల విలువైన ఆస్తులపై పేదలకు శాశ్వత హక్కును కల్పిస్తూ నివేశన పట్టాలను పంపిణీ చేస్తున్నామని మంత్రి లోకేష్ అన్నారు. 'మన ఇల్లు- మన లోకేశ్' నినాదంతో పేదలకు పట్టాభిషేకం కార్యక్రమాన్ని మంగళగిరి డాన్ బోస్కో ఉన్నత పాఠశాల వద్ద మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలిరోజు షెడ్యూల్‌లో భాగంగా మొత్తం 546 మందికి నివేశన పట్టాలను లోకేశ్ తన స్వహస్తాలతో పంపిణీ చేశారు. వారందరికీ నూతన వస్త్రాలను అందజేసి లబ్ధిదారుల కుటుంబాలతో కలసి ఫొటోలను దిగారు. ప్రారంభ సభలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... మంగళగిరిలో పోటీచేయాలని 2019లో తీసుకున్న నిర్ణయం, తదనంతర పరిణామాలు, 2024లో అత్యధిక మెజార్టీతో గెలుపొందడం వంటి విషయాలను భావోద్వేగంతో వివరించారు. మంగళగిరి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తానని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం తొలి విడతగా 3,000 మందికిపైగా పట్టాలను పంపిణీ చేస్తున్నా. దేవదాయ శాఖ, రైల్వే భూముల విషయంలో కొంత సమయం పట్టే అవకాశం వుంది. వాగు భూములు, అటవీ భూముల్లో నివశిస్తున్న వారికి పట్టాలను ఇప్పించడం చాలా కష్టమైన పని. అయినా నేను చేసి తీరుతా. అందుకు మూడేళ్లు పట్టవచ్చు. మొదటి విడత ఇస్తున్న పట్టాల విలువను బహిరంగ మార్కెట్‌తో పోల్చి చూస్తే రూ.1,000 కోట్ల వరకు వుంటుందని లోకేష్ చెప్పారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి 13న శంకుస్థాపన చేస్తామన్నారు. భూగర్భ డ్రైనేజి, గ్యాస్, పైప్ లైన్లు... చివరకు భూగర్భ విద్యుత్ లైన్ల పనులు కూడా మంగళగిరిలో వచ్చే రెండు నెలల్లో ప్రారంభిస్తామని లోకేష్ వివరించారు.

# ఇది హిందూ-ముస్లిం అంశం కాదు

ఇది కేవలం ఓటు బ్యాంకు ప్రయోజనాలను కాపాడుకోవడం, దేశంలో అల్లరి తరహా పరిస్థితి సృష్టించేందుకు జరుగుతున్న ప్రయత్నమని సోమవారం జరిగిన మీడియా సమావేశంలో బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఆరోపించారు. వక్ఫ్ ఆస్తులను అక్రమించుకున్న ల్యాండ్ మాఫియాకు చెందిన వారు మాత్రమే కొత్త చట్టం వల్ల తమ ప్రయోజనాలకు భంగం కలుగుతుందని భయపడుతున్నారని పూనావాలా అన్నారు. సుప్రీం కోర్టులో పలువురు పిటిషన్లు వేయడాన్ని ప్రస్తావిస్తూ... "ఇవి పిల్స్‌కు తక్కువ, ఓటు బ్యాంకు ప్రయోజనాలకు ఎక్కువ" అని అన్నారు. వక్ఫ్ చట్టాన్ని లీగల్‌గా సవాలు చేస్తున్న వారి వెనుక కాంగ్రెస్, ఏఐఎంఎంఎం, కొన్ని ముస్లిం సంస్థలు ఉన్నాయని చెప్పారు. కొత్త చట్టం సామాజిక న్యాయానికి, వక్ఫ్ ఆస్తుల సక్రమ నిర్వహణకు దోహదపడుతుందని వివరించారు. ఇది హిందూ-ముస్లిం అంశం కాదని, వక్ఫ్ చట్టానికి సవరణలు చేయడాన్ని పలు ముస్లిం సంస్థలు, క్రైస్తవ సంస్థలు స్వాగతించాయని చెప్పారు. 1985లో షాబానో కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తోసిరాజనేందుకు పార్లమెంటును కాంగ్రెస్ ఉపయోగించుకుందని, ఇప్పుడు వెనుకబడిన, ముస్లిం మహిళలకు న్యాయం చేసేందుకు బిల్లు ఆమోదిస్తే తిరిగి కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది




అన్నారు. కాగా, వక్ఫ్ చట్టంపై సుప్రీంకోర్టులో దాఖలైన పలు పిటిషన్లపై ధర్మాసనం సోమవారంనాడు విచారణ చేపట్టింది. ఈ పిటిషన్లపై త్వరితగతిని విచారణ చేపట్టాలని పిటిషనర్ల తరపు న్యాయవాది చేసిన విజ్ఞప్తిని పరిశీలిస్తామని సీజేఐ సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తులు సంజయ్ కుమార్, కేవీ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం అంగీకరించింది.

# మా భూమికి సమానమైన భూములు ఇవ్వాలి

## కొంగరకలాన్ రైతుల డిమాండ్

ఆదిభట్ల, ఏప్రిల్ 7: మా భూములకు భూములు ఇవ్వాలి లేదంటే ప్రభుత్వం నష్ట పరిహారం పెంచి మా భూములకు రేటు ఇవ్వాలని కొంగరకలాన్ రైతులు డిమాండ్ చేశారు. ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెంబర్ 13 నుంచి స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ వరకు 300 అడుగుల గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం భూమిని సేకరిస్తుంది. కొంగరకలాన్ గ్రామంలో రోడ్డు వెడల్పులో భూములు కోల్పోతున్న 22 మందికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆదేశాల మేరకు భూసేకరణ అధికారులు గత నెల 25వ తేదీన నోటీసులు పంపిణీ చేశారు. దీంతో కొంగరకలాన్ గ్రామంలో హెచ్‌ఎండీఏ ఏఈ రాజీవ్, రంగారెడ్డి జిల్లా భూసేకరణ అధికారి రాజుతో కలిసి ఇబ్రహీంపట్నం రెవెన్యూ అధికారులు గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడు వినిపించారు. తమ భూములకు సమాన విలువైన భూములు ఇవ్వాలని లేదంటే.. నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అధికారులకు రాతపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం తీసుకున్న అధికారులు ఎలాంటి సమాధానం చెప్పకుండానే వెనుదిరిగి వెళ్లిపోయారు. దీంతో కొంగరకలాన్ గ్రామంలో రోడ్డు వెడల్పులో భూములు కోల్పోతున్న 22 మందికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ అధికారులు గత నెల 25 న నోటీసులు పంపిణీ చేసింది.దీంతో సోమవారం రోజునా కొంగరకలాన్ గ్రామంలో హెచ్ ఎం డి ఏ ఏఈ రాజీవ్, రంగారెడ్డి జిల్లా భూసేకరణ అధికారి రాజు తో కలిసి ఇబ్రహీంపట్నం రెవిన్యూ అధికారులు గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేశారు.దీంతో గ్రామంలోని గ్రీన్ పీల్డ్ రోడ్డు 300 ఫీట్ల రోడ్డులో భూములు కోల్పోతున్న రైతుల తో గ్రామ సభ ఏర్పాటు చేశారు.దీంతో రైతులు మా భూములకు భూములు ఇవ్వాలి లేదంటే ప్రభుత్వం నష్ట పరిహారం పెంచి ఇవ్వాలని రైతులు అధికారులకు వ్రాత పూర్వకంగా వినతి పత్రం అందచేశారు.దీంతో వెంటనే అధికారులు రైతుల నుండి తీసుకున్న వినతి పత్రంతో వెనుదిరిగి పోయారు.ఇప్పటికైన ప్రభుత్వం భూములు కోల్పోతున్న రైతుల పై దయతో నష్ట పరిహారం పెంచాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని రోడ్డు ఏర్పాటులో భూములు కోల్పోతున్న రైతులు పాల్గొన్నారు.



# అక్రమ మైనింగ్ కేసు

పోలీస్‌స్టేషన్‌లో విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ క్రమంలో నోటీసులు అందుకున్న ప్రభాకర్ రెడ్డి.. న్యాయవాదితో కలిసి విచారణకు వచ్చారు. కాగా.. గత పదిరోజులకు పైగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పరారీలో ఉన్నారు. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానంటూ పోస్టింగ్‌లు పెట్టి పోలీసులకు సవాళ్లు విసురుతూ మరోవైపు పోలీసుల కంట పడకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. మధ్యాహ్నం హైకోర్టులో కాకాణి ముందస్తు బెయిల్, క్వాష్ పిటిషన్‌లపై విచారణ జరుగనుంది. దీంతో హైకోర్టులో ఏం జరుగుతుంది అనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. ఫిబ్రవరి 16న కాకాణిపై కేసు నమోదు అయ్యింది. క్వార్ట్జ్ అక్రమాల కేసులో ఇప్పటికే మాజీ మంత్రికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయినప్పటికీ కాకాణి పరారీలో ఉన్నారు. కాగా.. కాకాణి మంత్రిగా ఉన్న సమయంలో ఆయన స్వగ్రామమైన తోడేరుకు అతి సమీపంలో వరదాయపాలెం గ్రామంలో అక్రమ మైనింగ్ జరిగింది. 30 ఏళ్లుగా రుసుం మైన్స్... మైనింగ్స్ నడుపుతుండగా.. కాకిణి వారిని బెదిరించి, భయపెట్టి పారిపోయేలా చేయడంతో పాటు రుసుం మైన్స్‌ను హస్తగతం చేసుకున్నారు. దాంతో పాటు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో కూడా పెద్ద ఎత్తున క్వార్ట్జ అక్రమ తవ్వకాలు సాగించారు. దాదాపు 61 వేల మెట్రిక్ టన్నులకు పైగా రూ.250 కోట్లకుపైగా విలువ చేసే క్వార్ట్జ్‌ను తవ్వేసి చైనా వంటి దేశాలకు ఎగుమతులు చేశారు. నెల్లూరు అక్రమ మైనింగ్‌పై ఫిబ్రవరి 16న కాకిణిపై పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణకు రావాల్సిందిగా పలుమార్లు నోటీసులు ఇచ్చారు. కానీ కాకాణి మాత్రం పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతూనే ఉన్నారు. ఈ క్రమంలో కాకాణి విషయంలో పోలీసులు సీరియస్‌గా ఉన్నారు. కాకాణి కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రాంతాల్లో కాకాణి కదలికలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. ఇప్పటికే కాకాణికి మూడు సార్లు నోటీసులు ఇచ్చారు. కనీసం నోటీసులను కూడా తీసుకోని పరిస్థితి. నెల్లూరులోని కాకాణి ఇంటికి నోటీసులు ఇచ్చేందుకు వెళ్లగా అక్కడ ఎవరూ లేకపోవడంతో ఇంటికి నోటీసులకు అతికించారు. తర్వాత హైదరాబాద్‌కు వెళ్లగా.. అక్కడ కూడా మాజీ మంత్రి లేకపోవడంతో ఆయన బంధువులకు నోటీసులు ఇచ్చారు పోలీసులు. అయితే మూడు సార్లు కూడా కాకాణి విచారణకు రాలేదు. ఈ కేసులో ఇప్పటి వరకు పది మంది నిందితులు ఉన్నారు. వారిలో ఇద్దరు మాత్రమే ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. మరో ముగ్గురిని అరెస్ట్ చేశారు. వారు ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నారు. కాకాణితో పాటు మిగిలిన ఐదుగురు పరారీలో ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి

**అమరావతి (నినాదం):**రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి చెందిన సంఘటన సోమవారం చిత్తూరు రహదారి సంబేపల్లె మండలం, ఎర్రగుంట్ల వద్ద చోటుచేసుకుంది. హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి వాహనం పీలేరు నుంచి రాయచోటి కలెక్టరేట్‌కు రెండుకార్లు ఢీకొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో రమాదేవి మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయలయ్యాయి. ఈ ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ రమాదేవి ప్రయాణిస్తున్న కారు నుజ్జు నుజ్జు కావడంతో ఆమె కారులో ఇరుక్కున్నారు. అక్కడున్న స్థానికులు పరుపరుగున వచ్చి రమాదేవిని వెలికితీశారు. తీవ్రంగా గాయపడిన ఆమెను రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా రమాదేవి మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. క్షతగాత్రులు రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటన ప్రదేశానికి చేరుకున్న పోలీసులు రమాదేవి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి.. ఆమె కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రమాదేవి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

## 26 మంది నక్సలైట్లు లొంగుబాటు

తాజాగా 26 మంది నక్సలైట్లు లొంగిపోవడంపై దంతేవాడ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గౌరవ్ రాయ్ మాట్లాడుతూ, పోలీస్ సీనియర్ అధికారులు, సీఆర్‌పీఎఫ్ అధికారుల ముందు వీరంతా లొంగిపోయినట్టు చెప్పారు. అడవుల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అంతర్గత విభేదాలు, మావోయిస్టు సిద్ధాంతాలపై భ్రమలు తొలగిపోవడం వంటివి ఇందుకు కారణాలుగా వారు చెప్పినట్టు తెలిపారు. లొంగిపోయిన వారంతా జన్మిలీషియా, రివల్యూషనరీ పార్టీ కమిటీ (ఆర్‌సీసీ), మావోయిస్ట్ జనతన సర్కార్ విభాగాలు, దండకారణ్య ఆదివాసి కిసాన్ మజ్దూర్ సంఘటన్ (డీఏకేఎంఎస్), చేతనా నాట్యమండలి (సీఎన్ఎం)కి చెందిన వారని వివరించారు. లొంగిపోయిన మావోయిస్టులలో రాజేష్ కశ్యప్‌పై రూ.3 లక్షలు, కోసా మాద్విపై రూ.1, ఛోటు కుంజంపై రూ.50 వేలు రివార్డు ఉందని అధికారులు తెలిపారు. కాగా, తాజా లొంగుబాటులతో 2022 జూన్ నుంచి ఇంత వరకూ దంతేవాడలో ఆయుధాలు విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో కలిసిన నక్సలైట్ల సంఖ్య 953కు పెరిగింది. వీరిలో 224 మందిపై రివార్డు ఉంది. ఒక్క 2024లోనే బస్తర్ ప్రాంతం నుంచి 792 మంది నక్సలైట్లు లొంగిపోయారు. బస్తర్‌లో దంతేవాడతో సహా ఏడు జిల్లాలు ఉన్నాయి.

## ఏపీపీఈసెట్ నోటిఫికేషన్ విడుదల..

దరఖాస్తుల్లో తప్పుల సవరణకు జూన్ 12 నుంచి 14 వరకు అవకాశం కల్పించామని వివరించారు. జూన్ 17 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. జూన్ 23 నుంచి ఏఎన్‌యూలో పీఈసెట్ ఎంపికలు నిర్వహిస్తామని తెలిపారు. ఇతర వివరాలు అధికారిక వెబ్ సైట్ లో చెక్ చేసుకోవచ్చు. సౌదీలో వేర్ హౌస్ అసిస్టెంట్ పోస్టులకు దరఖాస్తులు విదేశాల్లో ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న యువతకు అద్భుత అవకాశం. దళారుల మాయలో పడి అడ్డదారిలో విదేశాలకు పోయి చిక్కుల్లో పడి భవిష్యత్తు నాశనం చేసుకోకుండా రాజ మార్గంలో సౌదీ అరేబియాకి పంపే ఛాన్స్ మీ కాళ్ల వద్దకు వచ్చింది. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్) ఈ అద్భుత అవకాశాన్ని మీ ముందు ఉంచింది. సౌదీ అరేబియాలో వేర్‌హౌస్ అసిస్టెంట్ ఉద్యోగాల కోసం ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ ప్రకటన జారీ చేసింది. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన నిరుద్యోగులు ఎవరైనా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే వయసు తప్పనిసరిగా 22 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి. అలాగే వేర్‌హౌస్ ఆపరేషన్స్‌లో రెండేళ్ల అనుభవం అవసరం. ఈ అర్హతలున్న వారు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ సీఈవో ఓ ప్రకటనలో కోరారు. ఆసక్తి కలిగిన వారు తమ దరఖాస్తులను tomcom.resume@gmail.com మెయిల్‌కు పంపాలని సూచించారు. గిరిజనుల్లో నైపుణ్య శిక్షణకు ఎన్ఐఆర్‌డీతో కళింగ వర్సిటీ కీలక ఒప్పందంతెలంగాణ రాష్ట్రంలోని గిరిజనుల అభివృద్ధి, సామాజిక భద్రత, నైపుణ్య శిక్షణ కోసం జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ(ఎన్ఐఆర్‌డీ)తో భువనేశ్వర్‌కు చెందిన కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (కేఐఎస్ఎస్) డీమ్డ్ యూనివర్సిటీ ఏప్రిల్ 5న అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. గిరిజనాభివృద్ధి, పరిశ్రమల స్థాపనపై ఈ రెండు సంస్థలు శిక్షణ కోర్సులను ప్రారంభించనుంది.

## వైఎస్ జగన్ పర్యటనను అడ్డుకోబోం

బీసీ వర్గాలపై వైఎస్ జగన్ మొసలి కన్నీరు పెడుతున్నారని అన్నారు. వైఎస్ జగన్ పర్యటనను అడ్డుకోబోమని.. జగన్ పర్యటనలో వైసీపీ కవ్వింపు చర్యలకు పాల్పడినా టీడీపీ శ్రేణులు ఎక్కడా సంయమనం కోల్పోవద్దని తెలిపారు. జగన్‌ను రాకుండా ఆపే దమ్ము ధైర్యం రెండూ ఉన్నాయన్నారు. తమలో ఉన్నది టీడీపీ, చంద్రబాబు, పరిటాల బ్లడ్ అని చెప్పుకొచ్చారు. ఎక్కిన హెలికాప్టర్‌ను దిగకుండా తిరిగి పంపే శక్తి ఉందన్నారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులు అదే కోరుతున్నారని.. కానీ చంద్రబాబు ఇలాంటి సంస్కృతి నేర్పలేదని తెలిపారు. గతంలో పరిటాల రవి పులివెందులకు వెళ్లినప్పుడు మీరు అడ్డుకున్నారని.. వాహనాలు తనిఖీ చేసి.. మూడు వాహనాలకే అనుమతి ఇచ్చారని గుర్తుచేశారు. ఒక చావును రాజకీయం చేయడానికి జగన్ రెడ్డి వస్తున్నారని విమర్శించారు. ఇక్కడ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా బాధిత కుటుంబానికి సాయం చేయాలని జగన్‌కు హితవుపలికారు. ప్రకాష్ రెడ్డి చెప్పిన మాటలు విని జగన్ వస్తున్నారని... అసలు ఇక్కడ ఏం జరిగిందో కూడా జగన్‌కు తెలియదని అన్నారు. బీసీల మీద అంత ప్రేమ ఉంటే.. రాప్తాడు ఇన్‌ఛార్జి బీసీకి ఇవ్వాలని ఎమ్మెల్యే పరిటాల సునీత డిమాండ్ చేశారు.



## నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో వైద్యసేవలు బంద్

గత్యంతరం లేని పరిస్థితుల్లో వైద్యసేవలు నిలిపి వేయాల్సి వచ్చిందని సంఘాలు అంటున్నాయి. గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సుమారు 2,500 కోట్ల రూపాయల వరకు బకాయిలు పెట్టిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం రేపో మాపో ఆసుపత్రుల యజమానుల సంఘాన్ని చర్చలకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది. కాగా రాష్ట్రంలోని నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఎన్టీఆర్ వైద్యసేవలను సోమవారం నుంచి నిలిపివేస్తున్నట్లు ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కె.విజయ్‌కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నెట్‌వర్క్ ఆస్పత్రులకు దాదాపు రూ.3,500 కోట్లు బకాయిలు పెట్టిందని, దీనివల్ల తాము దుర్భర పరిస్థితుల్లో ఉన్నామని చెప్పారు. బకాయిల విడుదల కోసం ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్‌కు అనేకసార్లు విన్నవించామని, లిఖితపూర్వకంగానూ కోరామని తెలిపారు. పెండింగ్ బిల్లులు చెల్లిస్తే కానీ మందులు, సర్జికల్ ఐటమ్స్ సరఫరా చేయలేమని ఆయా కంపెనీలు చేతులెత్తేస్తున్నాయని చెప్పారు. వైద్యులు, సిబ్బందికి 2 నెలలుగా జీతాలు నిలిపివేశామని చెప్పారు. దీనిపై గతనెల 7న ట్రస్ట్‌కు లేఖ రాశామని, ప్రభుత్వం నుంచి స్పందన రాలేదని తెలిపారు. బకాయిలు విడుదల చేయాలంటూ గతేడాది జూలై నుంచి ప్రభుత్వానికి 26 సార్లు లేఖలు రాశామని డాక్టర్ కె.విజయ్‌కుమార్ అన్నారు. 2025-26 బడ్జెట్‌లో ఎన్టీఆర్ వైద్యసేవ పథకానికి రూ.4వేల కోట్లు కేటాయించగా, బకాయిలే రూ.3,500కోట్లు ఉన్నాయన్నారు. కనీసం రూ.1,500 కోట్లు చెల్లిస్తే తప్ప సేవలు కొనసాగించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఆశా కార్యదర్శి డాక్టర్ అవినాశ్ మాట్లాడుతూ బీమా విధానంలోకి మారే క్రమంలో ఆయుష్మాన్ భారత్‌తో పథకాన్ని ఇంటిగ్రేట్ చేస్తామని అంటున్నారని, ఆయుష్మాన్ భారత్‌లోని 1,500 ప్రొసీజర్లు ఎన్టీఆర్ వైద్యసేవ కంటే తక్కువ ప్యాకేజీల్లో ఉన్నాయని తెలిపారు.

**IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE MEDCHAL- MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI**
S.O.P. No. 14 of 2025
**Between:**
Smt. Kodamarthi Padmaja & another
...Petitioners
**AND**
HDFC Bank & others and All concerned
...Respondents.
To,
All concerned
Please take notice that the above named plaintiffs were filed the above suit for declaration of legal heirs against defendant and all concerned and this for all concerned before this Hon'ble court, and the same is posted to 02-05-2025, if any person or persons having any objection for the above said case are hereby requested to appear in person or by pleader before this Hon'ble court on 02-05-2025 at 10-30 a.m. failing which the matter will be decided in your absence and decreed exparte.

**// BY THE ORDER OF THE COURT//**
G. SUDARSHAN
Advocate
H. No. 10-149/2/3,
PVN Colony, Malkajgiri,
Hyderabad-47.
9848487222

# మల్కాజిగిరి అనుకృష్ణ హాస్పిటల్ సీజ్

- అనుమతులు లేకుండ ఆసుపత్రి నిర్వహణ
- నిబంధనలు పాటించని యాజమాన్యంపై క్రిమినల్ కేసులు 5లక్షల జరిమాన
- ప్రైవేట్ హాస్పటళ్ల దోపిడీ పై కొరడా జులిపిస్తున్న మేడ్చల్ జిల్లా వైద్య అధికారులు




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఏప్రిల్07,(నినాదం న్యూస్):** పిసి, పీఎన్ డీటీ సర్టిఫికేట్ గడువు ముగిసినా రెన్యూవల్ చేసుకోకుండా కొనసాగుతున్న అనుకృష్ణ హాస్పిటల్ ను మేడ్చల్ మల్కాజిగిరి వైద్య ఆరోగ్య అధికారులు సోమవారం సీజ్ చేశారు. టారీఫ్ జాబితా ప్రదర్శించకపోవడం, ప్రజలకు అవసరమైన ధరల జాబితాను పెట్టక పోవడం ద్వారా పారదర్శకతకు భంగం కలిగించారని, డాక్టర్ల జాబితాలో తప్పుదోవ పట్టించే సమాచారం తో పాటు ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యుల వివరాల్లో అసత్య సమాచారం ఇవ్వడం ద్వారా రోగులను తప్పుదోవ పట్టించారు. సర్టిఫికెట్ రెన్యువల్ సంబంధించి తప్పు సమాచారం – సర్టిఫికేట్ రెన్యువల్ పై అసత్యంగా నివేదించడం జరిగింది అని వైద్య అధికారి ఉమా గౌరీ పేర్కొన్నారు. అనధికారికంగా అల్ట్రాసౌండ్ యంత్రం వినియోగం, రెన్యువల్ లేకుండా అల్ట్రాసౌండ్ యంత్రాన్ని వినియోగించడం ద్వారా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని తెలిపారు. పాలీక్లినిక్‌లో అనధికారిక వైద్య ప్రాక్టీస్ సంబంధిత అనుమతులు లేకుండా వైద్య సేవలు అందించారు. లైసెన్స్ పొందిన పారా మెడికల్ సిబ్బందిని నియమించకపోవడం నందున అనుకృష్ణ హాస్పిటల్ పై తీవ్రమైన చర్యలు తీసుకోబడ్డాయి అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి ఉమా గౌరీ వివరించారు. రెవిన్యూశాఖ, పోలీసు అధికారుల సమక్షంలో హాస్పిటల్ లోని ఉల్లంఘనల ఆధారంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తక్షణ చర్యలు తీసుకోబడ్డాయి. అనుకృష్ణ ఆసుపత్రి యాజమాన్యానికి రూ 5,00,000 జరిమానా విధించారు. అదనంగా హాస్పిటల్ రిజిస్ట్రేషన్ 60 రోజుల పాటు తాత్కాలికంగా రద్దు చేస్తూ యాజమాన్యం పై కేసులు నమోదు చేసందుకు ఆదేశాలు. హాస్పిటల్ ప్రాంగణాన్ని తక్షణమే అనధికార వైద్య పద్ధతులు కొనసాగించకుండా అన్ని వైద్య పరికరాలు డయగ్నోస్టిక్ ఉపకరణాలు జప్తు చేయబడ్డాయి. ప్రజల ఆరోగ్య దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకున్నాం అని డాక్టర్ ఉమా గౌరీ తెలిపారు.



**IndusInd Bank**
**ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్**
PNA హౌస్, 1వ అంతస్తు, ప్లాట్ నెం. 57 మరియు 57/1, స్ట్రీట్ నెం. 17, ESIC ఆఫీస్ దగ్గర, MIDC, అంధేరి (ఈ), ముంబయి-400093

**బంగారు ఇ.-వేలం గురించి బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన రుణగ్రహీతలు ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ నుండి బంగారు రుణ సదుపాయం పొందినారు. రుణం తిరిగి చెల్లించుటలో విఫలమై మరియు ఒప్పందంలోని నియమ నిబంధనలు ఉల్లంఘించినారు. సదరు రుణముకు సంబంధించి తనఖాపెట్టిన బంగారమును క్రింద తెలిపిన షెడ్యూల్ బహిరంగ వేలం వేయబడును. సంబంధిత వేలం ప్రొసీడ్/ బిడ్డు మొత్తమును వారి/రుణగ్రహీతల సంబంధిత రుణ ఖాతా(లు)లకు జమ చేయబడును మరియు రుణ ఖాతాకు అనుసంధానం చేయబడును.
**సదరు తనఖాపెట్టిన బంగారమును "ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన వేలం వేయబడును.** ఆమోదిత వేలం సర్వీస్ ప్రొవైడర్ ద్వారా మరియు వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల బిడ్డర్లు ఇండస్‌ఇండ్ బ్యాంక్ వారి వెబ్‌సైట్ www.indusind.com పై పొందుపరచిన నియమ నిబంధనలకు కట్టుబడి ఉండవలెను.
సదరు వేలమును ఇండస్‌ఇండ్ బ్యాంక్‌వారి ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ **సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** వారి వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా నిర్వహించబడును.
బిడ్డు పత్రములు, డిక్లరేషన్, సాధారణ నియమ నిబంధనలు, రెఫరెన్స్ కొరకు ఇండస్‌ఇండ్ బ్యాంక్ వారి వెబ్‌సైట్ అనగా https://www.indusind.com మరియు సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్: https://www.bankeauctions.com పై లభించును.
అమ్మకం యొక్క నియమ నిబంధనలలో ఏవైనా మార్పులు మరియు సవరణలు అధీకృ అధికారి యొక్క పూర్తి విచక్షణ మేరకు హక్కులు కలిగియున్నారు.

| GL ఖాతా నెం. | ఖాతాదారు పేరు | బ్రాంచ్ | బ్రాంచ్ సంప్రదించు నెం | బంగారం బరువు గ్రా॥లలో |
|---|---|---|---|---|
| 704000985577 | ఆనంద్ కృష్ణారావు మైనంవార్ | ఖార్ఖాన | 8249058658 | 38.7 |

బిడ్డు దాఖలుకు ఆఖరి తేది ఈ నోటీసు తేది నుండి **09.04.2025** సా॥ **5.00**గం॥ల వరకు
వేలం తేది: **11.04.2025**న ఉ॥ **11.00** గం॥లకు.
వేలం ప్రారంభమునకు ముందే రుణగ్రహీతలు రావలసిన రుణబకాయి మొత్తం పూర్తిగా తిరిగి చెల్లించు అవకాశం కలదు. అదే జరిగినచో ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క నియమ నిబంధనల ప్రకారం తనఖాపెట్టి బంగారంపై వారు తిరిగి క్లయిమ్ చేసుకొనవచ్చును.
**తేది: 03.04.2025** — అధీకృత అధికారి
ప్రదేశము: తెలంగాణ — ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్

**IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM XXIV ADDI CHIEF JUDGECOURT ,CITY CIVIL CORT AT: HYDERABAD**
**MVOP. NO.1814 OF 2024**
**Between:**
Sreeveni and others,
…Petitioner
And
Enugula Venkat Ramana and Others..
….Respondents
To,

1Ranadheer Reddy, S/o. M.Sammi Reddy,,Occ:Driver of the crime Vehicle,R/o.Plot No.179, Adithya Nagar,Hafeezpet,Serilingampally, Rangareddy Dist.
R3
Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 9-4-2025.at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

**(BY ORDER OF COURT)**
Ravi Krishna Kumar
Advocate
Malakpet,Hyderabad.

## స్థానిక ఎన్నికల
# ఊసెత్తని ప్రభుత్వం




- అభివృద్ధికి నోచుకోని గ్రామాలు
- ఏడాది దాటిన ప్రజాప్రతినిధుల పదవీకాలం
- ఆగిపోయిన కేంద్ర రాష్ట్ర నిధులు
- అధికారుల పాలనలో గ్రామాలు అస్తవ్యస్తం

**కోదాడ(నినాదం):** దేశాభివృద్ధికి గ్రామాలే పట్టుగొమ్మలని జాతిపిత మహాత్మాగాంధీ ఆనాడే చెప్పారు. స్వయం ప్రతిపత్తి కలిగిన గ్రామాలను ఆర్థికంగా పరిపుష్టి చేయాల్సిన పాలకులే. ప్రజా ప్రతినిధుల పదవీకాలం ముగిసిన ఆరు నెలల్లోపు తిరిగి ఎన్నికల నిర్వహించాలని రాజ్యాంగం చెప్తున్నా ఆ రాజ్యాంగం ప్రకారం ఎన్ని కైన పాలకులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సర్పంచుల పదవీకాలం ముగిసి 15 నెలలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవీకాలం ముగిసి 9 నెలలు, మున్సిపాలిటీల చైర్మెన్, కౌన్సిలర్ల పదవీకాలం ముగిసి 4 నెలలు దాటింది. అయినా స్థానికసంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం కసరత్తు చేయడం లేదని విమర్శలు గ్రామాల్లో వినిపిస్తున్నాయి.

**నిలిచిపోయిన కోట్లాది రూపాయల ఆర్థిక నిధులు...**

స్థానిక సంస్థలకు ప్రజాప్రతినిధులు లేని కారణంగా గ్రామాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన కోట్లాది రూపాయల ఆర్థికనిధులు ఆగిపోయాయి. దీంతో గ్రామాభివృద్ధి 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందనంగా విమర్శలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ ఎన్నికల ముందు 6 గ్యారంటీలు, 420 హామీలను, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, మహాలక్ష్మి పథకం కింద 18 ఏండ్లు నిండిన మహిళలకు నెలకు రూ .2500 ఇస్తామని, ఇంది రమ్మ ఇండ్ల పథకం కింద ఇండ్లులేని వారికి ఇండ్లు, ఇండ్ల స్థలం ఉన్నవారికి రూ.5లక్షలు, తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చింది. ఆరుగ్యారంటీలు అర గ్యారంటీలయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు బీసీ రిజర్వేషన్ అమలకు చట్టపరమైన అడ్డంకులు రావడం రూ.2లక్షల రుణమాఫీ, రైతుభరోసా పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం వల్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత చోటు చేసుకుంది. ఇట్లాంటి ప్రతికూలపరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహిస్తే ఫలితాలు తారుమారవుతాయనే భయంతోనే కాంగ్రెస్ స్థానికసంస్థల ఎన్నికల నిర్వహణకు వెనుకాడుతుందనే చర్చ జరుగుతుంది.

**గ్రామాలలో కుంటుపడ్డ అభివృద్ధి...**

రాష్ట్ర వ్యాప్తంగా 12,484 గ్రామ పంచాయతీలు ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు. 71 మండలాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 84 గ్రామపంచాయతీలు 31 మండలాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 475.గ్రామపంచాయతీలు, 23 మండలాలు ఉన్నాయి.యాదాద్రిభువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు, 17 మండలాలు ఉన్నాయి. . కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల నుంచి పన్నుల రూపకంగా వసూలు చేసిన డబ్బుల నుంచి నూటికి 41శాతం 15వ ఆర్థిక నిధుల కింద 2011జనాభా ప్రాతిపదికన గ్రామపంచాయతీ, మండలపరిషత్తులకు నెలవారీగా నిధులు విడుదల చేస్తుంది. 5 వేల జనాభా కలిగిన గ్రామపంచాయతీకి నెలకు రూ. 4లక్షలు,15 వందల జనాభా కలిగిన గ్రామపంచాయతీలకు రూ. లక్ష చొప్పున గ్రామపంచాయతీ ఖాతాల్లో జమ చేస్తుంది. యావరేజ్ గా చూసినట్టయితే ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న 1740 గ్రామపంచాయతీలకు రూ.2లక్షల చొప్పున లెక్కించినా ఒక నెలకు రూ.34.80 లక్షలు పదవీకాలం ముగిసిన 15 నెలలు చూసినట్లయితే ఒక ఉమ్మడి నల్లగొండ జిల్లాకే రూ.5220 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామపంచాయతీలకు రావాల్సిన నిధులు ఆగిపోయా యి. ఇక రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధుల సంగతి అంతే సంగతి. గ్రామపంచాయతీలకు సకాలంలో ఎన్నికలు జరపాకపోవడం మూలంగా వందల కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు రాకుండా ఆగిపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు రాకపోవడంతో ఇన్చార్జి అధికారులు మాత్రం గ్రామాల అభివృద్ధిని పట్టించుకోకుండా పన్నుల వసూళ్ల మీద అధిక శ్రద్ధ కడుతున్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించి గ్రామాలను అభివృద్ధి చేయా లని ప్రజలు కోరుతున్నారు.

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** BAJAJ FINSERV
కార్పొరేట్ కార్యాలయం : బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆఫీస్, పూణె- అహ్మెద్‌నగర్ రోడ్, విమాన్ నగర్, పూణె -411014
బ్రాంచ్ ఆఫీస్ : డి.నెం.3/6/23/2, 1వ అంతస్తు, ఎడిఆర్ సెంటర్, రోడ్ నెం.2, వివేకానంద నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి)**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా అనుబంధం-4 ప్రకారం)
ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బిఎఫ్ఎల్)** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల లోపుగా సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద నోటీసులో తెలియజేయబడిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీతలను కోరుతూ **రిజిస్టర్డ్ పోస్ట్** ("నోటీస్") ద్వారా డిమాండ్ నోటీస్ జారీ చేయడమైనది.
సదరు రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ తనఖాదారు(లు) రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్-8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛన ప్రాయంగా స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినచో దిగువ తెలిపిన మొత్తం మరియు దానిపై ఒప్పంద రేటు వంతున వడ్డీ **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** ఛార్జికి లోబడి ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13(8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| క్ర. సం. | రుణ ఖాతా నెంబర్/ రుణగ్రహీత(ల)/ తనఖాదారు(ల)/ హామీదారు(ల)ల పేరు | సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ | సెక్షన్ 13(2) క్రింద నోటీసు తేది మరియు సెక్షన్ 13(2) క్రింద నోటీసు మొత్తం మరియు స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1. | LAN: 400SHL25337506, 400SHL25338655 & H400BVP0483477 మల్లెల ప్రవీణ్ కుమార్ (రుణగ్రహీత), ఫ్లాట్ నెం.302, తుష్టి అపార్ట్‌మెంట్స్, సి- బ్లాక్, సాయి నగర్, బ్యాంక్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ- 500015. | రంగారెడ్డి జిల్లా, మల్కాజిగిరి మండలం, జిహెచ్ఎంసి అల్వాల్ సర్కిల్ క్రింద ఖానాజీగూడ, సాయినగర్‌లో గల 900 చ.గ.లలో 50.00 చ.గ.లు లేదా 41.8 చ.మీ.ల విస్తీర్ణం భూమి అవిభాజ్యవాటాతో పాటు ప్లింత్ ఏరియా 1009 చ.అ.లు (కామన్ ఏరియాలతో కలిపి) మరియు ఒక కారు పార్కింగ్ ఏరియా 100 చ.అ.లతో సర్వే నెం.362లో ఫ్లాట్ నెం.74పై ఇం.నెం.30-29/22 మరియు ఫ్లాట్ నెం.73పై ఇం.నెం.30/21-93/73, ఫ్లాట్ నెం.77పై మున్సిపల్ నం.30-35/779 గల తుష్టి అపార్ట్‌మెంట్స్‌గా పిలువబడే భవనములోని 3వ అంతస్తులో సి-బ్లాక్‌లోని ఫ్లాట్ నెం.302 గల ఆస్తి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : 6'-6" వెడల్పు కారిడార్, దక్షిణం : ఖాళీ ప్రదేశం, తూర్పు : ఖాళీ ప్రదేశం, పడమర : ఖాళీ ప్రదేశం. | 28-12-2024 రూ.22,07,654/- (రూపాయలు ఇరవై రెండు లక్షల ఏడు వేల ఆరు వందల యాభై నాలుగు మాత్రమే) స్వాధీనతా తేది 03-04-2025 |

తేది : 03.04.2025 — సం/- అధీకృత అధికారి,
ప్రదేశము : హైదరాబాద్ — బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్.

# లేని ఇండ్లకు ఇంటి నెంబర్లు బాధ్యులకు మెమోలు

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** వడ్డించేవాడు మనవాడైతే ఏ బంతిలో కూర్చుంటే ఏమి అనేది పాత సామెత. ఇప్పుడు బంతిలోనే కూర్చోనక్కర్లేదు. ఇంట్లో కూర్చున్నా వచ్చి వడ్డించి వెళతారు. ఇదీ కొత్త ట్రెండ్.. కాసుల వర్షం కురిపిస్తే చాలు.. కావాల్సింది మన దగ్గరికి వచ్చి చేరుతుంది. అధికారుల అండదనులు ఉంటే చాలు.. మనం ఆడిందే ఆట పాడిందే పాట. పచ్చ నోట్లు అందితే చాలు.. పక్కనున్న వారితో వారికి పని లేదు. శేరిలింగంపల్లి జోనల్ పరిధిలోని సర్కిల్ 21 చందానగర్ జీహెచ్ఎంసీ అధికారుల లీలలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. గతంలో ఓ ఖాళీ స్థలానికి ఇంటి నెంబర్లు కేటాయించి అబాసు పాలైనా.. తీరు మార్చుకోని అధికారులు తాజాగా అలాంటి ఘనకార్యమే చేసి మరోసారి తమ నిర్లక్ష్యాన్ని చాటుకున్నారు. చందానగర్ సర్కిల్ పరిధిలోని మదీనగూడా ప్రాంతంలో రెండు ఖాళీ స్థలాలలకు సరైన డాక్యుమెంట్లు లేకున్నా ఇంటి నెంబర్ కావాలంటూ ఓ వ్యక్తి ప్రాపర్టీ ట్యాక్స్ కు చెందిన అధికారులను కలిశాడు. వారు మొదట్లో కాస్త బెట్టు చేసినా కాసులకు ఆశపడి సరే అనేశారు. అక్కడ ఎలాంటి




నిర్మాణం లేకున్నా, సరైన కాగితాలు సమర్పించకున్నా పచ్చనోట్ల మాయలోపడి ఖాళీ స్థలానికి ఇంటి నెంబర్లు కేటాయించారు. ఈ విషయం కాస్త శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ దృష్టికి వెళ్లింది. ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు కేటాయించడంపై ఆరా తీశారు. జెడ్సీ విచారణలో నిజమని, సరైన పత్రాలు లేకున్నా ఇంటి నెంబర్లు కేటాయించడంలో పాత్ర ఉన్న సిబ్బందితో పాటు చందానగర్ సర్కిల్ 21 డీసీ, టి ఐ, ఏఎంసీ, బిల్ కలెక్టర్,జెడ్సీ మెమోలు జారీ చేశారు. అయితే ఈ ఒక్కటే కాదని, ట్యాక్స్ డిపార్ట్మెంట్ లో కొందరు సిబ్బంది పనితీరు, ట్యాక్స్ వసూళ్లలో చేతివాటాలకు సంబంధించి చాలా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**IN THE COURT OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE, R.R DIST. AT : L.B NAGAR**
O.S.No. 228 of 2025
**Between:**
1.Desani Bhanu Rithvik Reddy.s/o Late Desani Prabhaker Reddy
2. Desani Bhavya Sahasra,D/o Late Desani Prabhaker Reddyep by natural guardian mother Desani Pranitha both R\o Plot No.40/1, Shiva Ganga Colony, Near Shivalayam Temple, L. B. Nager, Saroor Nager Mandal, K.V Ranga Reddy District, Telangana State. PIN 500074. Also at: Plot No.3 & 4, Flat No. 503, S R Cyber Avene, Ayyapa Society , Madhapur , Hyderabad. Pin No. 500081.
…Plaintiff/s
AND
1.The MRO @ Thasildar,Abdullapur Mandal,R.R. District, Telangana State.
2. All Concerned
**…Defendants**

Whereas, Desani Bhanu Rithvik Reddy and others, have instituted the above suit for declaration to declare them as the Legal Heirs and successors of Desani Prabhaker Reddy for the following schedule properties.
1. All that the open Plot bearing No. 524 South Part of North Part admeasuring 500 sq yards in survey No.s 376, 376/10, 376/11, 376/12, 376/15,376/25 of Batasingaram Village, Abdullapur mandal, R.R. District. SRO Abdullapurmet. T.G & bounded by: North: Plot No. 524 C/ North part, South: Plot No 524/c South Part of South Part. East: 33" Wide Road, West: Plot No. 524/B (South Part) & Plot No. 524/B (Middle Part).
2. All that part & parcel of Agricultural Land coverd by Pattadar Pass book Katha no 634 extent Acres 6 Guntas 29. of Lingasanipally village, Kalwakurthy Mandal, Nagarkurnool District, Telangana State. SRO Kalwakurthy. In Sy No. 16/1A Extent of Land acre 4 guntas 32 surrounded by North: Mangali Parandamulu, South: Road & Land of Guddete Narsimha Reddy, East: Lands of Venkataiah Rao s/o Butchaiah, Venkataiah s/o Ramulu & Udayamma w/o Buthcha Rao, West: lands of Bondala Yellaiah & Boralo Nagaiah..
3.In Sy No.s 202/A, 203/2, 205/1 Extent of Land acre 1 guntas 37 surrounded by North: Neighbours House, South: Lake (Cheruvu), East: Road to Kalwakurthy-Raghupathipeta , West: Neighbours House
The above case is posted to 1/05/2025 at 10-30 Am for filing any objection from any one if no objection are received from anyone, the matter will be decided on merits before the said Hon'ble Court .

**(BY THE ORDER OF THE HON'BLE COURT)**
M/s.G. Suresh Reddy,
Advocate
H.No.4/21, Sahara States,
L.B.Nagar, , R.R. dIst. Hyderbad.

# ప్రతి గ్రామం స్వచ్ఛత వైపు అడుగులు వేయాలి

## దేశం అభివృద్ధి సాధించినప్పుడే ఎన్ఎస్ఎస్ లక్ష్యం నెరవేరుతుంది - డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్)** ప్రతి గ్రామం స్వచ్ఛత వైపు అడుగులు వేస్తూ దేశాభివృద్ధి సాధించినప్పుడే ఎన్ఎస్ఎస్ లక్ష్యం నెరవేరుతుందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్ అన్నారు. వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో–ఎడ్యుకేషన్) కు చెందిన ఎన్ఎస్ఎస్ 3, 4 యూనిట్స్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు సమ్మర్ స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. సోమవారం వారం రోజులపాటు జరిగే క్యాంపుపై చందాపూర్ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు, వీధులను శుభ్రం పరచడం, డ్రగ్స్ పై అవేర్నెస్, ప్లాస్టిక్ నిషేధం, వివిధ రకాల పాములపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. జాతీయ సేవా పథకం అంటేనే దేశ సేవ అని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి చెందుతుందని జాతిపిత మహాత్మా గాంధీ చెప్పారని ఆయన గుర్తు చేశారు. ఏడు రోజులపాటు వాలంటీర్లు ఒక గ్రామంలో ఉండి సేవ చేసే అవకాశం రావడం గొప్ప అదృష్టమన్నారు. వచ్చిన అవకాశాన్ని జీవితం లో వదులుకోకుండా పాజిటివ్ దృక్పథంతో ముందుకెళ్లాలన్నారు. విద్య అంటే బడి మాత్రమే కాదని, బడి బయట చదివే అనుభవం పొందేది ప్రతిదీ కూడా విద్యలో భాగ్యమే అన్నారు. అది మీకు ఎన్ఎస్ఎస్ ద్వారా కూడా అవకాశం వచ్చిందన్నారు. గతాన్ని మార్చలేము కనుక భవిష్యత్తును రాసుకునే శక్తి ప్రతి వ్యక్తి చేతుల్లోనే ఉందని, దాన్ని ఎన్ఎస్ఎస్ ద్వారా కూడా సాధించవచ్చని అన్నారు. మన కళాశాల నుండి ఇప్పటి వరకు చాలామంది విద్యార్థులు యూత్ పార్లమెంట్, జాతీయ క్యాంపులకు హాజరయ్యారని ఆయన గుర్తు చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఉమా మాట్లాడుతూ కమ్యూనిటీ సేవ చేసే అవకాశం ఈ క్యాంపు ద్వారా వచ్చిందని, అది జీవితంలో మీకు మర్చిపోలేని ఒక అనుభూతిని ఇస్తుందని చెప్పారు. ఇటువంటి అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకొని ఏడు రోజులపాటు స్వచ్ఛందంగా గ్రామంలో పనిచేసే వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామ సెక్రెటరీ రాజేష్ మాట్లాడుతూ దేశ శక్తి మొత్తం కూడా యువత చేతుల్లో ఉందని, యువత తలుచుకుంటే ఈ దేశ తలరాత మారుతుందని, అది ఎన్ఎస్ఎస్ ద్వారా సాధ్యమవుతుందని చెప్పారు. గ్రామంలో ఎన్ఎస్ఎస్ సేవా చాలా అవసరమని, ఏడు రోజుల పాటు మా గ్రామంలో ఉండి గ్రామ స్వరూపాన్ని అధ్యయనం చేసి ప్రగతి పథంలో నడిపించే అద్భుత అవకాశాన్ని సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ ధాంసింగ్, వెంకట స్వామి, లెక్చరర్స్ రామకృష్ణమూర్తి, యాదగిరి గౌడ్, జమీల్, విద్యార్థులు పాల్గొన్నారు



# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

## విభజించి పాలించడమే బిజెపి నైజం : పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయరమణ రావు

**సుల్తానాబాద్, ఏప్రిల్ 07(నినాదం న్యూస్) :** జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం ఇచ్చిన పిలుపు మేరకు సుల్తానాబాద్ మం డలం ఐతరాజుపల్లి గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఐతరాజుపల్లి నుండి భూపతిపూర్ వరకు సోమవారం సాయంత్రం రా ష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమే ష్ రెడ్డి తో కాంగ్రెస్ నాయకుల తో కలిసి ఎమ్మెల్యే విజయరమణరావు పాదయాత్ర నిర్వహించా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ము ప్పు తెచ్చే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు రిజర్వేషన్లకు ముప్పు వాటిల్లే విధంగా ఉన్నాయని అన్నారు. పెద్ద పెద్ద కుబేరుల నుండి నల్లధనం వెలికి తీస్తామని హామీ ఇచ్చి బిజెపి మా ట నిలుపుకోలేదని, వారికి నల్లధనాన్ని వైట్ మనీ గా చేసుకునే ఛాన్స్ ఇచ్చారని చెప్పారు. అలాగే జన్ దన్ బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చే స్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి నయా పై సా వేయలేదని పేర్కొన్నారు. కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపుకోవడమే బిజెపి విధానమని చెప్పారు. కోట్లల్లో ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ ఈ దిశగా కనీసం ఆలోచనలు కూడా చేయడం లేదని అన్నారు.



గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్న పుడు కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకాన్ని తీ సుకువచ్చి ఎంతో మంది పేదల కడుపులు నింపు తున్నదనిఅన్నారు. రాష్ట్రంలో నిధుల కొరత ఉన్న ప్పటికీ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుం దన్నారు.స్వతంత్రం వచ్చినప్పటి నుండి ప్రపం చంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేరుగాం చిన భారతదేశంలో రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. కేంద్రం కుట్రలను ప్రజలకు వివరించి చెప్పేందుకు వారిని చైతన్యవంతులుగా చేసేందుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గ్రామ గ్రామాన పాదయా త్ర చేపట్టాలని నిర్దేశించారని చెప్పారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ ఇదే నినాదంతో పాదయాత్ర చేపట్టారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వంగర ఆసుపత్రి ని సందర్శించిన మెడికల్ విద్యార్థులు

**భీమదేవరపల్లి ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండలం లోని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం నాడు ఫాదర్ కొలంబో మెడికల్ కాలేజ్ మెడికోస్ సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లోని అనేక గ్రామాలకు అందిస్తున్న ఆరోగ్య సేవలు, మందుల గురించి, ఇతర సదుపాయాల గురించి డాక్టర్ రెహమాన్, డాక్టర్ రూబీనా వైద్య విద్యార్థులకు వివరించారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన అన్ని విభాగాలను సందర్శించి వాటికి సంబంధించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని వైద్య విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ టి.తరుణ్ రెడ్డి , డాక్టర్ నజియా, డాక్టర్ మధుసుధన్, డాక్టర్ కే.బాలు, డాక్టర్ గీతాంజలి, రెనా తదితరులు సందర్శించారు.



# ఘనంగా ఆరోగ్య దినోత్సవం

**మంథని ఏప్రిల్ 7( నినాదం న్యూస్):** మంథని మండలంలోని ఏక్లాస్ పూర్ లో సోమవారం పల్లె దవాఖాన వైద్య సిబ్బంది ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పై అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది డాక్టర్ జ్యోతి (స్వప్న), ఏ న్ ఎమ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటారు అని వివరించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ముఖ్య ఉద్దేశం "ఆరోగ్య ఆరంభాలు – ఆశాజనక భవితవ్యలు మాతృ మరణాల, నవజాత శిశు మరణాల గురించి వివరించారు. నాణ్యమైన ప్రసూతి సంరక్షణ పొందడం, ప్రతీ స్త్రీ ప్రాథమిక మానవహక్కు. తల్లి, బిడ్డల ఆరోగ్యం సామాజిక, ఆర్థిక అభివృధి ముడిపడి ఉన్నాయి. తల్లి, బిడ్డకు ఏ సమస్య వచ్చినా వెంటనే చేరుకోగల దూరంలో 24 గంటల ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయి అని చెప్పారు. ఆరోగ్య పూ అలవాట్లు – సిరిసంపదలకు తొలిమెట్టు తరచూ చేతులను శుభ్రం చేసుకుందాం, ఆరోగ్యం గా ఉందాం,అని వాటి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన సిబ్బంది డాక్టర్ .జ్యోతి, స్వప్న ఏ న్ ఎమ్ ఆశాలు లక్ష్మీ,రజిత,రాజేశ్వరి పాల్గొన్నారు.



# కౌలు రైతు కుటుంబానికి చేయూత

**మంథని ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** మంథని మండలకేంద్రానికి చెందిన మండల రమేష్ అనే కౌలురైతు అప్పులబాధతో గత 2017వ సంవత్సరం ఆత్మహత్యకు పాల్పడగా ఆ కుటుంబానికి రూరల్ డెవలప్మెంట్ సర్వీస్ సొసైటీ, రైతు స్వరాజ్యవేదిక నిర్వాహకులు చేయూతనందించారు. సోమవారం రమేష్ కుటుంబ సభ్యులకు ఆర్డీఎస్ఎస్ నిర్వాహకులు రూ. 40000 ఆర్థిక సహాయం అందించడంతో పాటు పిండి వంటల విక్రయ కేంద్రం పెట్టించారు. షాపును రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ ప్రతినిధి కర్ణాటకపు సమ్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూపంటల పెట్టుబడి మీద 50శాతం అదనపు ఆదాయం వచ్చేలా ప్రభుత్వాలు మద్దతు ధరలు కల్పించి చట్టబ ద్ధత చేయాలని డిమాండ్ చేశారు.



రైతు ఆత్మ హత్యలపై త్రిసభ్య కమిటీ ద్వారా నివేదికలను తెప్పించుకుని ప్రభుత్వం ఆ కుటుంబాలకు రూ.6లక్షల చొప్పున ఎక్స్రేషియా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర, జిల్లా నాయకులు కొండల్ రెడ్డి, ముక్క ఐలయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిధిలో

# వక్ఫ్ చట్టం !


సంపాదకీయం

రాజ్యాంగ ప్రతిని చేతబట్టి..ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్నప్రతిచోటా.. రాజ్యాంగానికి బిజెపి తూట్లు పొడుస్తోందంటూ వ్యాఖ్యానించిన కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ....వక్ఫ్ చట్టంలో రాజ్యాంగ ఉల్లంఘనలపై మాత్రం ఎక్కడా మాట్లాడలేదు. సరికాదా ఇది రాజ్యాంగ వ్యతిరక చర్య అంటూ వక్ఫ్ బిల్లుపై సోనియా పరివారం మాట్లారు. నిజంగా పాత వక్ఫ్ చట్టం ప్రకారం రాజ్యాంగ చర్యలు లేవు. వారు తీసుకున్న నిర్ణయా లను ప్రశ్నించలేం. అందుకే ఇంతకాలం ఇష్టారాజ్యంగా వక్ఫ్ రాజ్యాంగం నడిచింది. ముస్లింల అభివృద్ధిని విస్మరించారు. అందుకే దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వక్ఫ్ చట్టానికి అనుకూలంగా ముస్లింలే ప్రదర్శనలు నిర్వహించారు. మోడీ చర్యలను సమర్థించారు. పార్లమెంటులో సైతం ఓవైసీ తప్ప పలువురు ముస్లిం ప్రజాప్రతినిధులు బిల్లును సమర్థించారు. ఈ క్రమంలో వివిధ దేశాల్లో ఉన్న చట్టాలను పరిశీలించి, వక్ఫ్ చట్టంలో మార్పులను, అదికూడా రాజ్యాంగానికి లోబడి తీసుకుని రావడం ఆహ్వానించదగ్గ విషయం. దీనిని దేశం యావత్తూ ఆమోదించినా, ముస్లిం పెద్దలు అంగీకరించినా,ఓటు బ్యాంక్ రాజకీయాలకు అలవాటు పడిన కాంగ్రెస్ స్కంధావారం మాత్రం తప్పుడపుతూనే ఉంది. చట్టసభలు చట్టాలను చేయవచ్చు, చేయక పోవచ్చు.. కాలానుగుణంగా అవసరాల బట్టి చట్టాలను సవరించవచ్చు. అయితే ఆ పని చేసేటప్పుడు చట్టసభ సభ్యులు అవసరాలు గుర్తించి చర్యలు తీసుకోవాలి. ఇలా రాజ్యాంగాన్ని మనం పలుమార్లు సవరించుకున్నాం. విభజన ఎజెండా అంటూ కాంగ్రెస్, ఓవైసీ తదితరులు చేస్తున్న వాదనలో పసలేదు. ఇందులో ఎదురయ్యే అభ్యంతరాలను భవిష్య దృక్పథంతో పరిష్కరించే సూత్రం అవలంబించడం ద్వారా మోడీ ప్రభుత్వం దార్శనికతను ప్రదర్శించింది. ఇంకా కఠిన నిర్ణయాలు ఉండాలని మహారాష్ట్రకు చెందిన ఓ హిళా ఎంపి డిమాండ్ చేయడం గమనించాలి. అనేక వైవిధ్యాలు కలిగిన భారత్ వంటి దేశంలో సమాజానికి మేలు చేసే విధానాలు అవలంబించడం మంచిది.

అయితే దురదృష్టవశాత్తు ఇంతకాలం ఇలాంటి విపరీత పరిణామాలను కాంగ్రెస్ అవలంబించింది. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం చట్టాలను కూడా తమకు అనుకూలంగా మార్చుకున్న తీరును ఎండగట్టాల్సిందే. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతోపాటు అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాలకు దారితీసిన వక్ఫ్ సవరణ బిల్లు 2025 ఎట్టకేలకు పార్లమెంట్ ఆమోదం పొందిన తీరు దార్శనికతను చూపింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ అనగా, ఇస్లాం మతం ప్రకారం మతపరమైన లేదా దాతృత్వ కార్యాల కోసం శాశ్వతంగా అంకితమిచ్చిన ఆస్తుల నిర్వహణ, వాటిని దుర్వినియోగం కాకుండా పరిరక్షించడం, ఆయా ఆస్తులను మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాలకు వినియోగించడం తదితర అజమాయిషీకి సంబంధించిన చట్టం 1995లో తీసుకురావడమైంది. ఇది పూర్తిగా శాశ్వతంగా మతపరమైన ప్రయోజనాల కోసమే ఉద్దేశించబడిందని చెప్పినా తదనంతరం దాని ఫలితాలు పరిశీలిస్తే కొందరికి ఆస్తులు కూడబెట్టేదిగా మారింది. అయితే ఈ చట్టం ఇస్లాం మత విశ్వాసాలను మించిపోయి న్యాయరహిత వక్ఫ్‌బోర్డులుగా మార్చివేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ముస్లింలు మాత్రమే వక్ఫ్‌బోర్డు పాలక వర్గాల్లో సభ్యులుగా ఉంటారు. ఈ చట్టంలోని సెక్షన్ 40 ప్రకారం ఎక్కడైనా ఏదైనా ఆస్తి వక్ఫ్ ఆస్తి అని నమ్మకం కలిగితే ఆ సమాచారాన్ని సేకరించే అధికారం వక్ఫ్‌బోర్డులకు ఉంటుంది.ఆపై నిర్ణయించే అధికారం కూడా ఉంటుంది. అంతేకాదు ఈ నిర్ణయాలను అమలు చేయాలని సంబంధిత జిల్లా మెజిస్ట్రేట్‌లను ఆదేశించే అధికారం కూడా ఈ బోర్డులకు ఉంటుంది. ఈ అధికారాలు బోర్డులు ఫిర్యాదు దారులుగా, దర్యాప్తు సంస్థలుగా, న్యాయ వ్యవస్థలుగా తయారు చేసింది. ఇది భారతీయ న్యాయ వ్యవస్థ నిబంధనలకు, ఆచరణలకు విరుద్ధంగా ఉంది. ఈ ప్రత్యేక అపరిమిత అధికారాలు దేశంలో అధిక శాతం మంది ప్రజలకు,ముస్లింలకు, ముస్లిమేతరులకు కూడా ఆందోళన కలిగించేదిగా తయారయ్యింది. తప్పనిసరి గా దీన్ని మార్చవలసిన అవసరం ఉందని గ్రహించిన ప్రభుత్వం కొత్త సవరణ బిల్లును తీసుకుని రావాల్సి వచ్చింది. ఇదేదోఆషామాషీగా చేయలేదు. జెపిసిని నియించారు. సవరనలను స్వాగతించారు. పార్లమెంటు లో సుదీర్ఘ చర్చ తరవాత చట్టంగా మార్చారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు పాత చట్టంలోని సెక్షన్ 40ను పూర్తిగా రద్దు చేసింది. ఇప్పుడు కొత్ చట్టం ప్రకారం ఏదైనా ఆస్తి వక్ఫ్‌ఆస్తి అనుకుంటే ప్రభుత్వ ఉన్నతాధికారి ముందు నిరూపించవలసి వస్తుంది. ఇంతకాలం అనేక చోట్ల ఇది వక్ఫ్ ఆస్తి అని ఆస్తులను గుంజుకున్న ఉదాహరణలు కోకొల్లలు. తమిళనాడులో ఇప్పుడు ఓ కేసులో కొంత భూమికి వక్ఫ్ నుంచి విముక్తి కలిగింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డుల వ్యవస్థల విషయంలో అపరిష్కృత విధానాలు కొత్త బిల్లులో చోటుచేసుకున్నాయి. ఇదివరకు చట్టంలో ఈ బోర్డుల్లో ముస్లింలే సభ్యులుగా ఉండేవారు. ఇస్లామిక్ మత విశ్వాసం ప్రకారం అంకితమైన ఆస్తులను పర్యవేక్షించేవారు. ఇప్పుడు కొత్త బిల్లు ప్రకారం ఈ బోర్డుల్లో ముస్లిమేతరులకు కూడా సభ్యులుగా చోటు కల్పించే వీలుంది. దీనివల్ల బోర్డులు మరింత సమర్ధవంతంగా పనిచేస్తాయని చెబుతున్నారు. ముస్లిం ప్రార్థనా స్థలాలపై హిందువుల వివాదాలు ఇప్పటికే ముసురుకుంటున్నాయి. వీటిని పరిష్కరించాల్సి ఉంది. ముస్లిం పాలకుల దాడుల వల్ల అనేక హిందూదేవాలయాలు ధ్వంసం అయ్యాయి. ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయి.వాటికి పరిష్కారం దక్కే అవకాశం కూడా వచ్చింది. ప్రతిపాదిత చట్టం ముస్లింల పట్ల వివక్షతను చూపిస్తుందని వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీ జావేద్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. అయితే రాజ్యాంగ పరిధిలో చట్టం చేసినందున దీనిని వ్యతిరేకించే అవకాశం ఉండదు.

# సౌత్ ఇండియాకు డేంజరే!

**సంఖ్యాబలంతో లోక్ సభ, రాజ్యసభలో వక్ఫ్ అమెండ్ మెంట్ బిల్లు-2025ను ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదింపజేసుకున్నది. జేడీయూ, తెలుగుదేశం పార్టీ వంటి మిత్రపక్షాల సహకారంతో భారతీయ జనతాపార్టీ రెండు సభల్లోనూ బిల్ పాస్ అయ్యేలా జాగ్రత్తలు తీసుకున్నది. ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. అయితే వక్ఫ్ బిల్లు విషయంలో దూకుడుగా వెళ్లిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ.. డీలిమిటేషన్ విషయంలోనూ అలాగే వ్యవహరించే అవకాశముంది. ఎన్డీఏ, ఇండియా ఏ కూటమిలో ఉన్నా.. సౌత్ స్టేట్స్ కలిసికట్టుగా పోరాడకపోతే... దక్షిణాది రాష్ట్రాలకు, అక్కడి ప్రజలకు తీరని నష్టం జరిగే ప్రమాదముంది. 2011 లేదా 2025లో చేపడుతారని భావిస్తున్న జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన జరిగితే ఎంపీ స్థానాల సంఖ్య 800 నుంచి 1000 వరకు పెరగొచ్చు. అయితే ఈ ప్రక్రియలో ఉత్తరాది రాష్ట్రాలు ఎంతో లాభపడుతుండగా, దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదమున్నది. దీంతో భవిష్యత్తులో దక్షిణాది గళానికి విలువలేకుండాపోతుంది.**



**సీట్ల సంఖ్య ఇలా..**
1951-52లో దేశ జనాభా 36 కోట్లు. అప్పుడు లోక్ సభ సీట్లు 489. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగిన 1971లో దేశ జనాభా 54 కోట్లు. అప్పుడు సీట్ల సంఖ్యను 545కు పెంచారు. 1976లో కుటుంబ నియంత్రణ కార్యక్రమం జోరుగా సాగుతున్నది. తాము జనాభాను నియంత్రిస్తే లోక్ సభ స్థానాల సంఖ్య తగ్గే ప్రమాదముందని అప్పట్లోనే దక్షిణాది రాష్ట్రాలు అనుమానం వ్యక్తం చేశాయి. దీంతో 1976లో ఎమర్జెన్సీ సమయంలో లోక్ సభ సీట్ల సంఖ్యకు మరో 25 ఏళ్లపాటు 1971 జనాభా లెక్కలనే పరిగణనలోకి తీసుకోవాలని 42వ రాజ్యాంగ సవరణచేశారు. 2001లో నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉన్నా.. అప్పట్లో ప్రధానిగా ఉన్నా వాజ్ పేయి 84వ రాజ్యాంగ సవరణ చేశారు. లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచకుండా పునర్ వ్యవస్థీకరణ చేశారు. కొన్ని జనరల్ స్థానాలను ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించి.. వారి ప్రాతినిధ్యం పెంచారు. లోక్ సభ సీట్ల సంఖ్య పెంపు అంశాన్ని 2026కి వాయిదా వేశారు. దీంతో మూడో సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ 2026లో ఎలాగైనా నియోజకవర్గాలను పునర్విభజించాలని భావిస్తున్నది. ప్రస్తుతం 2011 సెన్సెస్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. కరోనా కారణంగా 2021 జనగణనను వాయిదా వేశారు. కేంద్ర ప్రభుత్వం 2025లో జనగణన చేస్తుందనే ప్రచారం సైతం జరుగుతున్నది. జనగణనకు ఇంకా ఏడాది సమయం ఉన్నందున, 2021లో చేపట్టాల్సిన జనగణనను పూర్తి చేసి నియోజకవర్గాలను పునర్విభజిస్తారా? లేదా 2011 డేటాను పరిగణనలోకి తీసుకొని పునర్విభజన చేస్తారా అనేది కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉన్నది.

ఉత్తరాది రాష్ట్రాలు లాభపడేది ఇలా.. ఉత్తర్‌ప్రదేశ్‌లో ప్రస్తుతం సీట్ల సంఖ్య 80. పునర్విభజనతో ఆ రాష్ట్రంలో సీట్ల సంఖ్య 160కి పైగా పెరిగే అవకాశముంది. అంటే సీట్ల సంఖ్య దాదాపు రెట్టింపు అవుతుంది. ఆ రాష్ట్ర ప్రాతినిధ్యం 14.7% నుంచి 16 శాతానికి పెరుగుతుంది. రాజస్థాన్ లో ప్రస్తుతం 25 ఎంపీ సీట్లు ఉండగా, అవి కూడా 52కి పెరుగుతాయని అంచనా. ఇక్కడ కూడా సీట్లు రెట్టింపు అవుతున్నాయి. అలాగే బిహార్, ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు కూడా గణనీయస్థాయిలో పెరిగే అవకాశాలున్నాయి.

**దక్షిణాది నష్టపోయేది ఇలా..**
1952లో పార్లమెంట్ స్థానాల సంఖ్య 489 కాగా, ఇందులో దక్షిణాది వాటా 25.35 శాతం. 1967లో సీట్ల సంఖ్య 522కి కాగా, దక్షిణాది వాదా 24.13 శాతానికి పడిపోయింది. 1977లో సీట్ల సంఖ్య 545 కు చేరగా, దక్షిణాది సీట్ల వాటా 23.85 శాతానికి పడిపోయింది. అయితే ప్రస్తుతం డీలిమిటేషన్ తో తెలంగాణ లోక్ సభ సీట్ల సంఖ్య 17 నుంచి 39కి పెరిగే అవకాశముంది. అంటే పెరుగుదల 48 శాతం మాత్రమే. దీని ద్వారా పార్లమెంటులో తెలంగాణ ప్రాతినిధ్యం 3.1 శాతం నుంచి 3.3 శాతానికి చేరుకుంటుంది. అదే ఆంధ్రప్రదేశ్ ను తీసుకుంటే సీట్ల సంఖ్య 25 నుంచి 52కు పెరుగుతుండగా, ఏపీ వాటా మాత్రం 4.6 శాతం నుంచి 4.3 శాతానికి పడిపోతుంది. తమిళనాడులో 28 శాతం సీట్లు పెరుగనుండగా.. కేరళలో కేవలం ఒక్క శాతం మాత్రమే సీట్లు పెరిగే అవకాశం ఉంది. ఇలా అయితే పార్లమెంటులో తమిళనాడు ప్రాతినిధ్యం 7.2 శాతం నుంచి 6.4 శాతానికి, కేరళ ప్రాతినిధ్యం 3.7 శాతం నుంచి 2.9 శాతానికి పడిపోతుంది.

**ఆందోళనకు కారణాలేమిటి?**
జనాభా ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాదిలోని నాలుగైదు రాష్ట్రాల్లో సత్తా చాటగలిగిన పార్టీలు దేశంలో అధికారంలోకి వచ్చే అవకాశాలు ఎక్కువ. దీంతో దక్షిణాది రాష్ట్రాలు తమ హక్కులు కోల్పోయే ప్రమాదముంది. ఇప్పటికే జాతీయ భాష అంటూ హిందీని నెత్తిన రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా నిధుల విషయంలోనూ మొదటి నుంచీ అన్యాయం జరుగుతున్నది. పార్లమెంటులో దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గితే కేంద్రం నుంచి న్యాయం జరిగే అవకాశాలు చాలా తక్కువ.

**పోరాడితేనే..**
డీలిమిటేషన్ తో జరిగే నష్టంపై ఆందోళనలతో దక్షిణాదికి చెందిన మెజార్టీ పార్టీలు ఏకమై జేఏసీగా ఏర్పడి పోరాటానికి సిద్ధమయ్యాయి. ఇప్పటికే తమిళనాడులో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించి నిర్వహించారు. తెలంగాణ, కేరళ, పంజాబ్ ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, పినరయి విజయన్, భగవంత్ మాన్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీ.కె. శివకుమార్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇందులో పాల్గొన్నారు. ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ సైతం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ మీటింగుకు హాజరయ్యారు. ఇక్కడ పలు తీర్మానాలను ఆమోదించి కేంద్రం ముందు ఉంచారు. ఇందులో ముఖ్యమైనది పార్లమెంట్ నియోజకవర్గాల సంఖ్యను మరో 25 ఏళ్లు మార్చకూడదు. అనంతరం డీ లిమిటేషన్ ను వ్యతిరేకిస్తూ తెలంగాణ అసెంబ్లీ సైతం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. జేఏసీ రెండో సమావేశాన్ని తెలంగాణలో నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారు. అయితే పార్లమెంట్ లో వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలిపిన ఏపీకి చెందిన తెలుగుదేశం, జన సేనతోపాటు అనుకూలంగానో, వ్యతిరేకంగానో ఎలా ఓటు వేశారో తెలియని గందరగోళంలో ఉన్న జగన్ పార్టీ సైతం ఈ జేఏసీలో యాక్టివ్ గా కనిపించడం లేదు. సీట్ల వాటాలో దక్షిణాదికి నష్టం జరిగితే అందులో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంటుందని ఆ రాష్ట్ర రాజకీయ పార్టీల నాయకులు గుర్తించాలి. లేకపోతే ఆయా పార్టీల అధినేతలు ప్రజల ముందు ముద్దాయిగా నిలబడాల్సి ఉంటుంది.

-ఫిరోజ్ ఖాన్,
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్,
9640466464

# అంతరించే జంతు జాతులను కాపాడే నెలవులు 'జూ'లు !

(08 ఏప్రిల్ "జాతీయ జూ ప్రేమికుల దినోత్సవం" సందర్భంగా)

సాధారణ జంతువులతో పాటు అరుదైన, అంతరించే స్థితిలో ఉన్న జంతువులను సహితం పరిచయం చేసే కేంద్రాలను జంతు ప్రదర్శనశాల 'జూ' లేదా 'జులాజికల్ గార్డెన్' అని పిలుస్తున్నాం. మనం చూడడానికి వీలు కాని అటవీ జంతువులను మన కళ్ల ముందుకు చేర్చే గురుతర బాధ్యతలను 'జూ'లు తీసుకుంటున్నాయి. అంతరించే జంతుజాతులను సంతానోత్పత్తి ద్వారా కాపాడడం, ప్రజలకు జంతువుల జీవ వ్యవస్థలను పరిచయం చేయడం, జీవ వైవిధ్య ప్రాధాన్యాన్ని వివరించడం, జంతువుల పరిరక్షణ ప్రాధాన్యాన్ని అవగాహన పర్చడం, జంతు విజ్ఞానాన్ని పొందడం, వినోదాలను పంచే కేంద్రాలుగా 'జూ'లు సేవలు అందించడం, పిల్లలు పెద్దలకు వివిధ రకాల జంతువులు వీనుల విందులు వడ్డించడం జరుగుతున్నది. ప్రతి ఏట మిలియన్ల ప్రజలు/ పిల్లలు జంతుప్రదర్శనశాలలను సందర్శించడం కొనసాగుతున్నది.



**ప్రపంచవ్యాప్తంగా జంతు ప్రదర్శనశాలలు:**
ప్రపంచవ్యాప్తంగా 10,000 లకు పైగా జంతుప్రదర్శనశాలలు ఉండగా, అత్యధికంగా అమెరికాలో 350, జర్మనీలో 316, యూకెలో 118, ఆస్ట్రేలియాలో 104, జపాన్‌లో 96, బ్రెజిల్‌లో 80, భారత్‌లో 66 గుర్తింపు పొందిన 'జూ'లు ఉన్నాయి. భారత కేంద్ర జూ అథారిటీ గుర్తించిన 347 'జూ'లు ఉండగా, అందులో 164 మాత్రమే అధికారికంగా పేరును పొందాయి. భారత్‌ని కర్నాటకలో 14, పశ్చిమ బెంగాల్‌లో 13, మహారాష్ట్రలో 12, తమిళనాడులో 10, గుజరాత్‌లో 10 'జూ'లు ఉన్నాయి. తెలంగాణలో 07 (బసంత్‌నగర్, శామీర్‌పేట, వరంగల్, కరీంనగర్, కిన్నెరసాని, హైదరాబాదు, పిల్లలమర్రి) 'జూ'లు ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో 05 (చిత్తూర్, కండలేరు, వైజాగ్, అనంతపూర్, తిరుపతి) మాత్రమే ఉన్నాయి.

**'జూ'ల గత చరిత్ర :** 1752లో వియన్నాలో జంతు ప్రదర్శనశాలల చరిత్ర ప్రారంభమైనది. ప్రజల సందర్శనకా అనుమతించిన తొలి 'జూ'గా 1793లో ప్యారిస్‌లో, శాస్త్రీయ పరిశోధనలకు ఉద్దేశించిన 'జూ'గా 1828లో లండన్‌లో జంతు ప్రదర్శనశాల ప్రారంభమైంది. తొలి అమెరికా 'జూ'ను 1974లో ఫిలడెల్ఫియాలో ప్రారంభించారు. 1962లో ఏర్పడిన ప్రపంచ జూ మరియు అక్వేరియం అసోసియేషన్ చొరవతో 'జూ'ల సంస్కృతి మొదలయ్యింది. వివిధ రకాల 'జూ'లలో సఫారీ పార్కులు, ఆనిమల్ థీమ్ పార్కులు, ఎవియరీస్, బట్టర్‌ఫ్లై జూలు, రెప్టైల్ జూలు, వైల్డ్‌లైఫ్ సాంచరీస్, సహజ నిల్వలు లేదా రిజర్వ్‌లు ఉన్నాయి. అరిగ్నర్ అన్నా జూను తొలి భారత జంతుప్రదర్శనశాల, చెన్నైని 1855లో గుర్తించారు. తెలుగు రాష్ట్రాల్లో నెహ్రూ జూ పార్క్-హైదరాబాదు, ఇందిర గాంధీ జూ పార్క్ విశాఖపట్నం, కాకతీయ జూ పార్క్ వరంగల్, శ్రీ వెంకటేశ్వర జూ పార్క్ తిరుపతి లాంటివని కొన్ని ప్రధాన 'జూ'లోగా పేరొందాయి.

**జాతీయ జూ ప్రేమికుల దినం-2025:**
వివిధ అరుదైన జంతువులను ప్రజల సందర్శనార్థం మన ముందుకు చేర్చిన జంతుప్రదర్శనశాలలను ప్రస్తుతిస్తూ 2002 నుంచి ప్రతి ఏట 08 ఏప్రిల్‌న "జాతీయ జంతుప్రదర్శనశాల ప్రేమికుల దినం" లేదా "నేషనల్ జూ లవర్స్ డే"ను పాటించుట ఆన వాయితీగా మారింది. జంతు ప్రేమికులు బాధ్యతగా చిన్న/పెద్ద జంతు సంరక్షణలు బాగస్వామ్యం అవుతున్నారు. కొన్ని శతాబ్దాలుగా జంతుప్రదర్శన శాలలు మానవాళి మనుగడకు ప్రాశ్నార్థకం చేసాయి. అంతరించే దశలో అరుదైన జాతులుగా ఉన్న అమాయక అందమైన జంతువులు మనిషితో ముఖాముఖి నిలవడం అద్భుత అనుభ వంగా నిలుస్తున్నది. మనందరం మన సమీపాన ఉన్న 'జూ'లను స్నేహితులు, బంధువులతో కలిసి సందర్శించి మధుర జ్ఞాపకాలను మన హృదయంలో పదిల పరుచుకుందాం. 'జూ'లకు విరాళాలు అందించడం, పిల్లలను జూలకు తీసుకు వెళ్లడం, ఎన్నడూ చూడని, నేటి వరకు తెలియని జంతువులను చూసి మానసిక ఉల్లాస అపూర్వ అనుభవం పొందుదాం.


-డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# స్వతంత్ర భావుకుడు శంకరంబాడి

**ఏప్రిల్ 8..శంకరంబాడి సుందరాచారి వర్ధంతి**
శంకరంబాడి సుందరాచారి (ఆగష్టు 10, 1914 - ఏప్రిల్ 8, 1977) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీతమైన మా తెలుగు తల్లికి మల్లె పూదండ రచయిత. శంకరంబాడి సుందరాచారిని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయము ప్రసన్న కవి అని గౌరవించింది. ఆయనను సుందరకవి, భావకవి అనీ, అహంభావకవి అనీ కూడా అనేవారు. సుందరాచారి, 1914 ఆగష్టు 10 న తిరుపతిలో జన్మించాడు. అతని మాతృభాష తమిళం. మదనపల్లెలో బిసెంట్ థియొసాఫికల్ కళాశాలలో ఇంటర్మీడియట్ వరకు చదివాడు. చిన్నతనం నుండే ఆయన స్వతంత్ర భావాలు కలిగి ఉండేవాడు. సనాతన సంప్రదాయాలను వ్యతిరేకించే వాడు.కన్న తండ్రి మందలిస్తే, కోపం తెచ్చుకుని, పంతానికి పోయి, ఇంటి నుండి బయటికి వెళ్ళి పోయాడు.భుక్తి కొరకు ఎన్నో పనులు చేసాడు. తిరుపతిలో హోటలు సర్వరుగా పనిచేసాడు. రైల్వే స్టేషనులో కూలీగా కూడా పనిచేసాడు. ఆంధ్ర పత్రికలో అచ్చుదోషాలు దిద్దేవాడిగా, ఉపాధ్యాయుడిగా, పాఠశాల పర్యవేక్షకుడిగా ఎన్నో వైవిధ్య భరితమైన పనులు చేసాడాయన.అమితమైన ఆత్మవిశ్వాసం ఆయన సొంతం. ఒకసారి ఏదైనా పని వెతుక్కుందామని మద్రాసు వెళ్ళాడు. ఆంధ్ర పత్రిక ఆఫీసుకు వెళ్ళి పని కావాలని అడిగాడు. దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వర రావు పంతులు "నీకు తెలుగు వచ్చా" అని అడిగాడు. దానికి సమాధానంగా "మీకు తెలుగు రాదా" అని అడిగాడు. నివ్వెర పోయిన పంతులుతో నేనిప్పటి వరకు తెలుగు లోనే కదా మాట్లాడాను, అందుకే మీ ప్రశ్నకు సమాధానం ఎలా ఇవ్వాలో తెలియ లేదు అని అన్నాడు. ఆంధ్ర పత్రికలో ఉద్యోగం చేస్తుండగా, ఒక ప్రముఖునిపై పద్యం వ్రాయవలసి వచ్చింది. నేను వ్యక్తులపై పద్యాలు వ్రాయను అని భీష్మించుకుని, దాని కోసం ఆ ఉద్యోగాన్ని కూడా వదులుకున్నాడు సుందరాచారి. తరువాత విద్యాశాఖలో పాఠశాల పర్యవేక్షకుడిగా పనిచేసాడు. నందనూరులో ఉండగా ఒకసారి పాఠశాల సంచాలకుడు వచ్చాడు. ఆ సంచాలకుడు సుందరాచారిని బంట్రోతుగాను, బంట్రోతును సుందరాచారిగాను పొరబడ్డాడు. దానికి కోపగించి, సుందరాచారి ఆ ఉద్యోగానికి తక్షణమే రాజీనామా చేసాడు.ప్రేమించి పెళ్ళి చేసుకున్న భార్య వేదమ్మాళ్ మనో వ్యాధిగ్రస్తురాలైన కారణంగా ఆయన వేదన చెంది, జీవిత చరమాంకంలో ఒక రకమైన నిర్లిప్త జీవితం గడిపాడు. తాగుడుకు అలవాటు పడ్డాడు. సుందరాచారి 1977 ఏప్రిల్ 8 న తిరుపతి, గంగుండ్ర మండపం వీధిలో నివాస ముంటున్న ఇంట్లో మరణించాడు. 2004లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తిరుపతి పట్టణం తిరుచానూరు రోడ్డులోని అన్నపూర్ణేశ్వరి సర్కిల్‌లో సుందరాచారి జ్ఞాపకార్థం, ఆయన కాంస్య విగ్రహాన్ని నెలకొల్పింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆయన పట్ల కృతజ్ఞతాసూచకంగా విగ్రహం దగ్గర ధ్వనివర్ధకం ద్వారా నిరంతరం మా తెలుగు తల్లికీ పాట నిరంతరంగా ధ్వనించే ఏర్పాటు చేసింది.మహాత్మా గాంధీ హత్య జరిగినపుడు ఆవేదన చెంది, బలిదానం అనే కావ్యం వ్రాసాడు. ఆ పద్యాలను పాఠశాలలో పిల్లలకు ఆయనే చదివి వినిపించాడట. సుందర రామాయణం అనే పేరుతో రామాయణం రచించాడు. అలాగే సుందర భారతం కూడా వ్రాసాడు. తిరుపతి వేంకటేశ్వర స్వామి పేరు మకుటంగా శ్రీనివాస శతకం రచించాడు. ఇవే కాక జపమాల, బుద్ధగీతి అనే పేరుతో బుద్ధ చరిత్ర కూడా రాసాడు.రవీంద్రుని గీతాంజలిని అనువదించాడు. మూలంలోని భావాన్ని మాత్రమే తీసుకుని, భావం చెడకుండా, తెలుగు నుడికారం పోకుండా చేసిన ఆ స్వతంత్ర అనువాదం బహు ప్రశంసలు పొందింది. ఏకలవ్యుడు అనే ఖండకావ్యం, కెరటాలు అనే గ్రంథం కూడా రచించాడు. సుందర సుధా బిందువులు అనే పేరుతో భావ గీతాలు వ్రాసాడు. జానపద గీతాలు వ్రాసాడు, స్థల పురాణ రచనలు చేసాడు. ఇవే కాక అపవాదు, పేదకవి, నాస్వామి, నేటి కవిత్వము, బలిదానము, కార్వేటి నగరరాజ నీరాజనము మొదలైనవి వీరి ఇతర రచనలు. మహాత్మాగాంధీ, బిల్హణీయం, దీనబంధు అనే సినిమాలకు పాటలు కూడా వ్రాసాడు. దీనబంధు సినిమాలో నటించాడు కూడా. సుందరాచారి "మా తెలుగు తల్లికి" గీతాన్ని 1942లో దీనబంధు సినిమా కోసం రచించాడు. కానీ ఆ చిత్ర నిర్మాతకు యుగళ గీతంగా వాడడానికి నచ్చక పోవటం వల్ల ఆ సినిమాలో చేర్చలేదు. టంగుటూరి సూర్యకుమారి గ్రామఫోన్ రికార్డు కోసం ఆ పాటను మధురంగా పాడిన తరువాతనే ఆ గీతానికి గుర్తింపు లభించింది.ఒకసారి ఢిల్లీ వెళ్ళి అక్కడ నెహ్రూను కలిసాడు. తాను రచించిన బుద్ధ చరిత్ర లోని ఒక పద్యాన్ని ఇంగ్లీషులోకి అనువదించి ఆయనకు వినిపించాడు. నెహ్రూ ముగ్ధుడై ఆయనను మెచ్చుకుని 500 రూపాయలు బహూకరించాడు.సుందరాచారి గురించి పలువురి అభిప్రాయాలు ఇలా ఉన్నాయి... శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి ... మృదువైన పదములు, మధురమైన శైలి, మంచి కల్పన కలిగి వీరి కవిత్వము ఆనందము నాపాదించకలిగి ఉంది.కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ... తెలుగు పలుకు, కవితాశక్తి, సౌకుమార్యము, ఈమూడు గుణములు మూటకట్టి వీరు పొత్తములను రచించు చున్నట్లున్నది. ఈ యుగములో వీరిదొక ప్రత్యేక వాఙ్మయముగా ఏర్పాటు కాబోవు చున్నట్లున్నది. వీరిశైలి సంస్కృత సమాసముల నుండియు, మారుమూల పదముల నుండియు విడివడి సరళమైనది.గడియారం వేంకటశేష శాస్త్రి ...ఈతని శైలి మిక్కిలి సరళమైనది. భాష సుగమనమైనది. ధార సహజమైనది. పోకడలు, ఎత్తుగడలు, అలంకారములు చమత్కారములు, మున్నగు ప్రసాధనము లన్నియు సుమచిత సన్నివేశములే భావ శ్రుతిలో మేళవించినవి.శ్రీరాయప్రోలు సుబ్బారావు... సుందరాచారి గారి సూక్తి ఎంత తేటగా సూటిగా వినబడుతుందో అంత స్ఫురితంగా సుదూరంగా ధ్వనిస్తుంది. ఇది ఈ కవి రచనలలోని అనన్య విశిష్టత.శ్రీమాన్ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ...తేటగీతుల తెలుగు తీదీపిరుచుల యూట....కొంకుల కొసరుల కాటుపడక సారతరమిది సుందరాచారి కవిత.శంకరంబాడి సుందరాచారి గొప్ప కవి. పద్య కవిత్వం ఆయనకు ప్రీతిపాత్రమైన కవితా ప్రక్రియ. పద్యాలలోనూ తేటగీతి ఆయన ఎంతో ఇష్టపడ్డ ఛందస్సు. తేటగీతిలో ఎన్నో పద్యాలు వ్రాసాడు. "నా పేరు కూడా (శంకరంబాడి సుందరాచారి) తేటగీతిలో ఇమిడింది, అందుకనే నాకది బాగా ఇష్టం" అనేవాడు ఆయన. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గీతమైన తేటగీతులలోనే రాసిన మా తెలుగు తల్లికి.. ఆయన రచనలలో మణిపూస వంటిది. రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని రమ్యంగా వర్ణించిన నాలుగు పద్యాలు అవి. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మా తెలుగు తల్లికి మల్లె పూదండ గీతాన్ని రాష్ట్ర గీతంగా గుర్తించి గౌరవించింది.

-రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# బొడ్ల సంచి - చెక్కుడు సంచి




అవ్వ నడుముకు అలంకరణ
సంపద దాచే ఖజానా
సింగిడి రంగులతో ఉండేది
అవ్వ బువ్వ చేతి దిక్కుండేది
మాలచ్చవ్వ చెక్కుడు సంచి
నేటితరం మరిచిన బొడ్ల సంచి
చెమటోడ్చి కష్టం చేసి
చీర కొంగుకు ముడివేసి
పైసా పైసా జమ చేసి
బొడ్లె సంచిల దాచిన ధనం
మా భవిష్యత్తు మూలధనం
నా ఎరుకల నాకదే గల్లగురిగి
చిల్లర ఖర్చుల అల్మరా
నశం పొగాకు జర్దా తంబాకు
వక్క సున్నం కాసు తమలపాకు
అన్ని దాచుకునే పేటిక
ఓరకు పెట్టుకునే వాటిక
కించిత్ కష్టం రాకుండా
అవసరాలు తీర్చిన కామధేను
దీలె పండుక్కు పటాకలు
దస్ర పండుక్కు బట్టలు
కానుకలు కొనిచ్చిన
తల్లి బంగారం
కరువు రానీయని భాండాగారం
మాలచ్చవ్వ చెక్కుడు సంచి
అందరు మెచ్చే బొడ్ల సంచి
గుమ్మి నిండిననాడు
బర్రె ఈనిన నాడు
పాలు అమ్మిన నాడు
బొడ్ల సంచి నిండుగ ఉన్ననాడు
ఏదో తెలవని సంతోషం
ఎక్కడ దొరకని ఆనందం
ఏకాణా దోవాణా మొదలు
పైసల కట్టలు చూసిన తరం
సుట్టాలను సాగదోలంగ
ఒక్క పైసిచ్చినా ఎంతో సంబురం
అవ్వచెయ్యి ముడతలయ్యింది
బొడ్ల సంచి మోటుగయ్యింది
ఆసరా కోసం ఎదురు చూస్తూ
గుడ్డి దీపం పెట్టడానికి
కంట్రోలు బియ్యం తేవడానికి
నానా తంటాలు పడుతుంటే
అవ్వ బొడ్ల సంచి యాదికచ్చింది.

-బొల్లం బాలకృష్ణ
కరీంనగర్
9989735216

# మంగళగిరి ప్రజా సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటాం

• మన ఇల్లు.. మన లోకేష్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి లోకేష్



**అమరావతి, ఏప్రిల్7(నినాదం న్యూస్):** మంగళగిరి ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని మంత్రి లోకేష్‌కుమార్ అన్నారు. నారా లోకేష్ సోమవారం మంగళగిరి నియోజకవర్గంలో మూడో రోజు 'మన ఇల్లు... మన లోకేష్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన కొలనుకొండ, ఉండవల్లి, ఇప్పటం గ్రామాలతో పాటు మంగళగిరి పద్మశాలి బజారుకు చెందిన మొత్తం 624 లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను మంత్రి నారా లోకేష్ అందజేస్తున్నారు. ఈ సంద్భంగా మంత్రి మాట్లాడుతూ.. కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని చంద్రబాబుతో చేసిన ఛాలెంజ్ నిలబెట్టుకున్నానని అన్నారు. మంగళగిరి చేనేత సోదరులకు హ్యాండ్లూమ్ క్లస్టర్, స్వర్ణకారుల కోసం జేమ్స్ అండ్ జ్యువలరీ పార్క్ వస్తుందని, సులభంగా అయ్యే పట్టాలు ఈ ఏడాది ఇచ్చేస్తానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. పడుతుందని, అటవీ, ట్యాంక్ బండ్ ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వడం చాలా కష్ట సాధ్యమని, అయినా మూడు సంవత్సరాల్లోపు ఇస్తామని , మొత్తం 7వేల మంది దరఖాస్తు చేసుకుంటే.. అందులో 4,000 మంది ఒక మంగళగిరి నియోజకవర్గంలో ఉన్నారన్నారు. ఈ పట్టాన్ని రిజిస్టర్ చేసుకునే అవకాశం కూడా ఉందని రెండేళ్ల తర్వాత అమ్ముకునే హక్కు ఎన్డీయే ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మంగళగిరి నియోజవర్గాన్ని అభివృద్ధిలోకి తీసుకువెళతానని, ప్రజలు తనప ఉంచిన బాధ్యతను కచ్చితంగా నెరవేరుస్తానన్నారు. స్వచ్ఛందంగా సేవ చేసేందుకే కుటమి ప్రభుత్వం మీ ముందుకు వచ్చిందని, వెయ్యి కోట్ల రూపాయల ఆస్తిని ఒక రూపాయి అవినీతి లేకుండా ప్రజలకు ఇస్తున్నామని, మీకు ఏ సమస్య ఉన్న తమ ఇంటి తలుపు తట్టండి .. 24 గంటలు అందుబాటులో ఉంటానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. కాగా బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.1,000 కోట్ల విలువైన ఆస్తులపై పేదలకు శాశ్వత హక్కును కల్పిస్తూ నివేశన పట్టాలను పంపిణీ చేస్తున్నామని మంత్రి లోకేష్ అన్నారు. 'మన ఇల్లు- మన లోకేశ్' నినాదంతో పేదలకు పట్టాభిషేకం కార్యక్రమాన్ని మంగళగిరి డాన్ బోస్కో ఉన్నత పాఠశాల వద్ద మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలిరోజు షెడ్యూల్‌లో భాగంగా మొత్తం 546 మందికి నివేశన పట్టాలను లోకేశ్ తన స్వహస్తాలతో పంపిణీ చేశారు. వారందరికీ నూతన వస్త్రాలను అందజేసి లబ్ధిదారుల కుటుంబాలతో కలసి ఫొటోలను దిగారు. ప్రారంభ సభలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... మంగళగిరిలో పోటీచేయాలని 2019లో తీసుకున్న నిర్ణయం, తదనంతర పరిణామాలు, 2024లో అత్యధిక మెజార్టీతో గెలుపొందడం వంటి విషయాలను భావోద్వేగంతో వివరించారు. మంగళగిరి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తానని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం తొలి విడతగా 3,000 మందికిపైగా పట్టాలను పంపిణీ చేస్తున్నా. దేవదాయ శాఖ, రైల్వే భూముల విషయంలో కొంత సమయం పట్టే అవకాశం వుంది. వాగు భూములు, అటవీ భూముల్లో నివశిస్తున్న వారికి పట్టాలను ఇప్పించడం చాలా కష్టమైన పని. అయినా నేను చేసి తీరుతా. అందుకు మూడేళ్లు పట్టవచ్చు. మొదటి విడత ఇస్తున్న పట్టాల విలువను బహిరంగ మార్కెట్‌తో పోల్చి చూస్తే రూ.1,000 కోట్ల వరకు వుంటుందని లోకేష్ చెప్పారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి 13న శంకుస్థాపన చేస్తామన్నారు. భూగర్భ డ్రైనేజి, గ్యాస్, పైప్ లైన్లు... చివరకు భూగర్భ విద్యుత్ లైన్ల పనులు కూడా మంగళగిరిలో వచ్చే రెండు నెలల్లో ప్రారంభిస్తామని లోకేష్ వివరించారు.

## పోలీసుల విచారణకు హాజరైన ప్రభావతి



**అమరావతి, ఏప్రిల్7(నినాదం న్యూస్):** గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ ప్రభావతి పోలీసుల విచారణకు హాజరయ్యారు. సోమవారం ఉదయం విచారణ నిమిత్తం ప్రభావతి ఒంగోలు ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. అయితే మధ్యాహ్నం విచారణకు హాజరుకావాలని ఎస్పీ దామోదర్ చెప్పారు. దీంతో ఎస్పీ కార్యాలయం నుంచి ప్రభావతి తిరిగి వెళ్లిపోయారు. ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజుపై కస్టోడియల్ టార్చర్ కేసులో డాక్టర్ ప్రభావతి ఐదవ నిందితురాలిగా ఉన్నారు. ఈకేసులో రెండు రోజుల పాటు ప్రభావతిని విచారించేందుకు ఎస్పీ దామోదర్ ముందస్తుగా ఆమెకు నోటీసులు ఇచ్చారు. నోటీసులు అందుకున్న ప్రభావతి ఈరోజు ఉదయం 10 గంటలకు విచారణకు వచ్చారు. కానీ ఎస్పీ కార్యాలయంలో మీ కోసం కార్యక్రమంతో పాటు డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ ఉండటంతో ఎస్పీ బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 1:30 గంటకు హాజరుకావాలని ప్రభావతికి పోలీసులు తెలిపారు. దీంతో వెళ్లిపోయిన ప్రభావతి తిరిగి 1:30 గంటలకు విచారణకు రానున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి నరసాపురం ఎంపీగా ఉన్న రఘురామ కృష్ణం రాజుపై కస్టోడియల్ టార్చర్ జరిగినప్పటికీ మెడికల్ రిపోర్డులు మార్చి కోర్టుకు నివేదించారంటూ ప్రభావతిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణలపై ఫిబ్రవరి 7న మొదటి సారి ప్రభావతి విచారణకు హాజరైనప్పటికీ దాటవేత ధోరణలోనే సమాధానం ఇచ్చారు. ఎస్పీ దామోదర్ అడిగిన ప్రతీ ప్రశ్నకు తెలియదు, గుర్తులేదు అంటూ సమాధానం ఇచ్చారు. దీంతో మరోసారి ప్రభావతిని విచారించేందుకు నోటీసులు ఇచ్చారు పోలీసులు. నేడు, రేపు విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఈరోజు ఉదయమే ప్రభావతి విచారణకు వచ్చారు. అయితే ఎస్పీ బిజీ షెడ్యూల్ ఉండటంతో మధ్యాహ్నం విచారణకు హాజరు అవ్వాలని చెప్పడంతో ప్రభావతి తిరిగి వెళ్లిపోయారు.


## రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి

• సంతాపం తెలిపిన సీఎం చంద్రబాబు

**అమరావతి, ఏప్రిల్7(నినాదం న్యూస్):** రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి చెందిన సంఘటన సోమవారం చిత్తూరు రహదారి సంబేపల్లె మండలం, ఎర్రగుంట్ల వద్ద చోటుచేసుకుంది. హెచ్ఎన్ఎస్ఎస్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి వాహనం పీలేరు నుంచి రాయచోటి కలెక్టరేట్‌కు రెండుకార్లు ఢీకొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో రమాదేవి మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయలయ్యాయి. ఈ ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ రమాదేవి ప్రయాణిస్తున్న కారు నుజ్జు నుజ్జు కావడంతో ఆమె కారులో ఇరుక్కున్నారు. అక్కడున్న స్థానికులు పరుపరుగున వచ్చి రమాదేవిని వెలికితీశారు. తీవ్రంగా గాయపడిన ఆమెను రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా రమాదేవి మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. క్షతగాత్రులు రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటన ప్రదేశానికి చేరుకున్న పోలీసులు రమాదేవి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి.. ఆమె కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రమాదేవి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

## ఏపీ ప్రభుత్వం సమాచారం దాచి పెడుతోంది..

• గోదావరి నదీ యాజమాన్య బోర్డులో కీలకచర్చలు



**అమరావతి, ఏప్రిల్7(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన గోదావరి – బనకచర్ల ప్రాజెక్టు సమాచారం, వివరాలు దాచి పెడుతోందని తెలంగాణ నీటిపారుదల అధికారులు ఆరోపించారు. గోదావరి –బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై తెలంగాణ రాష్ట్రం వ్యక్తం చేసిన అభ్యంతరాలపై గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ)లో కీలక సమావేశం జరిగింది. సోమవారం జీఆర్ఎంబీ చైర్మన్ ఏకే ప్రధాన్ అధ్యక్షతన హైదారబాద్‌లోని జలసౌధలో బోర్డు 17 వ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ నీటి పారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్, ఏపీ జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు. జీఆర్ఎంబీకి కేంద్రం నుంచి లేఖ వచ్చి 5 నెలలవుతుందని, అయిన సమాచారం ఇవ్వలేదని తెలంగాణ అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా ప్రాజెక్టు చేపడుతున్నారని మరోసారి తెలంగాణ అధికారులు అభ్యంతరం వ్యక్త చేశారు. ప్రాజెక్టు పూర్తి వివరాలు, దీనివల్ల తెలంగాణపై ప్రభావం లాంటి తదితర అంశాల వివరాలు ఏపీ సర్కార్ అందించాలని అధికారులు బోర్డును కోరారు. దీనిపై స్పందించిన ఏపీ అధికారులు బనకచర్ల ప్రాజెక్టుకు ఇంకా డీపీఆర్ తయారు చేయలేదని వివరణ ఇచ్చారు. మరోవైపు రాష్ట్రాలను అనుమతి తీసుకోకుండానే బోర్డు సమావేశాలు నిర్వహిస్తున్నారని తెలంగాణ అధికారులు ఆరోపించారు.


## జగన్ హెలికాప్టర్ వెనక్కి పంపిస్తాం

• పరిటాల సునీత హెచ్చరికలు



**అనంతపురం, ఏప్రిల్7 (నినాదం న్యూస్):** జగన్ అనంతపురం పర్యటనపై ఎమ్మెల్యే పరిటాల సునీత సంచలన వ్యాఖ్యలు చేశారు. హెలికాప్టర్ దిగకుండా జగన్ వెనక్కి పంపే శక్తి ఉందంటూ వార్నింగ్ ఇచ్చారు పరిటాల సునీత. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా పర్యటనకు వెళ్లనున్నారు. ఇటీవల హత్యకు గురైన వైసిపి పార్టీ కార్యకర్త కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు.. అనంతపురం జిల్లాకు వెళ్ళనున్నారు జగన్మోహన్ రెడ్డి. ఈ నెల 8వ తేదీన అంటే రేపు... పాపిరెడ్డి పల్లి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తారు జగన్. అయితే.. జగన్మోహన్ రెడ్డి పర్యటనపై స్థానిక లీడర్, ఎమ్మెల్యే పరిటాల సునీత కౌంటర్ ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డిని రాకుండా ఆపే దమ్ము, ధైర్యం రెండు కూడా ఉన్నాయని ఆమె వార్నింగ్ ఇచ్చారు. ఎక్కిన హెలికాప్టర్ ను దిగకుండా తిరిగి పంపే శక్తి కూడా ఉందని హెచ్చరించారు. మా కార్యకర్తలు, నాయకులు కూడా అదే కోరుకుంటున్నారని ఆమె చెప్పారు. కానీ మాకు సీఎం చంద్రబాబు ఇలాంటి సంస్కృతి నేర్పలేదని వెల్లడించారు. గతంలో పరిటాల రవి పులివెందులకు వెళ్లినప్పుడు మీరు అడ్డుకున్నారని గుర్తు చేశారు పరిటాల సునీత. వాహనాలు తనిఖీలు చేసి... మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఇచ్చారని చురకలంటించారు. ఒక చావును రాజకీయం చేయడానికి జగన్మోహన్ రెడ్డి వస్తున్నాడని ఆగ్రహించారు. ఇక్కడ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా బాధిత కుటుంబానికి సహాయం చేయాలని ఆమె కౌంటర్ ఇచ్చారు. ప్రకాష్ రెడ్డి చెప్పిన మాటలు విని జగన్ వస్తున్నాడని నిప్పులు చెరిగారు పరిటాల సునీత. బీసీలు అంటే అంత ప్రేమ ఉంటే... రాప్తాడు నియోజకవర్గానికి ఇన్చార్జిగా బీసీ నాయకున్ని నియామకం చేయాలని హితువు పలికారు.

## మాజీ డిప్యూటీ సీఎం తమ్మునికి 14 రోజుల రిమాండ్



**కడప, ఏప్రిల్7(నినాదం న్యూస్):** ఏపీ మాజీ డిప్యూటీ సీఎం తమ్మునికి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. వైసీపీ నేత, మాజీ డిప్యూటీ సీఎం అంజద్ భాషా సోదరుడు అహ్మద్ భాషాకు కడప కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. 2022లో కడపలో ఓ భూమి వివాదంలో జరిగిన గొడవలో తన అనుచరులతో కలిసి అహ్మద్ భాషా దాడి చేసినట్టు ముస్తాక్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. ఆదివారం అహ్మద్ భాషాను పోలీసులు ముంబైలో అరెస్ట్ చేసి రాష్ట్రానికి తీసుకు వచ్చారు. కాగా ఈ కేసులో అహ్మద్‌ను 8 గంటలపాటు విచారించిన పోలీసులు.. అనంతరం కడప కోర్టులో ప్రవేశపెట్టగా.. 14 రోజుల రిమాండ్ విధించింది న్యాయస్థానం. అహ్మద్ భాషాను పోలీసులు కడప సెంట్రల్ జైలుకు తరలించారు. కాగా ఇన్నాళ్ళు కువైట్ లో తలదాచుకున్న అహ్మద్.. రంజాన్ పండగకి కడప వచ్చాడు. మరోసారి కువైట్ పారిపోతుండగా.. ముంబై ఇమ్మిగ్రేషన్ అధికారులకు చిక్కాడు. కాగా మరో మూడు కేసులు అహ్మద్ పై నమోదయినట్టు పోలీసులు వెల్లడించారు.

# పులిబిడ్డ పులిబిడ్డే..

• షర్మిల సంచలన ట్వీట్



**విజయవాడ, ఏప్రిల్7 (నినాదం న్యూస్):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు, వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'YCPకి, ఆ పార్టీని మోసే సంస్థలకు ఇంకా పచ్చ కామెర్ల రోగం తగ్గినట్లు లేదు. కళ్ళకు కమ్మిన పసుపు బైర్లు తొలగినట్లు లేదు. ఇప్పటికీ అద్దంలో మోహం చూసుకున్నా చంద్రబాబు కనిపించడం చాలా బాధాకరం. ఏది చేసినా అర్థం, పరమార్థం టీడీపీ అనడం వారి వెర్రితనానికి నిదర్శనం. స్వయంశక్తితో ఎదుగుతుంటే, రాష్ట్రంలో కాంగ్రెస్ పుంజుకుంటుంటే, ప్రత్యామ్నాయ పార్టీగా ప్రజల్లో ముద్ర వేసుకుంటుంటే, చూసి ఓర్వలేక, అసత్యపు ఆరోపణలతో నిందలు వేయడం మీ చేతకానితనానికి నిదర్శనం. 11 సీట్లకే పరిమితం చేసి ప్రజలు చెప్పుతో కొట్టినట్లు తీర్పునిచ్చినా.. మీ నీచపు చేష్టలు మారలేదు. అసత్యాలు వల్లె వేయడం మానుకోలేదు. నిజాలు జీర్ణించుకోలేని మీరు.. ఇక ఈ జన్మకు మారరు అని రాష్ట్ర ప్రజలకు మరోసారి అర్థం అయ్యింది' అంటూ ఘాటుగా పేర్కొన్నారు. 'ఇంతకాలం ఎవరి సేవలో ఎవరు తరించారో అందరికీ తెలుసు. ఎవరికి ఎవరు దత్తపుత్రుడుగా ఉన్నారో తెలుసు. తండ్రి ఆశయాలకు తూట్లు పొడిచి, రాష్ట్ర ప్రయోజనాలను మోడీ కాళ్ళ దగ్గర తాకట్టు పెట్టి.. స్వలాభమే పరమావధిగా రాష్ట్రాన్ని దోచుకుతిన్నారు. ప్యాలెస్‌లు కట్టుకున్నారు. సొంత ఖజానాలు నింపుకున్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ అని తెచ్చి ప్రజల ఆస్తులు కాజేయాలని చూశారు. రుషికొండను కబ్జా చేయాలని చూశారు. మొత్తంగా మోడీ దోస్తులకు రాష్ట్రాన్ని దోచి పెట్టారు. కులమతాల మధ్య చిచ్చు పెట్టే ప్రతి అంశంలో మోడీకి మద్దతుగా నిలిచి 5 ఏళ్ల పాటు మోదానీ సేవలో తరించినట్లు ప్రజలకు సర్వం బోధపడింది' అని షర్మిల రెచ్చిపోయారు. 'ఎవరో ఒకరి సేవలో తరించాల్సిన ఖర్మ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డ వైఎస్ షర్మిలా రెడ్డికి పట్టలేదు. పులి బిడ్డ పులిబిడ్డే. ఈ రాష్ట్రంలో BJP అంటే బాబు, జగన్, పవన్.. అన్ని పార్టీలు బీజేపీకి గులాంగిరి చేసేవే.. ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రతిపక్షంగా ఒంటరి పోరాటం చేస్తుంది. ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే అసెంబ్లీకి పోవడానికి మీకు దమ్ములేకుంటే.. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యాలను బయట ఉండి ఎత్తిచూపుతూ.. ప్రజా సమస్యల మీద గొంతెత్తి పోరాడుతున్నది ఈ రాష్ట్రంలో ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే. వక్ఫ్ బిల్లుకి మద్దతు పలికి ముస్లింలకు ఇఫ్తార్ విందులో బాబు విషం పెట్టారని చేసిన మా ఆరోపణలు వినపడకపోవడం మీరు చెవిటోళ్లు అనడానికి... పోలవరం ప్రాజెక్ట్ విషయంలో మా ఆవేదన కనపడకపోవడం మీరు గుడ్డోళ్ళు అనడానికి నిదర్శనం. మీకు ప్రజల శ్రేయస్సే ముఖ్యం అనుకుంటే అసెంబ్లీకి వెళ్ళి పోలవరం మీద ఎందుకు ప్రశ్నించలేదు? అసెంబ్లీ వేదికగా సూపర్ సిక్స్ మోసాలను ఎందుకు ఎండగట్టలేదు? మీ నీచపు కుయుక్తులతో, పాపపు సొమ్మును ఎరగా చూపి కాంగ్రెస్ పార్టీని ఖాళీ చేయాలనే కుట్ర తప్పా ప్రజా సమస్యలపై మీకు ఏమాత్రం శ్రద్ధ లేదు. కాంగ్రెస్ ఎదగడం చూసి మీరు భయపడుతున్నారు అనేది పచ్చి నిజం' అని షర్మిల ఎక్స్‌లో పేర్కొన్నారు.

## ఎస్ఐ ఛాంబర్‌లో చెప్పుతో దాడి చేసిన మహిళ..

• షాకైన పోలీసులు



**అనకాపల్లి, ఏప్రిల్7(నినాదం న్యూస్):** చట్టాన్ని కాపాడడానికే పోలీసులు ఉన్నది. మరి ఆ పోలీస్ ఎదుటే, పోలీస్ స్టేషన్‌లోనే దాడి జరిగితే.. అధికారంలో ఉన్నాం కదా అని ఏది పడితే అది చేస్తే.. అది అరాచకమే అవుతుంది. ఏపీలో టీడీపీ జిల్లా అధ్యక్షురాలు హద్దులు మీరి ప్రవర్తించి రచ్చకెక్కింది. పోలీస్ స్టేషన్‌లోనే ఎస్ఐ ఛాంబర్‌లో ఉన్న ఓ వ్యక్తిపై చెప్పుతో దాడి చేసింది. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. విశాఖ పట్నంలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లికి చెందిన కొత్తూరు నరేంద్ర వైసీపీ నాయకుడు. ఆయన అక్కిరెడ్డిపాలెంలో ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నాడు. ఈ క్రమంలో స్థానికంగా ఉన్న వారికి ఆర్టీసీలో ఉద్యోగాలు ఇప్పిస్తానని పలువురు నిరుద్యోగుల నుంచి దాదాపు రూ.40 లక్షల వరకు వసూలు చేశాడనే ఆరోపణలు ఉన్నాయి. ఈ మోసంపై గాజువాక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు సైతం చేశారు. ఈ కేసులో భాగంగా కొత్తూరు నరేంద్రను పోలీసులు స్టేషన్‌కు పిలిపించారు. ఈ సమాచారం అందుకున్న టీడీపీ జిల్లా మహిళ అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి పోలీస్ స్టేషన్‌కు వచ్చింది. నేరుగా ఎస్ఐ ఛాంబర్‌కు వెళ్లి అక్కడ కూర్చున్న నరేంద్రను చెప్పుతో కొట్టింది. ఈ హఠాత్ పరిణామంతో అటు ఎస్ఐ, ఇటు నరేంద్ర షాక్‌కు గురయ్యారు. వెంటనే ఎస్ఐ తేరుకోని అనంతలక్ష్మిని అడ్డుకున్నాడు. స్టేషన్‌లోనే పోలీసుల అదుపులో ఉన్న వ్యక్తిపై దాడి చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు. మహిళా కానిస్టేబుళ్లు వచ్చి అనంతలక్ష్మిని బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న సీఐ పార్థసారధి టీడీపీ జిల్లా అధ్యక్షురాలు అనంతలక్ష్మిపై కేసు నమోదు చేశారు. అయితే అధికార పార్టీలో ఉన్న తనపై కేసు నమోదు చేస్తారా అంటూ అనంతలక్ష్మి సీఐపైనా చిందులు తొక్కారు. వెంటనే నిన్ను ఈ స్టేషన్ నుంచి ట్రాన్స్‌ఫర్ చేయిస్తానని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు స్టేషన్‌లో అనంతలక్ష్మి దాడి చేసిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మరి టీడీపీ అధిష్టానం ఈ ఘటనపై ఎలా స్పందిస్తుందో చూడాలి.

# కాకాణి కేసులో ట్విస్ట్..

• మరో ముగ్గురికి నోటీసులు



**అమరావతి, ఏప్రిల్7(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తాజాగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కేసులో మరో ముగ్గురికి నోటీసులు జారీ చేశారు పోలీసులు. ఈ మేరకు అధికారిక ప్రకటన చేశారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి చిన్న అల్లుడు గోపాల కృష్ణారెడ్డి, కాంట్రాక్టర్ ప్రభాకర్ రెడ్డి అలాగే చైతన్యలకు నోటీసులు జారీ చేశారు ఏపీ పోలీసులు. ఇవాళ నెల్లూరు రూరల్ డిఎస్పీ కార్యాలయం వద్ద విచారణకు హాజరు కావాలని... ఈ నోటీసుల్లో స్పష్టం చేశారు పోలీసులు. పొదలకూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన తెల్ల రాయి అక్రమ తవ్వకం, రవాణాకు సంబంధించి మరిన్ని వివరాల కోసం... ఈ ముగ్గురు వ్యక్తులను పోలీసులు విచారించబోతున్నారని సమాచారం అందుతుంది. అందుకే తాజాగా కాకాణి గోవర్ధన్ రెడ్డి కేసులో ఈ ముగ్గురు వ్యక్తులకు పోలీసులు నోటీసులు జారీ చేసినట్లు చెబుతున్నారు. ఇక అటు ఈ కేసులో.... మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి రోజురోజుకు ఉచ్చు బిగిస్తోంది. పోలీసులు నోటీసులు పలుమార్లు జారీ చేసినప్పటికీ... ఇప్పటి వరకు విచారణకు హాజరు కాలేదు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి. గత వారం రోజులుగా... కాకాణి గోవర్ధన్ రెడ్డి అజ్ఞాతంలో ఉన్నారని సోషల్ మీడియాలో అలాగే మెయిన్ స్ట్రీమ్ మీడియాలో కూడా వార్తలు వస్తున్నాయి. అటు గిరిజనులను బెదిరించారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పై... ఇటీవల ఎస్సీ, ఎస్టీ కేసు కూడా నమోదు అయింది. ఈ కేసులో కూడా పోలీసులు నోటీసులు జారీ చేశారు. అయితే కాకాణి గోవర్ధన్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇంకా ఈ కేసు వివరాలు తెలియాల్సి ఉంది.

## వల్లభనేని వంశీకి బెయిల్..



**ఆత్కూర్, ఏప్రిల్7 (నినాదం న్యూస్):** వైసీపీ మాజీ నేత వల్లభనేని వంశీకి భారీ ఊరట లభించింది. భూకబ్జా కేసులో గన్నవరం కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేసింది. గన్నవరంలోని ఆత్కూర్ పీఎస్‌లో 8 ఎకరాల భూమి కబ్జా చేశారని వంశీపై కేసు నమోదైంది. ఈ కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని గన్నవరం కోర్టులో వంశీ దాఖలు చేసిన పిటిషన్ ను కోర్టు నేడు విచారించింది. ఈ కేసులో పోలీసులు వేసిన కస్టడీ పిటిషన్ ను డిస్మిస్ చేస్తూ.. వంశీకి బెయిల్ మంజూరు చేసింది. అయితే బెయిల్ పొందినంత మాత్రాన వంశీ బయటికి వచ్చే అవకాశాలు లేనట్టు సమాచారం. మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ ప్రస్తుతం విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ కేసులో కూడా బెయిల్ వస్తేనే ఆయన బయటికి వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ ఈ కేసులో బెయిల్ మంజూరు కాకపోతే ఆయన బయటికి రానట్లేనని తెలుస్తోంది. అయితే వంశీ బయటికి వస్తారని ఆయన నివాసం వద్దకు భారీగా నాయకులు చేరుకుంటున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో దంచికొట్టిన వడగండ్ల వాన




**అమరావతి, ఏప్రిల్7 (నినాదం న్యూస్):** ఏపీ, తెలంగాణ, రాష్ట్రాల్లో అల్పపీడన ప్రభావం మొదలైంది. ఏపీలోని పలు జిల్లాల్లో భారీ ఈదురు గాలులు, పిడుగులు, వడగండ్లతో కూడిన వానలు దంచికొట్టాయి. అల్లూరి జిల్లాలోని, మాడుగుల, మారేడుమిల్లి, ఏలూరు జిల్లాలోని జంగారెడ్డిగూడెం, కృష్ణా జిల్లాల్లోని విజయవాడ, కంచికర్ల, ఇబ్రహీంపట్నం, తూర్పు గోదావరిలోని గోకవరంలో వర్షాలు, ఈదురు గాలులు భీభత్సం సృష్టించాయి. మరోవైపు తెలంగాణలో భద్రాద్రి కొత్తగూడెంలోని అశ్వారావుపేట, ములుగు జిల్లాలోని మంగపేట, ఏటూరునాగారంలో వడగండ్ల వానలు కురిసాయి. అయితే మరికొన్ని గంటలుపాటు ఈదురుగాలులు, పిడుగులతో కూడిన వర్షం కురవనున్నట్టు అమరావతి వాతావరణ కేంద్రం, విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసింది. అత్యవసరం అయితే తప్ప బయటికి రావొద్దని, విద్యుత్ స్థంబాలకు దూరంగా ఉండాలని, చెట్ల కింద నిలబడరాదని సూచించింది.

## పోలీసుల విచారణకు హాజరైన ప్రభాకర్‌రెడ్డి

**అమరావతి, ఏప్రిల్7(నినాదం న్యూస్):** ఊరబండి ప్రభాకర్ రెడ్డి పోలీసుల విచారణకు హాజరయ్యారు. సోమవారం ఉదయం న్యాయవాదిని వెంటపెట్టుకుని మరీ రూరల్ డీఎస్పీ కార్యాలయానికి వచ్చారు ప్రభాకర్ రెడ్డి. కాగా.. ఈ కేసులో మరో ముగ్గురికి పోలీసులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చిన్న అల్లుడు గోపాలకృష్ణారెడ్డి సహా ప్రభాకర్ రెడ్డి, చైతన్యకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. సోమవారం ఉదయం 11 గంటలకు నెల్లూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ క్రమంలో నోటీసులు అందుకున్న ప్రభాకర్ రెడ్డి.. న్యాయవాదితో కలిసి విచారణకు వచ్చారు. కాగా.. గత పదిరోజులకు పైగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పరారీలో ఉన్నారు. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానంటూ పోస్టింగ్‌లు పెట్టి పోలీసులకు సవాళ్లు విసురుతూ మరోవైపు పోలీసుల కంట పడకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. మధ్యాహ్నం హైకోర్టులో కాకాణి ముందస్తు బెయిల్, క్వాష్ పిటిషన్‌లపై విచారణ జరుగనుంది. దీంతో హైకోర్టులో ఏం జరుగుతుంది అనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. ఫిబ్రవరి 16న కాకాణిపై కేసు నమోదు అయ్యింది. క్వార్ట్జ్ అక్రమాల కేసులో ఇప్పటికే మాజీ మంత్రికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయినప్పటికీ కాకాణి పరారీలో ఉన్నారు. కాగా.. కాకాణి మంత్రిగా ఉన్న సమయంలో ఆయన స్వగ్రామమైన తోడేరుకు అతి సమీపంలో వరదాయపాలెం గ్రామంలో అక్రమ మైనింగ్ జరిగింది. 30 ఏళ్లుగా రుసుం మైన్స్... మైనింగ్స్ నడుపుతుండగా.. కాకిణి వారిని బెదిరించి, భయపెట్టి పారిపోయేలా చేయడంతో పాటు రుసుం మైన్స్‌ను హస్తగతం చేసుకున్నారు. దాంతో పాటు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో కూడా పెద్ద ఎత్తున క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు సాగించారు. దాదాపు 61 వేల మెట్రిక్ టన్నులకు పైగా రూ.250 కోట్లకుపైగా విలువ చేసే క్వార్ట్జ్‌ను తవ్వేసి చైనా వంటి దేశాలకు ఎగుమతులు చేశారు. నెల్లూరు అక్రమ మైనింగ్‌పై ఫిబ్రవరి 16న కాకిణిపై పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణకు రావాల్సిందిగా పలుమార్లు నోటీసులు ఇచ్చారు. కానీ కాకాణి మాత్రం పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతూనే ఉన్నారు. ఈ క్రమంలో కాకాణి విషయంలో పోలీసులు సీరియస్‌గా ఉన్నారు. కాకాణి కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రాంతాల్లో కాకాణి కదలికలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. ఇప్పటికే కాకాణికి మూడు సార్లు నోటీసులు ఇచ్చారు. కనీసం నోటీసులను కూడా తీసుకోని పరిస్థితి. నెల్లూరులోని కాకాణి ఇంటికి నోటీసులు ఇచ్చేందుకు వెళ్లగా అక్కడ ఎవరూ లేకపోవడంతో ఇంటికి నోటీసులకు అతికించారు. తర్వాత హైదరాబాద్‌కు వెళ్లగా.. అక్కడ కూడా మాజీ మంత్రి లేకపోవడంతో ఆయన బంధువులకు నోటీసులు ఇచ్చారు పోలీసులు. అయితే మూడు సార్లు కూడా కాకాణి విచారణకు రాలేదు. ఈ కేసులో ఇప్పటి వరకు పది మంది నిందితులు ఉన్నారు. వారిలో ఇద్దరు మాత్రమే ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. మరో ముగ్గురిని అరెస్ట్ చేశారు. వారు ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నారు. కాకాణితో పాటు మిగిలిన ఐదుగురు పరారీలో ఉన్నారు.

## రాష్ట్రంలో మంచి నీళ్లలా మద్యం..


• చంద్రబాబు, పవన్‌పై పేర్ని నాని ఫైర్



**తాడేపల్లి, ఏప్రిల్7(నినాదం న్యూస్):** రాష్ట్రంలో మంచి నీళ్లకు దిక్కులేదని, ఫోన్ చేస్తే మద్యం రెక్కలు కట్టుకుని వచ్చే పరిస్థితి ఉందని వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని విమర్శించారు. తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు కావడంలేదని ఆయన మండిపడ్డారు. కానీ రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోందన్నారు. 'ఎమ్మెల్యేలకు డబ్బులి వ్వండి.. బెల్ట్ షాపులు తీసుకోండి' అంటూ ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ పథకాల అమలుపై అడుగుదామంటే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ హైదరాబాద్ వెళ్లిపోతున్నారని విమర్శించారు. పథకాలు అమలు చేయకపోతే చొక్కా పట్టుకుని నిలదీయండని పిలుపునిచ్చిన ఆయన కూడా ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం ఇస్తే ముగ్గురు అసలు రాష్ట్రంలో కనిపించడంలేదన్నారు. వైసీపీకి 11 సీట్లు ఇచ్చారని, జగన్‌కు ప్రతిపక్ష హోదా లేదని, బెంగళూరు వెళ్తున్నారంటూ ప్రచారం చేస్తున్న వారు.. సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ హైదరాబాద్ వెళ్లిపోతుంటే ఎందుకు ప్రశ్నించరని పేర్ని నాని ప్రశ్నించారు.

## ఏపీలో మహిళలకే బీపీ ఎక్కువ..


• ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



**అమరావతి, ఏప్రిల్7 (నినాదం న్యూస్):** ఏపీలో ప్రజలు బీపీతో బాధపడుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సచివాలయంలో ఈ రోజు ఏపీలో వ్యాధులు, నివారణ, ముందస్తు చర్యలపై ఆయన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్డియోవాస్కులర్ డిసీజ్‌తో 18.22 శాతం మంది బాధపడుతున్నారని తెలిపారు. అదే విధంగా షుగర్ వ్యాధితో 12.15 మంది బాధపడుతున్నట్టు పేర్కొన్నారు. 10.12 శాతం మందవి సీడీపీవో వంటి బారిన పట్టారని తెలిపారు. హృదయ సంబంధిత వ్యాధి గ్రస్తులు కోనసీమ, కాకినాడ, ఎన్టీఆర్ జిల్లాల్లో ఎక్కువగా ఉంది. షుగర్ వ్యాధి గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో ఎక్కువగా ఉంది. ఏపీలో క్యాన్సర్ బారిన 6.8శాతం మంది పడ్డారు. వీరిలో ఎక్కువగా గుంటూరు, కృష్ణా, విశాఖ జిల్లాల ప్రజల ఉన్నారు. ఏపీలో 1978 లక్షల మంది బీపీతో బాధపడుతున్నారని వెల్లడించారు. అదే విధంగా 11.13 లక్షల మంది మధుమేహ వ్యాధితో బాధపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ రెండు వ్యాధులు ఉన్నవారు 20.78 లక్షల మంది అని తెలిపారు. 8.37 లక్షల మంది పురుషులకు బీపీ ఉందన్నారు.. మహిళల్లో 11.40లక్షల మందికి ఉందన్నారు. రైస్ ఎక్కువగా తినే జిల్లాల్లో షుగర్ వ్యాధి వస్తుందన్నారు. గుంటూరు, కృష్ణా జిల్లాల్లో ఇది ఎక్కువగా ఉందన్నారు. బీపీ, షుగర్?రెండూ ఉన్నవారిలో మగవారే ఎక్కువమంది అని తెలిపారు.

# అర్జీలను వెంటనే పరిష్కరించాలి

- పెండింగ్ ప్రజావాణి అర్జీలను వెంటనే డిస్పోజ్ చేయాలి
- ప్రతి శుక్రవారం ప్రజావాణి అర్జీల పరిష్కారంపై సమీక్ష
- ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమిల్లా ఖాన్



**ఖమ్మం, ఏప్రిల్07(నినాదం న్యూస్):** ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన చీకటి శ్రీను తమ భూమి, బావి సీతా రామ ప్రాజెక్టు పాలేరు లింక్ కెనాల్ క్రింద పోయాయని, బావికి సంబంధించిన పరిహారం సొమ్ము జమకావడం లేదని, వీటిని ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు రాస్తూ, పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలి పారు. చింతకాని మండలం కొదుమూరు గ్రామానికి చెందిన తాళ్లూరి వెంగళరావు గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 112/ఏలో 5 ఎకరాలలో మూడు ఎకరాల్లో గ్రీన్ హైవేకు వెళ్లాయని, తమ భూములకు అవసరమైన సర్వీస్ రోడ్డును వెంటనే నిర్మించాలని కోరుతూ దర ఖాస్తు చేసుకోగా, చింతకాని మండల తహసిల్దార్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూ చించారు. ఖమ్మం పట్టణానికి చెందిన షేక్ బడే సా హేబ్ తాను దివ్యాంగుడినని, తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖ మ్మం అర్బన్ మండల తహసిల్దార్‌కు రాస్తూ విచారించి చర్యలు తీసుకోవాలని అన్నారు.

-ఖమ్మం రాధాకృష్ణ నగర్‌కు చెందిన జాస్తి చంద్రశేఖర్ డ్రైనేజ్ కాలుష్య నీరుతో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, డ్రైనేజ్ కెనాల్ సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్, అదనపు కలెక్టర్ కార్యాలయాల నుంచి వచ్చిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల గురించి నివేదిక అందించాలని సూచించారు. ఇక నుంచి ప్రతి శుక్రవారం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష ఉంటుందని అన్నారు. ప్రజావాణి లో మనకు వచ్చే దరఖాస్తులు మన పరిధిలో ఉంటే తప్పని సరిగా పరిష్కరించాలని, ప్రభుత్వ నిర్ణయం, మార్గదర్శకాలపై స్పష్టత లేని పక్షంలో ఆ దరఖాస్తు దారులకు సరైన కారణాలు తెలుపుతూ సమాధా నం రాయాలని, ప్రజలను మళ్లీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని కలెక్టర్ తెలిపారు.

ప్రజావాణి ద్వారా వివిధ శాఖలకు 300 పైగా దరఖాస్తులు పంపితే 151 మాత్రమే స్పందన వచ్చిందని, ముఖ్య ప్రణాళిక అధి కారి, గ్రామీణ అభివృద్ధి అధికారి, మున్సిపల్ కమీష నర్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల వద్ద అధికం గా పెండింగ్ ఉన్నాయని, వీటిని త్వరగా పరిష్కారం చేయాలని అన్నారు. దరఖాస్తులు పెండింగ్ ఉండటానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా వాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికా రులు,పాల్గొన్నారు.

## వ్యక్తుల జీవనశైలే వ్యాధులకు మూలం

- ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ సీతయ్య



**ఖమ్మం, ఏప్రిల్ 07( నినాదం న్యూస్):** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లోని నడక సాధకులకు 'వాసన్ ఐ కేర్' ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఉచిత వైద్య శిబిరంలో ముఖ్య అతిథిగా హాజరైన నగర ప్రముఖ వైద్యులు డాక్టర్ సీతయ్య వా కర్స్ సభ్యులకు చక్కని జీవన శైలిపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో సుమారు 100 మందికి పైగా సభ్యులకు బిపి, షుగర్, కంటి పరీక్షలకై ఉచిత కూ పన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రామనాథం, రాకం శ్యామ్ బాబు, విజయ్ కుమార్, వెంకట్, సదా, పద్మ, రమా శేఖరం, రజనీ, సబితా, లలిత, మంగా, కిరణ్మయి పాల్గొన్నారు.

## యర్రా శ్రీకాంత్ మృతికి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సంతాపం



**ఖమ్మం, ఏప్రిల్07(నినాదం న్యూస్):** సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ హఠాన్మరణం పట్ల ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. యర్రా శ్రీకాంత్ మరణ వార్త తెలుసుకుని.. ఢిల్లీలో ఉన్న ఎంపీ ఈ మేరకు సోమ వారం ఓ ప్రకటన విడుదల చేశారు. కార్మిక కుటుంబంలో జన్మించి విద్యార్థి నేతగా, కార్మిక నేతగా అంచెలంచెలుగా ఎదుగుతూ అనేక ఉద్యమాలు చేశారని, ఆయన మృతి వారి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## నారాయణ ఒలంపియాడ్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్




**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నారాయణ ఒలంపియాడ్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎం శివాజీ, ప్రిన్సిపాల్ జ్యోష్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ ఏజీఎం శివాజీ మాట్లాడుతూ విద్యార్థులపై విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఇప్పటినుంచే విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, వారి తల్లి దండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని,రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. నారాయణ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటారని జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం రమణ రెడ్డిలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్స్ అజీమా, కల్పనా, విపిలు తిరుమల, అక్షిత, ఏ డి అరుణ్ కుమార్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పేదింటి కల నెరవేర్చడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం

- సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం
- సంపన్నుడికి సామాన్యుడికి సమాన భోజనం
- సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే



**ఆళ్లపల్లి,ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** రాష్ట్రంలోని ప్రతి పేదింటి కళా నెరవేర్చడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే పాయం మండల పరిధిలోని రాయపాడు గ్రామపంచాయతీలో ఇటీవల ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు వాగబోయిన ఎర్రయ్య, రమాదేవి, అమ్మక్క రాంబాబు సొంత స్థలాలలో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేశారు. తదనంతరం అనంతోగు కిన్నెరసాని వాగు మీద 9.51 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న చెక్ డ్యామ్ నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యమైన కట్టడాలను కట్టి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అక్కడే ఉన్న జీసీసీ కార్యాలయంలో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పంపిణీని ఎమ్మెల్యే ప్రారంభించారు. 13 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను అవమానిస్తుందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ తో పాటు స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో జై బాబు, జై భీం, జై సంవిధాన్ యాత్ర విజయవంతగా నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజ్యాంగ పరిరక్షణ కొరకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాబు, జై భీం, జై సంవిధాన్ యాత్రపై ముఖ్య కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఈ నినాదాన్ని ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చు

### ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య

### కలెక్టర్ ముజామిల్ ఖాన్



**వైరా ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ సోమవారం వైరాలోని ప్రభుత్వ బాలురి పాఠశాలను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో చెత్త ఏమిటని ప్రశ్నించారు. పాఠశాల ఆవరణ ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని అన్నారు, పాఠశాల పక్కన ఉన్న గ్రౌండ్ వాడుకలోకి తీసుకొని రావాలని ఆ గ్రౌండ్ లో ఫుట్బాల్ క్రికెట్ బ్యాడ్ మేంట్ క్రీడలను పిల్లలకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. తరగతి గదిలోకి వెల్లిన కలెక్టర్ ముజామిల్ ఖాన్ విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి బుక్ ని తీసుకొని విద్యార్థులను చదివి వినిపించమని అడిగారు. అనంతరం పలువురు విద్యార్థుల్ని మీరు ఏం కావాలనుకుంటున్నారు అని అడిగారు, భారతదేశం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుంది అని పెద్దపెద్ద ప్రయోగాలతో ముందుకు పోతుందని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు మంచి మంచి స్టోరీస్ పుస్తకాలు అందుబాటులో ఉంచాలని కుంచాలని ఆదేశించారు. పాఠశాల బాత్రూంలు శుభ్రంగా ఉంచాలని పాఠశాల హెచ్ఎం ఆదేశించారు. విద్యార్థులకు ఏమైనా ఇబ్బంది కలిగిన చెడు ప్రవర్తన వ్యక్తులు కనిపించిన చెప్పాలి అని అన్నారు, చెడు వద్దు చదువే ముద్దు అని అన్నారు. లైబ్రరీని పరిశీలించిన కలెక్టర్ ఏమి పుస్తకాలు ఉన్నాయి పిల్లలకు ఏవిధంగా ఉపయోగపడుతున్నాయి ఇంకా ఎలాంటి పుస్తకాలు కావాలని అడిగారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి బోధన అందించే అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. విద్యను వేసవికాలంలో ఖమ్మంలో కోడింగ్ సిస్టం ఏర్పాటు చేసి 50 కంప్యూటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, సమ్మర్ క్యాంపులో ఈ కోడింగ్ సిస్టంలో విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ్ పెంచడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వరరావు, తాహసిల్దార్ శ్రీనివాసరావు, ఆర్ఐలు శ్రీకాంత్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## చత్తీస్‌ఘడ్ ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలి



**కోదాడ, ఏప్రిల్ 7( నినాదం న్యూస్):** చత్తీస్గడ్‌లో ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలని, ఆదివాసి జాతి హననాన్ని ఆపా లని సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపి వేయాలని కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏఐకేఎం ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు, ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డ వెంకటయ్య లు పాల్గొని మాట్లాడాతూ ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హత్యాకాండకు తెగబడుతున్నాయని అన్నారు. చత్తీస్గడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్ కౌంటర్ పేరిట హత్య గావిస్తున్నారని విమర్శించారు. ఈ హత్యాకాండను ప్రత్యేకించి ఆదివాసి జాతి కాళ్ళ కింద ఉన్న ఖనిజ సంపాదను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పటం కోసం వారిని హతమారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు, మేధావులు, ఆలోచనపరులు తీవ్రంగా వ్యతిరేకించి ఖండించాలని అన్నారు. దేశంలో ఇప్పటికే ప్రభుత్వ రంగాలను కార్పొరేట్ కు కట్టబెట్టారని, నేడు అడవి సంపదను అదానికి అప్పగించడానికి 2026 మార్చి నాటికి అడవుల నుండీ ఆదివాసులను గెంటివేయడానికి ఆఫరేషన్ కగార్‌ను తీసుకొచ్చిందని అన్నారు. ఆఫరేషన్ కగార్ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో రిటైడ్ ప్రధానోపాధ్యాయులు రామారావు, అడ్వకేట్ ఊయల నర్సయ్య, టీపిటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ నాయకులు కోటయ్య, టీపిటీఎఫ్ నాయకులు పెద్ద స్వామి, మస్తాన్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ఎన్ పాపిరెడ్డి, ఐఎఫ్టీయు జిల్లా సహాయ కార్యదర్శి వక్కవంతుల నరసింహారావు, రైతుకూలీ సంఘం నాయకులు అలుగుబెల్లి సత్యనారాయణ రెడ్డి, నాయిని వినయ్, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, పి ఓ డబ్ల్యు నాయకురాలు సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహించదు

- వైద్య ఆరోగ్యశాఖ అధికారి

### కళావతి భాయ్



**ఖమ్మం, ఏప్రిల్07( నినాదం న్యూస్ ):** మానవాళి ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ముందుకు వెళ్లాలని జిల్లా వైద్య అధికారి కళావతి భాయ్ అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ' సంధర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డా. కళావతి బాయి సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో

ఏర్పటుచేసిన 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' సభలో జిల్లాలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో పని చేస్తున్న డాక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందేశాన్ని ఇచ్చారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ.హెచ్.ఓ.) ఈ సంవత్సరం ప్రజలకు వైద్య రంగంలో చేయాల్సిన సేవలకు గాను ఇచ్చిన నినాదం ' ఆరోగ్యకరమైన ఆరంభాలు - ఆశాజనకమైన భవితవ్యాలు'ప్రపంచ మానవళి ఆరోగ్యం పట్ల నిబద్ధతతో పనిచేస్తూ, ప్రజల ఆరోగ్య హక్కును కాపాడేందుకు 1948 ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేయబడింది. అందుకే ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్యదినంగా జరుపుకోవడం ఆనవాయితిగా వస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు టోటల్ ఫర్టిలిటీ రేట్‌లు ఆందోళనకర స్థాయిలో తగ్గిపోతున్న ప్రస్తుత తరుణంలో, మాతా శిశు సంరక్షణ అత్యంత ముఖ్యమైన అంశంగా పరిగణనలోకి తీసుకొని అందులో భాగంగానే ఈ సంవత్సరం "ఆరోగ్యకర ఆరంభాలు- ఆశాజనక భవితవ్యాలు" అనే నినాదంతో ముందుకు వచ్చిన సంధర్భంగా సుస్థిర ఆరోగ్య అభివృద్ధి లక్ష్యాలతో ప్రజలకు నాణ్యమైన సేవలను అందించడానికి ఈ సంవత్సరం చేయాల్సిన సేవలు ముఖ్యంగా

మాతృ మరణాల రేటును ఒక లక్ష సజీవజననాలకు 70 కంటే తక్కువకు తీసుకురావడం, నవజాత శిశు మరణాల రేటును 1000 సజీవ జనానాలకు 12 కంటే తక్కువకు తీసుకురావడం, ఐదు సంవత్సరాలలోపు పిల్లల మరణాలను 1000 సజీవ జననాలకు 25 కంటే తక్కువ కు తీసుకురావడం,మాతా, శిశు , నవజాత శిశువులకు ప్రాముఖ్యతలో భాగంగా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడం, ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ సహకారం, అందుబాటులో ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడం ,ముఖ్యమైన ఆరోగ్య పరీక్షలు, వాటితోపాటు గర్భిణీ సమస్యలను గుర్తించి హై రిస్క్ సమస్యను తప్పించడం,నాన్యమైన ప్రసవ పూర్వ సేవలు, మంచి నాన్యమైన ప్రసవానంతర ( బాలింత) సేవలు, బాలింత సమస్యలు గుర్తించడం, నవజాత శిశు సంరక్షణ, ఆరోగ్య విద్యాబోధన, మరియు కుటుంబ నియంత్రణ సేవలు సకాలంలో అందించి మాత శిశు ఆరోగ్య రక్షణలో సేవలు అందించి లక్ష్యాలను సాధించే దిశగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఒక స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. బి.కళావతి బాయి తెలిపారు.

డిప్యూటి డి.ఎం.హెచ్. ఓ. డా. సైదులు, ప్రోగ్రాం అధికారి డా. చందు నాయక్, మాస్ మీడియా అధికారి సుబ్రహ్మణ్యం,ఎన్.హెచ్.ఎం. (డి.పి.ఓ) దుర్గ, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజరి సిబ్బంది పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ హామీని అమలు చేయాలి

### సిపిఎం నగర కార్యదర్శి సుజాత



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్) :** ఎన్నికల్లో గెలిచిన వెంటనే డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సిపిఎం నగర కార్యదర్శి సుజాత డిమాండ్ చేశారు. నాగారం 300 క్వార్టర్స్ వద్ద ఆదివారం రాత్రి డంపింగ్ యార్డ్ నిప్పులు చెలరేగడంతో ప్రజలు పొగ వాసన పడక అతలాకుతలమయ్యారని తెలిపారు. దాంతో అక్కడ ఉన్న కమిటీ సభ్యులు ప్రజలు ఉదయాన్నే చెత్త బండ్లను నిలిపివేసి నిరసన తెలిపారని అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో నిరసన చేయడంతో కమిషనర్ కదిలి వచ్చారని అన్నారు. డంపింగ్ యార్డ్ వాసనతో చాలామంది అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. ఇప్పటికే చాలాసార్లు గతంలో ఎంపీలకు, ఎమ్మెల్యేలకు మెమొరాండం అందజేశామని తెలిపారు. ఇప్పటివరకు ఏ నాయకులూ కూడా ఆ సమస్యని పరిష్కరించలేదని అన్నారు. అక్కడ ప్రజల ఇబ్బందులు పరిష్కారం కాలేదన్నారు. ఇప్పుడు వచ్చిన అధికారిలు అన్న కనీసం సమస్య పరిష్కారం అయ్యేలా ప్రజల ప్రాణాలకు హాని కలగకుండా చూడాలి అని అన్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ కమిటీ సభ్యులు జి.గంగాధర్, జి బాలకృష్ణ, జై శ్రీధర్, జి.సంతోష్, రాజమణి, ఎం.సుగుణ, గంగమని, పద్మ, యమునా, లలిత తదితరులు పాల్గొన్నారు.

## శాంతి విద్యానికేతన్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**ఆళ్లపల్లి, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని శాంతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. ముందస్తుగా విద్యార్థులు నృత్యాలు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు కరెస్పాండంట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆఫ్ ఖమ్మం డైసిస్ ఫాదర్ గోవా షౌరి హాజరై విద్యార్థులు చాలా చక్కగా యాక్టివిస్ ప్రోగ్రామ్స్ చేసినందుకు వారిని అభినందించారు. తదనంతరం మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుంచి యూకేజి, ఎల్కేజీ, నర్సరీ ఫస్ట్ క్లాస్, చదువుతూ పై తరగతులకు వెళ్లడం. ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదవడం, చిన్న వయసులోనే విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడడం గౌరవించదగ్గ విషయమని వారన్నారు. చిన్నారులు చిన్నప్పటి నుంచే విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన ఇంగ్లీష్ మీడియం విద్య బోధనను నేర్చుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఇంగ్లీష్ మీడియం విద్య బోధనపై దృష్టి పెట్టాలని కోరారు. తదనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు ఫాదర్ కూరపాటి యాకోబు, డిఎస్ఎస్ హెచ్ఎం సిస్టర్ మహిత, సిస్టర్ మేరి శాంతాల్,దామరిసు, ఉపాధ్యాయులు సత్యం, శమీ, జ్యోతి, సహన, శిరోమణి, సింధు, వెన్నెల, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దళిత సంక్షేమ భవన నిర్మాణ కమిటీ



**జవహర్ నగర్ ఏప్రిల్ 7 (నినాదం న్యూస్ ):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్ చౌరస్తాలో ఆదివారం జవహర్ నగర్ దళితసంక్షేమ సంఘం నూతన కమిటీ నిర్మాణము జరిగింది. ఈ నూతన కమిటీ అధ్యక్షులు బైరపాక జేసుదాసు చక్రవర్తి ఉపాధ్యక్షులు పులిపాకతిరుపతి ప్రధాన కార్యదర్శి మొగిలిపాక పరశురాం జాయింట్ సెక్రెటరీ కొయ్యడ వెంకటేష్, ఆర్గనైజర్ మహంకాళిబిక్షపతి, కలకొల్ల రమేష్, ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ ఇలా కాంతూ, చింత పరమేష్ పోటీలో గెలుపొందిన సందర్భంగా దళిత సంక్షేమ భవన కమిటీ అధ్యక్షులు చక్రవర్తి దాసు మాట్లాడుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మాదిగ రక్త బంధువుల సంక్షేమం కోసం మాదిగ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ మాదిగ సంక్షేమ భవనాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ కమిటీ అందరితో చర్చించి నియమ నిబంధన ప్రకారం మాదిగ సంక్షేమ అభివృద్ధికి పాటుపడుతూ అందరి సహకారం అందించాలని కోరుతూ, అందరి నిర్ణయం మేరకు వెంపటి భాస్కర్ ను గౌరవ అధ్యక్షునిగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సలహాదారులు ఐలన్న, బూడిద వెంకటేష్, ఆనందాస్ ప్రకాష్, యాకస్వామి ,కృష్ణ, గండి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపును రద్దు చేయాలి.. ప్రజావాణిలో దరఖాస్తు



**మంగపేట, ఏప్రిల్ 07 (నినాదంన్యూస్ ) :** మంగపేట మండలంలోని కమలాపురం లో రేషన్ షాప్ నెంబర్ 10 ని రద్దు చేయాలని సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చినట్లు కమలాపురంకు చెందిన సిద్దాబత్తుల జగదీశ్వరరావు తెలి పారు. కమలాపురంలో రేషన్ షాప్ నెంబర్ 10ని మేడిపల్లి జ్యోతి అనే మహిళకు కేటాయించారని , మేడిపెల్లి జ్యోతికి వివాహం కావడంతో అత్తగారి ఇంటికి వెళ్ళిపోయిందని, అయితే అట్టి రేషన్ షాప్‌ను ఎటువంటి నోటిఫికేషన్ ఇవ్వకుండానే మేడిపెల్లి వినోదరాణి అనే మహిళా పేరుకి మార్చుకున్నారని ఆ దరఖాస్తు ద్వారా సమస్యను జిల్లా ఉన్నతా ధికారులకు తెలిపినట్లు సిద్దాబత్తుల జగదీ శ్వరరావు పేర్కొన్నారు. ఈ విషయంపై గతంలో మం గపేట రెవెన్యూ అధికారులకి, ములుగు ఆర్డీ ఓకి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆ దరఖాస్తులో పేర్కొన్నట్లు సిద్దాబత్తుల జగదీశ్వరరావు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు విచారణ జరిపి సంబంధిత రేషన్ షాప్‌ను రద్దు చేయాలని ఆ వినతి పత్రం ద్వారా కోరినట్లు జగదీశ్వరరావు తెలిపారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**వరంగల్ ఏప్రిల్ 7 ( నినాదం న్యూస్ ) :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో గజ్జెల సాంబయ్య - సరోజనల కుమారుడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు, యువ నేతాజీ ఫౌండేషన్ ప్రధాన సభ్యుడు గజ్జెల సుమన్ పుట్టిన రోజు సందర్భంగా తల్లి దండ్రులు గజ్జెల సాంబయ్య - సరోజన, భార్య గజ్జెల సుమలత, కుమార్తె గజ్జెల సుహాన్సిల సహకా రంతో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల ఆటోనగర్, వరంగల్ లో ఉన్న చిన్నారులకు 395వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్జెల సుమన్, గజ్జెల సుమలత, గజ్జెల సుహాన్సి , గజ్జెల సాంబయ్య , గజ్జెల సరోజన, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మండల భూపాల్ , మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తుదారానికి సకాలంలో న్యాయం చేయాలి

- ప్రజావాణి కార్యక్రమంలో భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అనే దృష్టితో ప్రతీ దరఖాస్తుదారులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు నిర్దిష్ట సమయంలో స్పందించాలని సూచించారు. ప్రజలు అధికారులను నేరుగా కలిసే వేదిక ప్రజావాణి అని పేర్కొంటూ, ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యోగ జీవితానికి ఆశీర్వాదం అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు



కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**గృహ నిర్మాణ శాఖ కార్యాలయాన్ని ప్రారంభించిన కలెక్టర్..**

సోమవారం ఐడిఓసి కార్యాలయంలోని మొదటి అంతస్తులో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ గృహ నిర్మాణ శాఖ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ జిల్లాలో తలపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి త్వరిత గతిన గ్రౌండింగ్ చేయాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టి గడువులోపు పూర్తి చేయాలని అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ లోకిలాల్, డి.ఈ శ్రీకాంత్, ఏఈ రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి



**ఎల్కతుర్తి, ఏప్రిల్7(నినాదం న్యూస్):** ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా సోమవారం సభస్థలన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ మధుసుదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు వోడితల సతీష్‌కుమార్, నన్నపునేని నరేందర్ సత్య సాయి గార్డెన్‌లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ రజిత ఉత్సవ భారీ బహిరంగ సభను కార్యకర్తలు నాయకులు ముందుండి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతం సదానందం, రాష్ట్ర నాయకులు శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**మంగపేట, ఏప్రిల్ 07 (నినాదం న్యూస్):** దళారులకు తమ ధాన్యాన్ని విక్రయించి రైతులు మోసపోరాదని మంగపేట రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట రమేష్ రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని తిమ్మంపేట, చెరుపల్లి (కొత్తపేట), బోరు నర్సాపురం, భిక్షంపేట, వాడగూడెం, వాగొడ్డుగూడెం, బాలన్నగూడెం గ్రామాలలో మంగపేట రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్ తోట రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తోట రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడు రకం వడ్ల కు క్వింటాకు 2320, సీ గ్రేడు రకం వడ్లకు క్వింటాకు 2300 రూపాయల మద్దతు ధర నిర్ణయించిందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వంచే జారీ చేయబడిన నాణ్యతా ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు తమ ధాన్యంను అమ్మకుని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని సూచించారు. ఆయా గ్రామాలలో జరిగిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమాలలో మంగపేట రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట రమేష్, వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ యాదవ్, సీఈఓ షహమీర్ జగన్నాథరావు, ఏఈఓలు ఆక మహేష్, గాయత్రి, డైరెక్టర్లు దేగల ఆదినారాయణ, అచ్చ సత్యనారాయణ, నర్రా శ్రీధర్, ఆయా గ్రామాల రైతులు శానం నవీన్, ఆక దామోదర్, పూజారి ధనుంజయ్, పూసాల కనకం, మైల శ్రీనివాసు, దుర్గం ఏకాంతరావు, బండపల్లి నరసయ్య, మంగపేట రైతు సేవా సహకార సంఘం కార్యాలయ సిబ్బంది పూజారి రమేష్, మల్కం భారతి, కర్రి ఆది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో..

## మదర్స్ ల్యాండ్ విద్యార్థి ప్రతిభ

**నర్సంపేట, ఏప్రిల్ 7(నినాదం):** తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ టీవీ. అశోక్ కుమార్ సార్ కన్వీనర్ మాస్టర్ ఎండీ యాకుబ్ పాషా వరంగల్ జెమినీ టాకీస్ ఆపోజిట్ ఏవివి కాలేజ్ గ్రౌండ్స్‌లో నిర్వహించగా మదర్స్ ల్యాండ్ స్కూల్ విద్యార్థి ప్రతిభ కనబరిచ్చినట్లు చైర్మన్ పి. రమేష్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.నర్సంపేట మదర్స్ ల్యాండ్ హై స్కూల్ కరాటే షేక్ జానీ మాస్టర్ విద్యార్థి నాడెం తేజ కటాస్ ఈవెంట్స్ విభాగంలో నాన్ స్టాప్ రెండు గంటల



ప్రాక్టీస్ ని అత్యంత ప్రతిభను కనపర్చి మాస్టర్ జానీ విద్యార్థి నాడెం తేజను మదర్స్ ల్యాండ్ స్కూల్ చైర్మన్ రమేష్,ప్రిన్సిపల్ నవిత , ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది. వీరికి శిక్షణ ఇచ్చినటువంటి మదర్స్ ల్యాండ్ హై స్కూల్ కరాటే కోచ్ షేక్ జానీ మాస్టర్ గారికి బెస్ట్ కోచింగ్ అవార్డు తెలుగు బుక్ ఆఫ్ ఓల్డ్ రికార్డ్స్ అవార్డింగ్ రావడం సంతోషకరమని మదర్స్ లాండ్ ఉపాధ్యాయ బృందం తెలియజేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**మహాముత్తారం, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం మాదారం గ్రామానికి చెందిన పంతకాని సారయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి



మంజూరైన చెక్కును బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు తెలంగాణ వెంకటేశ్వర్‌రావు అందజేశారు. సోమవారం గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో లబ్దిదారుకు ఆయన చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొర్లకుంట సింగిల్ విండో డైరెక్టర్ మహమ్మద్ అల్లాఉద్దీన్ , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొబ్బిలి వెంకటయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోదాడ పట్టణంలో రుచి రెస్టారెంట్ ప్రారంభం

**కోదాడ, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలో హుజూర్నగర్ రోడ్డులో నూతనంగా ప్రారంభమైన రుచి రెస్టారెంట్ ను పట్టణ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు సోమవారం



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కోదాడ పట్టణం అన్ని వ్యాపార రంగాలలో రాణించడం అభినందనీయం అన్నారు. హైదరాబాదు నుండి విజయవాడకు జాతీయ రహదారి ఆనుకొని కోదాడ ప్రాంతం ఉండడంతో అనేకమంది వాహనదారులు పట్టణ ప్రజలు తరచూ హోటల్లు రెస్టారెంట్లకు వస్తుంటారని ఆ క్రమంలోనే రెస్టారెంట్లను సైతం నిర్వాహకులు ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు ఓరుగంటి శ్రీను, బండారు సాంబశివరావును ప్రత్యేకంగా ఆయన అభినందించారు. ప్రజలకు నాణ్యత కలిగిన రుచికరమైన భోజనం అందించాలని కోరారు. వ్యాపారం దినదనాభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో... కోదాడ మాజీ సర్పంచ్ ఎర్రనేని వెంకటరత్నం బాబు,జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, ఎన్ఆర్ఐ కర్రం శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంపటి మధు,రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు తెల్లాకుల వెంకటేశ్వర్లు, షేక్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

**కోదాడ,ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** కల్లబొల్లి మాటలతో ఎన్నికల్లో హామీలు ఇచ్చిన రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అప్పుల పుట్టటం లేదని.. ముఖ్యమంత్రి నిస్సిగ్గుగా.. హామీలు అమలుపరచలేమని చేతులెత్తేసారని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రస్థాయిలో విమర్శించారు.. సోమవారం కోదాడలో తన నివాసంలో వరంగల్లో 27న నిర్వహించనున్న టిఆర్ఎస్ రజోత్సవ సభ పోస్టర్లు ఆవిష్కరించిన అనంతరం ఆయన ముఖ్య నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ప్రజా పాలన మరచి ముఖ్యమంత్రి మంత్రులు ఎవరికి వారు అందిన కాడికి దోచుకుంటూ రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని విమర్శించారు. వరిపంట పొట్ట దశకు వచ్చిందని సాగునీరు అందించమని అన్నదాతలు పెట్టిన పెడబొబ్బలు వారికి వినపడలేదని.. పంటలు ఎండి రైతులు అప్పుల పాలయ్యారని విమర్శించారు. జిల్లాలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉన్నప్పటికీ సాగు నీరందించకపోవడం శోచనీయమన్నారు.. జిల్లా మంత్రి ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి హెలికాప్టర్లలో విహారయాత్రలు చేస్తూ ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొన్నారు.... ఇక రైతుబంధు రుణమాఫీ.. పంటలకు బోనస్ అసంపూర్ణంగానే అమలు చేశారని.. చివరకు విరమణ చెందిన ఉద్యోగులకు ప్రావిడెంట్



ఫండ్ కూడా ఇచ్చే స్థితిలో లేని అసమర్థ ప్రభుత్వం అన్నారు. వరంగల్లో 27న జరగనున్న టిఆర్ఎస్ స్వర్ణోత్సవ సభకు కోదాడ నుంచి భారీగా తరలి వచ్చేందుకు విద్యార్థి యువత పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ విలేకరుల సమావేశంలో నియోజకవర్గ నాయకులు సుంకర అజయ్ కుమార్ ,కర్నిబండ సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, నర్సిరెడ్డి, తోగరు రమేష్ ,జానకి ,చారి ,పట్టణ అధ్యక్షుడు నయీం ,చింత కవిత , ఏలూరు వెంకటేశ్వరరావు, కోలా ఉపేందర్ ,.శివాజీ ,.సంపేట ఉపేందర్, చంద్రం ,మేదర లలిత ,శివాజీ, జనార్ధన్, ఇమ్రాన్ ఖాన్ ,శెట్టి సురేష్ నాయుడు, కర్ల సుందర్రావు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సమస్యల సత్వర పరిష్కారమే ప్రజావాణి లక్ష్యం

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07( నినాదం న్యూస్):** ప్రజావాణి దరఖాస్తుల సత్వర పరిష్కారమే ప్రజావాణి లక్ష్యమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు సంబంధించి 50 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న సమస్యలను ప్రతి అధికారి పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు . ప్లాస్టిక్ వాడకం నిషేధం లో ఉందని ప్లాస్టిక్ వాడటం వలన పర్యావరణం కలుషితమవుతుందని అన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్ ,జడ్పీ



సీఈవో అప్పారావు, సి పి ఓ కిషన్, డి ఎం హెచ్ ఓ కోటాచలం ,ఏవో సుదర్శన్ రెడ్డి, డిటిడిఓ శంకర్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**మల్హర్, ఏప్రిల్ 07(నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని పలు బాధిత కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ఎడ్లపల్లి గ్రామంలో విజ్జగిరి లింగమ్మ, చిన్నతూం డ్ల గ్రామంలో కోట ఎర్ర సమ్మయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించారు. ముందుగా మృతుల చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. అలాగే ఎడ్లపల్లి గ్రామానికిచెందిన అక్కినవేని మాంతయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయనను పరామర్శించి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని, అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రామారావు, మాజీ సర్పంచ్ లు పులిగంటి మమత నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ తోట రాజేశ్వర్ రావు, సీనియర్ నాయకులు పద్దురావు, అయిలి కిష్టయ్య సోషల్ మీడియా ఇన్చార్జి అక్కినవేని సుమన్, గ్రామ కమిటీ అధ్యక్షులు పంతకాని వెంకట్ రాజు, పులిగంటి రాములు, అవిర్నేని పురుషోత్తం రావు, యూత్ అధ్యక్షులు ఆయిలి సతీష్, నాయకులు ఇండ్ల మహేందర్, అక్కినవేని సమ్మయ్య, ఇండ్ల శివ సారయ్య, గుంటోజి మల్లయ్య, కొలేటి సత్యనారాయణ, అక్కినవేని లక్ష్మయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు ప్రతినిధి, (నినాదం):** పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి అర్జీలను వచ్చే వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 35 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 12, గృహ నిర్మాణ శాఖకు 02, పెన్షన్ 03, ఉపాధి కల్పనకు 01, ఇతర శాఖలకు సంబంధించినవి 17 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకై పనిచేయాలి

- కాంగ్రెస్ మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి
- తానంచర్లలో ఘనంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**డోర్నకల్/మరిపెడ, ఏప్రిల్ 07 (నినాదం న్యూస్):** భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టరు బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సోమ వారం మహబూ బాబాద్ జిల్లా మరిపెడ మండలం ఉమ్మడి తానంచర్లలో అంబేద్కర్ విగ్రహ



నిర్మాణదాతలు రామసహాయం రంగారెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రామసహాయం సత్యనారాయణ రెడ్డి,తేర ప్రభాకర్ రెడ్డి,ముప్పిడి శశిధర్ రెడ్డి వారి సొంత గ్రామ బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన 8 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్య అతిథి వరంగల్ మాజీ ఎంపి.డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రామసహాయం సురేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన అభ్యుదయ అడుగుజాడల్లో అందరూ నడచి చైతన్య వంతులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,కుడితి మహేందర్ రెడ్డి,చాపల యాదగిరి రెడ్డి, మేంచు అశోక్ కుమార్,అనితా దేవి,రాంలాల్, పాశం నరేష్ రెడ్డి,నల్లు శ్రీకాంత్ రెడ్డి, భరత్,నెహ్రూ,పాశం సుధాకర్ రెడ్డి,అభినవ్ రెడ్డి,పేరక రమేష్,లింగన్న,అఫ్జల్, సీత వెంకన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు శాగంటి రమేష్,మండల అధ్యక్షులు వెంకన్న,అలువల ఉపేందర్, శ్రీపాల్‌రెడ్డి,గంధసిరి బిక్షపతి, రఘు నందన్ రెడ్డి, శశి నందన్ రెడ్డి, గుగులోత్ రమేష్ నాయక్, సత్యనారాయణ, బందు పరశురాములు, సీత వీరభద్రం, ఎల్లయ్య, ముకేశ్,సక్రం నాయక్, గ్రామ పెద్దలు, మహిళలు, అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి




**చింతపల్లి, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఎండి . జావిద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లేబర్ కార్డులను పొందడానికి వేలి ముద్రలు పడకపోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. ఈ నెల 12 తారీకున ఎస్. వి. ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా 7వ మహాసభలకు కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ ,కోటేష్, పరమేష్,సుభాష్ , శేఖర్, జంగయ్య, వెంకటయ్య, హరికృష్ణ, లింగమయ్య, యాదగిరి ,వెంకటయ్య , నరసింహ, పర్వతాలు, శ్రీను పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**గరిడేపల్లి, ఏప్రిల్ 07(నినాదం న్యూస్):** హెచ్ఎన్ఎస్ బ్రదర్స్ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండలం గారకుంటతండ గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయటం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో ఉపాధి హామీ కూలీలు ఆరోగ్యంగా ఉండటం కోసమే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గుగులోతు నరేందర్ నాయక్,గ్రామఫీల్డ్ అసిస్టెంట్ బొబ్బ వెంకట్ రెడ్డి,కూలీలు వెంకట్రామ నాయక్, బాలు, నాగరాజు, జేత్రామ్, బచ్చలకూరి మైసలు, చందర్రావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు



**డోర్నకల్ /మరిపెడ, ఏప్రిల్ 07(నినాదం న్యూస్):** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో మచ్చ సోమయ్య మెడికల్ స్టోర్ ముందు మచ్చ శ్రీనివాస్ పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎల్లంపేట గ్రామానికి చెందిన డీఎస్పీ కొండం పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ఆటో డ్రైవర్లు, రైతులు,చిరు వ్యాపారులు,సొంత పనులపై కాలినడకన మరిపెడ మండల కేంద్రానికి వచ్చే బాటసారులకు మంచినీరుతో పాటుగా మజ్జిగ పంపిణీ చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తల్లాడ వెంకట రామారావు,మచ్చ వెంకటరామ నరసయ్య,పువ్వాడ హరిప్రసాద్, తల్లాడ సురేష్, బుద్ధ శ్రీనివాస్, కందిబండ ప్రసాద్,ఉప్పల వెంకన్న, ఉప్పల వెంకటేశ్వర్లు,తల్లాడ లోహిత్, దారం నాగేశ్వరరావు,ఎయిర్టెల్ సురేష్,రాంపెల్లి రవి, అజ్మీరా రెడ్డి నాయక్,ఆర్యవైశ్య పెద్దలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సన్నబియ్యం ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే..



**మహాముత్తారం, ఏప్రిల్ 7 (నినాదంన్యూస్):** ప్రజాపంపణీ వ్యవస్థ ద్వారాపేద ప్రజలకు ఉచిత సన్నబియ్యం అందించేది కేంద్ర ప్రభుత్వమేనని బీజేపీ సీనియర్ నాయకులు నవీన్ నాయక్ అన్నారు. సోమవారం మహాముత్తారం మండల కేంద్రంలో రేషన్‌దారులకు ఉచిత బియ్యంపంపిణీని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన అనే పథకం పేదలకు ఉచితంగా ఆహార ధాన్యాలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఈ పథకం ద్వారానే రేషన్ కార్డు దారులకు ప్రతినెలా 5కిలోల బియ్యం అందిస్తోందన్నారు. ఒక్కో రాష్ట్రంలో బియ్యం, గోదుమలు ఉచితంగా అందజేస్తుందని, అందులో రాష్ట్ర వాటా కేవలం కిలో మాత్రమేనన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం పేద ప్రజలకు సన్నబియ్యం అందిస్తుంటే ఇక్కడ మాత్రం రాష్ట్ర ప్రభుత్వం తామే అందిస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీపథకాలను అమలు చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుంది

- మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07( నినాదం న్యూస్):** తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. సోమవారం చివ్వెంల మండలం వట్టి ఖమ్మంపాడు గ్రామంలో ఐ కెపి సెంటర్ ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 500 బోనస్ కల్పించడంతో రైతులు ఆరు లక్షల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం పండించారని గుర్తు చేశారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చివ్వెంల మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేములపల్లి వాసుదేవరావు ఇతరులు పాల్గొన్నారు.

## పాలెం వ్యవసాయ యూనివర్సిటీని సందర్శించిన విద్యార్థులు



కొడంగల్, ఏప్రిల్ 07 (నినాదం న్యూస్): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొమ్మ రాస్ పేట్ మండల కేంద్రం నుంచి 40 మంది విద్యార్థులు, 09 మంది ఉపాధ్యాయులతో నాగర్ కర్నూల్ జిల్లాలోని "పాలెం "వ్యవసాయ యూనివర్సిటీని సందర్శించారు. , వ్యవసాయ కళాశాలలో విత్తనాలు సేకరించడం, శుద్ధి చేయడం,పంటలు పండించే శాస్త్రీయ పద్ధతులు మొదలైన అంశాలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా కొల్లాపూర్ తాలూకాలోని "సోమశిల ప్రాజెక్టును" సందర్శించి, ఆనకట్టల నిర్మాణం,నీటి సామర్థ్యం ,వాటి వినియోగం, సాగునీటి వల్ల లాభాలు గురించి విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్. హరిలాల్, ఎం. ప్రశాంత్, బాకారం చంద్రశేఖర్ , హరికాంత్, కాశయ్య, రమేష్, భవాని టీచర్ ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తా..

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 07 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, ప్రజల సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.

## డివిజన్ పరిధిలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ

- కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్



కాప్రా, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్): దేశంలో బిజెపి రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా పాలన కొనసాగిస్తుందని కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ అన్నారు. కాప్రా డివిజన్ నిర్మల్ నగర్ నుండి కందిగూడ వరకు రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ ని సోమవారం నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పిలుపుతో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పిలుపు మేరకు డివిజన్ ఇంచార్జి కొత్త అంజిరెడ్డి ఆధ్వర్యంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి కాప్రా డివిజన్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు నిర్మల్ నగర్ నుండి కందిగూడ ర్యాలీ నిర్వహించినట్లు వారు తెలిపారు. కాప్రా డివిజన్ నాయకులు కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అంటూ నినదిస్తూ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి వైస్ చైర్మన్ విఠల్ నాయక్ ,ఏఎంసీ మాజీ డైరెక్టర్ కొబ్బరినూనె నాగరాజు, డైరెక్టర్ పూర్ణ యాదవ్, పవన్ కుమార్, శ్రీకాంత్, మురళి రాజు, రాజన్ బాబురావు మల్లారెడ్డి పాల్గొన్నారు.

## వీర హనుమాన్ శోభాయాత్ర పోస్టర్ రిలీజ్



చేవెళ్ల, ఏప్రిల్ 07(నినాదం న్యూస్): ఈనెల 12న చేవెళ్ళ పట్టణంలో నిర్వహించే వీర హనుమాన్ శోభాయాత్రకు హిందువులు పెద్ద ఎత్తున తరలి రావాలని బీజేవైఎం జిల్లా నాయకులు కరుణాకర్ రెడ్డి కోరారు. సోమవారం చేవెళ్ల మండల పరిధి గుండాల గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నాయకులు శోభాయాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బీజేవైఎం జిల్లా నాయకులు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి కార్యకర్త నిష్ఠతో ధర్మం కోసం పనిచేయాని, హిందూ సంఘటితం కోసం నిర్వహించే వీర హనుమాన్ శోభాయాత్రలో హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొని హిందూ శక్తిని చాటాలన్నారు. పేద, ధనిక, నిమ్న ,అగ్ర వర్ణాల భేదం లేకుండా హిందువులంతా సంఘటితమై నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు శ్రీనివాస్, శ్రీశైలం, తిరుపతిరెడ్డి, బల్వంత్ రెడ్డి, కుమార్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## ఛలో గిరిజన సంక్షేమ భవన్‌కు పోనివ్వకుండా అడ్డుకున్న పోలీసులు



మహేశ్వరం, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్): లంబాడి హక్కుల పోరాట సమితి మరో పోరాటానికి సిద్ధమయింది. 2019-21 సంవత్సరానికి గాను ట్రైకార్ లో ఉన్న 219 కోట్లను వెంటనే మంజూరు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలని సోమవారం గిరిజన సంఘాలు చలో గిరిజన సంక్షేమ భవన్ పిలుపునిచ్చాయి. ఇందుకుగాను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ను కడ్తాల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ గిరిజనులకు రావలసిన పెండింగ్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించి హడావిడి చేస్తుందని మండిపడ్డారు. గత ప్రభుత్వం ట్రైకార్ సంస్థ ద్వారా 2019-21 సంవత్సరంల్లో గిరిజన యువతి యువకుల నుండి వేలాది దరఖాస్తులు స్వీకరించి అందులో నుండి 30 వేల మందిని లబ్ధిదారులుగా గుర్తించిందని తెలిపారు. వారి ఖాతాల్లో జమ చేయడానికి 219 కోట్ల రూపాయల చెక్కును రెడీ చేసి ఆర్థిక శాఖకు పంపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెంటనే పెండింగ్ బిల్లులు ఇస్తామని హామీ ఇవ్వడంతో సంతోషపడ్డారని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాస్ పేరుతో 30 వేల మంది గిరిజన యువతి యువకులను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.

# పర్యాటక కేంద్రాలుగా పటాన్‌చెరు చెరువులు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- అభివృద్ధి, సుందరీకరణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్): పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని తిమ్మక్క చెరువు, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి గ్రామ పరిధిలోని ఎంక చెరువులను హెచ్ఎండిఏ ద్వారా 10 కోట్ల 78 కోట్ల లక్షల రూపాయలతో పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఉదయం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి రెండు చెరువుల వద్ద సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..



శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు, ముత్తంగి పరిధిలో ప్రజలకు ఆహ్లాద కేంద్రాలుగా ఉండేందుకు చెరువులను సుందరీకరణ చేపడుతున్నామని తెలిపారు. ప్రతి చెరువు కట్ట పైన సెంట్రల్ లైటింగ్ సిస్టం, గ్రీనరీ, వాకింగ్ ట్రాక్, పిల్లలు ఆడుకునేందుకు పార్క్, తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అతి త్వరలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. నిధులు సరిపోని పక్షంలో సి ఎస్ ఆర్ ద్వారా మరిన్ని నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, హెచ్ఎండిఏ చెరువుల విభాగం డి ఈ రామకృష్ణ, ముత్తంగి మాజీ సర్పంచ్ ఉపేందర్, తెల్లాపూర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ పటాన్చెరువు పట్టణ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కుమార్ గౌడ్, సిల్వేరి శ్రీనివాస్, మేరాజ్ ఖాన్, కిట్టు, రామకృష్ణ, యాదయ్య, ప్రభాకర్ గుప్తా, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, అంజాద్ పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి


- సంబంధిత అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్07(నినాదం న్యూస్): జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 82 ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు



ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజాభవన్ నుండి ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను త్రిప్పి పంపే సందర్భంలో ఎందుకు త్రిప్పి పంపుతున్నారో వివరంగా సమాచారమిస్తూ దరఖాస్తుదారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి పెద్దపీట



- చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి భీం భరత్

చేవెళ్ల, ఏప్రిల్ 07(నినాదం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ అన్నారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గం మన బాద్ మండలం అజీజ్ నగర్ ఆయన నివాసంల చేవెళ్ళ నియోజక వర్గంలోని ఆయా గ్రామాల ముఖ్య మంత్రి సహాయ నిధి కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు మంజూరైన రూ11,25,000)రూపాయలు పదకొండు లక్షల ఇరువై ఐదు వేలు విలువ గల 16 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మొయినాబాద్ మండల అధ్యక్షులు మానయ్యా గారు , దామర్లపల్లి మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య , ఫిషర్ మన్ మండల అధ్యక్షులు బిక్షపతి , శంకర్ పల్లీ మండల వైస్ ప్రెసిడెంట్ నసీరుద్దీన్ , యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ప్రసాద్ , నవాబ్ పెట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్ , కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , రాములు, శరత్ రెడ్డి , ఇంద్ర సీన రెడ్డి , ప్రశాంత్ రెడ్డి , శశి కాంత్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ రెడ్డి , షాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య , తిరుమలాపూర్ బందయ్య , సర్దార్ నగర్ గ్రామ అధ్యక్షులు నవీన్ , మరియు తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## లేబర్ యూనియన్ మహాసభలను విజయవంతం చేయండి

- ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు రామస్వామి

చేవెళ్ల, ఏప్రిల్ 07(నినాదం న్యూస్): చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని లేబర్ అడ్డా దగ్గర ఈనెల 21, 22వ తేదీలలో శంషాబాద్ పట్టణ కేంద్రంలో జరిగే తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నాలుగవ మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి హాజరై మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని కార్మికులతో కలిసి విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో నిర్మాణరంగం చాలా కీలకమైనది అని ఈ రంగంలో దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా కార్మికులు పనిచేస్తున్నారని ఈ కార్మికులకు సమగ్రమైన సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని ఏఐటీయూసీ నిర్వహించిన పోరాటాల ఫలితంగా 1996 లో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును తీసుకురావడం జరిగిందని తెలిపారు రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాలుగా సంక్షేమ బోర్డుకు పాలకవర్గం లేకుండా కార్మిక శాఖ అధికారులతో చట్టాన్నికి విరుద్ధంగా నడుస్తుంది అని ప్రభుత్వం వెంటనే



స్పందించి సంక్షేమ బోర్డుకు పాలకవర్గం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ రంగంలో పని చేసే లక్షణాలు మంది కార్మికుల్ని సంక్షేమ బోర్డులో సభ్యులుగా నమోదు చేసి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు పెన్షన్ తో సహా అడ్డాల దగ్గర ఐదు రూపాయలకే భోజనం మొబైల్ టాయిలెట్స్ షెడ్డు లు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈనెల 21వ తేదీన శంషాబాద్ పట్టణ కేంద్రంలో భారీ ప్రదర్శన,బహిరంగ సభ ఉంటుందని ఈ బహిరంగ సభకు భవన నిర్మాణ రంగ కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం మండల పార్టీ కార్యదర్శి ఏం సత్తిరెడ్డి మండల అధ్యక్షుడు శివ ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల బి ఓ సి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీను రామచందర్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామునికి పట్టాభిషేకం




అల్వాల్, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్): టెంపుల్ అల్వాల్‌లోని హరిదాసు మంటపంలో శ్రీ సీతారామ వసంత నవరాత్రి ఉత్సవంలో భాగంగా సోమవారం పూర్ణాహుతి శ్రీరాములవారికి పట్టాభిషేకం గావించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సీతారామ సంకీర్తన సంఘం వారిచే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.అన్న ప్రసాద వితరణ గావించారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవ సభను జయప్రదం చేద్దాం

- అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు

మహేశ్వరం ఏప్రిల్ 7 (నినాదం న్యూస్): అచ్చంపేట ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తి గ్రామంలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభను జయప్రదం చేద్దామని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లిగువ్వల బాలరాజులి గారు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని తన నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. నాడు తెలంగాణ కోసం ప్రత్యేక ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు మన కేసీఆర్ గారు అనీ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అన్ని విధాలుగా మన రాష్ట్రాన్ని దేశంలోని అగ్రగామిగా నిలిపారని గుర్తు చేశారు. రాబోయే స్థానిక ఎలక్షన్లో ముఖ్యమంత్రి సొంత గ్రామం నుండి టిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని అక్కడి నుండే గెలుపును ప్రారంభిస్తామని అన్నారు. రాబోయే రోజులో గ్రామపంచాయతీ నుండి



మొదలు పెట్టుకుని జిల్లా స్థాయి వరకు మీరే పాలకులుగా ఉండాలని నా ఆలోచన ఉమామహేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును తీసుకొస్తే ఇప్పటివరకు తట్టెడు మట్టి కూడా తీయని పరిస్థితి కాంగ్రెస్ పార్టీది, స్థానిక ఎమ్మెల్యే ది. కార్యకర్తలు ఎవరు కూడా కేసులకు భయపడకండి మీకు అంతా కూడా నేను, టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం కల్పించారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ గౌడ్, సీనియర్ నాయకులు అమీనొద్దీన్, కేటీ తిరుపతయ్య, అచ్చంపేట PACS చైర్మన్ మందా రాజిరెడ్డి, నాయకులు రాంబాబు నాయక్, కరుణాకర్ రావు, నాగరాజు, కొత్త రవీందర్ రావు, సత్తూ భూపాల్ రావు, గణేష్ రావు, రమేష్ రావు, అంతటి శివ, కుత్బుద్దీన్, ఆంకూరి అంజి, రవీందర్ రెడ్డి, చెన్నకేశవులు, మాధవచారి, శంకర్ మాదిగ, గంట్ల సురేష్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం పూర్తి భరోసా

- పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి (నినాదం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీకి చెందిన తొట్ల ప్రకాష్ కుమార్ కి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా, మంజూరైన రూ.42,000 ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందని తెలిపారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని తెలిపారు. అనంతరం వైద్య చికిత్సకి సహకారం అందించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె ఆర్ కె రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్‌లో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ 128 డివిజన్ లో జై బాపు, జై భీమ్, సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా వల్లభయ్ పటేల్ నగర్ నుండి వివేకానంద నగర్ వరకు చేపట్టిన పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ ఉస్మాషాకీర్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతి రెడ్డి,డివిజన్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం వివేకానంద నగర్ రేషన్ దుకాణంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం పేద ప్రజలకు కడుపు నిండా భోజనం అందించేలా సహకరిస్తుందన్నారు. కుల,మత,ప్రాంత,లింగ,ధనిక,పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు, బాధ్యతలు కల్పించిన ఈ గొప్ప రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. బీజేపీ పార్టీ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానపరచడం చాలా బాధాకరం అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో మాట్లాడి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో సన్నాహక సమావేశం,పాదయాత్రలలో బీజేపీ పార్టీ అసమర్థత పాలనపై కరపత్రాలను పంపిణీ చేస్తామన్నారు. డివిజన్ స్థాయి,మండల స్థాయి, బూత్ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పండరి రావు, మహిళ అధ్యక్షురాలు కమల,మైనారిటీ ప్రెసిడెంట్ మహమ్మద్ అమీర్ సుల్తాన్,జేమ్స్, టిల్లు, నాగరాజు, అరుణ్, బిల్లా, పృథ్వి, నజీర్, విజయ్, నాగమణి, సరిత, రోజా, చెన్నమ్మ గార్లతో పాటు డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలివేంద్రాలు ఏర్పాటు ప్రశంసనీయం

- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



అల్వాల్, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్): వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటుచేసి ప్రజల దాహం తీర్చడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. ఓల్డ్ ఆల్వాల్ లో నేమూరి గణేష్ గౌడ్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు నేమూరి సాయిరాం గౌడ్ శ్రీ గురు దత్త పూజ స్టోర్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్. మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి నుంచి కాపాడుటకు ఈ చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని మైనంపల్లి, కార్పొరేటర్‌లు తెలిపారు. ప్రారంభోత్సవ సమయంలో చల్లటి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మ అశోక్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి ,సిఎల్ యాదగిరి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, రాజసింహారెడ్డి, బలవంత రెడ్డి, ఉదయ్ కుమార్, మధు, కృష్ణ గౌడ్, నాగేశ్వరరావు, సంజీవ కుమార్, అశోక్‌కుమార్ ,సాయి కుమార్, మల్లికార్జున్, వెంకటేష్, రమాదేవి, గాయత్రి, శశికళ పాల్గొన్నారు.

# బండి సంజయ్‌కి చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వంతో అనుమతి ఇప్పించాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్తశుద్ధి బిసి రిజర్వేషన్ తో స్పష్టమయ్యింది
- నీకు మంత్రి పదవి కేంద్ర పార్టీ నిర్ణయం వల్ల రాలేదా
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్



కరీంనగర్, ఏప్రిల్ 7(నినాదం న్యూస్): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రవర్తిస్తున్న తీరు ఉట్టికి ఎగరలేనమ్మ ఆకాశంను అందుకోవాలని చూసినట్టు ఉందని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు.స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ అభివృద్ధి చేత కాదు కానీ ఎప్పుడు ఏదో ఒక వివాదాస్పద వ్యాఖ్యలు మాట్లాడి వార్తల్లో ఉండాలని చూస్తాడని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పై బండి సంజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు.బండి వ్యాఖ్యలను చేస్తుంటే కెసిఆర్ రాసి పంపిన స్క్రిప్ట్ ను చదువుతున్నట్లు ఉందని గతంలో బండి బిజెపి అధ్యక్షుడి గా ఉన్నప్పుడు అవసరం లేకున్నా కరీంనగర్ లోని గల్లీలో ఉన్న బిజెపి ఆఫీస్ లో బండి నిరాహార దీక్ష చేపడితే నిరాహార దీక్ష చేపట్టిన రెండు గంటలకే అప్పటి కెసిఆర్ ప్రభుత్వం గ్యాస్ కట్టర్లతో ఫైర్ ఇంజన్లతో హంగామా చేశారని అరుణ బండికి మైలేజ్ రావాలని మ్యాచ్ ఫిక్సింగ్‌తో జరిగినట్లు ఉందని అన్నారు. అదే విధంగా ఇప్పుడు బండి మళ్లీ బిజెపి అధ్యక్షుడు కావాలని కెసిఆర్,బండి ఆడుతున్న నాటకంలాగా ఉందని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.బిజెపిని బండి జనతా పార్టీ చేసుకో మాకు అభ్యంతరం లేదు కానీ మా నాయకుల చిత్త శుద్ధి పై మాట్లాడితే ఊరుకునేది లేదని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్రంలో కుల గణన చేసి బిసి రిజర్వేషన్ కు శాసన సభలో బిల్లు ఆమోదం చేపించిన ఘనత మా నాయకులదని నీకే మాత్రం చిత్త శుద్ధి ఉన్నా కేంద్ర ప్రభుత్వంచే అనుమతి ఇప్పించాలని డిమాండ్ చేశారు.జాతీయ పార్టీ అయిన బిజెపిలో జాతీయ స్థాయిలో నిర్ణయం లేకుండానే మీకు మంత్రి పదవి వచ్చిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించడానికి మీరెవరు అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ యొక్క సింపుల్ సిటీని చూసి నేర్చుకోండి గాని అనవసరంగా విమర్శిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సహించరని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎండీ తాజ్, కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, వర్ల పద్మ,జీడి రమేష్, సాయిరాం, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మసూద్ ఖాన్, జబీర్, భారీ, వాసు, శ్రీధర్ రెడ్డి, కీర్తికుమార్ పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట ఆలయ పాలకవర్గాన్ని సన్మానించిన ప్రణవ్

- బ్రహ్మోత్సవాన్ని బ్రహ్మాండంగా నిర్వహించారు
- ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావుకు ప్రశంసలు



జమ్మికుంట, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్) : అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆలయ కమిటీని సోమవారం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ సింగాపురంలోని తన నివాసంలో వారిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, తక్కువ సమయంలో కమిటీ బాధ్యతలు తీసుకున్నప్పటికీ సీతారాముల కళ్యాణం వేడుకలను ఘనంగా నిర్వహించినందుకు వారికి అభినందనలు తెలిపారు. లక్షలది మంది భక్తులు హాజరైన ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకున్నప్పటికీ స్థానికంగా ఉన్న కమిటీ సభ్యులు సహకారం ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి అందించిన సహకారం మరువలేనిది అని ఆయన అన్నారు. అనంతరం దేవాలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావును ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో ఇదే ఉత్సాహాన్ని కొనసాగిస్తూ కార్యక్రమాలను నిర్వహించాలని మీకు అండగా ప్రభుత్వం మేము ఉంటామని ఆయన వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్, ఏప్రిల్ 7(నినాదం న్యూస్): కరీంనగర్ పట్టణం అశోక్ నగర్ పరిధిలోని బొమ్మ వెంకన్న చౌరస్తా, నాకా చౌరస్తాలో బీ.శే. గొట్టిముక్కుల అనసూయ, సత్యనారాయణ జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన చలివేంద్రాలను సోమవారం రోజున కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ కార్పొరేటర్లు గొట్టిముక్కుల ఉమారాణి వెంకటరమణ , వంగలపవన్ , దురిశెట్టి అనూప్, బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్, తుకుసాయి డివిజన్ ప్రముఖులు, బిజెపి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 40 సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదు



కరీంనగర్, ఏప్రిల్ 7(నినాదం న్యూస్): కరీంనగర్ నగరపాలక సంస్థ కు ముఖద్వారం , పట్టణ ప్రారంభ ప్రాంత కాలనీ 6వ డివిజన్ అల్గునూరు , శ్రీ వెంకటేశ్వర కాలనీ, కరీంనగర్- హైదరాబాద్ రాజీవ్ రహదారికి సమీప ప్రాంతం, అనేక ప్రభుత్వ కార్యాలయాలు కలిగి ఉన్న ముఖ్యమైన ఏకైక ప్రధాన రహదారి నిర్లక్ష్యానికి గురవుతుందని, 40 సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని , ఇట్టి రోడ్డును రెండు వరుసల రహదారిగా మార్చడానికి చర్యలు తీసుకుని , ఇక్కడి ప్రాంతంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ను ఏర్పాటు చేయాలని కోరుతూ, సోమవారం రోజున జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ అధ్యక్షులు చిందం సత్యయ్య, ప్రధాన కార్యదర్శి బొంతల కళ్యాణ్ చంద్రలు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో శ్రీ వెంకటేశ్వర కాలనీతో పాటు, హస్నేన్ నగర్, క్రిస్టియన్ కాలనీ , వినాయక నగర్, చేపల కాలనీ , తమిళ కాలనీలు ఉన్నాయని తమ ప్రాంతంతో పాటు ఆయా ప్రాంతాలకు వెళ్లడానికి ఉన్న ఏకైక ముఖ్యమైన ఇట్టి ప్రధాన రహదారి వెంట, ఎల్‌ఎండి కాలనీ కార్యాలయాలు, అలుగునూరు విద్యుత్ సబ్ స్టేషన్, పే అండ్ అకౌంట్ ఆఫీస్ , భూగర్భ జల శాఖ, మండల విద్యాధికారి కార్యాలయం, టీచర్ ట్రైనింగ్ సెంటర్ , మానసిక వికలాంగుల పాఠశాల , బీసీ రెసిడెన్షియల్ హాస్టల్ లాంటి ఎన్నో ముఖ్యమైన కార్యాలయాలు, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి , శ్రీ రామసాయిదేవాలయం ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు కలిగి ఉండి , అన్ని ప్రాంతాలను కలిపే విధంగా కాలనీ ప్రధాన రహదారి ఉండటంతో అనుదినం ఇక్కడి నుండి ఇతర ప్రాంతాలకు రాకపోకలు కొనసాగించే వారు అధికంగా ఉంటారని తెలిపారు. కాని కాలనీ ప్రధాన రహదారి మాత్రం నేడు కేవలం 10 ఫీట్ల వెడల్పుతో ఉండి, కంకర తేలిపోయి , రహదారి చుట్టూ దట్టమైన చెట్లు, పిచ్చి మొక్కలతో రోడ్డు కమ్ముకపోయి ప్రమాదకరంగా మారిందని తెలిపారు. దీంతో వాహనదారులు ప్రజలు రాకపోకలు కొనసాగించడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని, దీనికి తోడు రాత్రివేళ ఇక్కడి ప్రాంతంలో వీధి దీపాలు లేకపోవడంతో స్థానిక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని చెప్పారు . ముఖ్యమైన ఇట్టి రహదారిని అభివృద్ధి చేయాలని గత ఐదు సంవత్సరాలుగా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## అపర భద్రాద్రిలో ఘనంగా శ్రీరామ పట్టాభిషేకం



జమ్మికుంట, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్) : అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో రామలవారి పట్టాభిషేక మహోత్సవం అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య సోమవారం నిర్వహించారు. ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి పట్టాభిషేకం మహోత్సవం సందర్భంగా ఆలయంలోని ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయం చుట్టూ పల్లకి సేవలు నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపం వద్ద సీతారామచంద్ర స్వామి పట్టాభిషేక మహోత్సవాన్ని ఆలయ ప్రధాన పూజారులు శేషం రామాచార్యులు వంశీధర్ ఆచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణల మధ్య వందలాదిమంది భక్తులు వీక్షిస్తుండగా కనుల పండుగ నిర్వహించారు. సీతారామచంద్రస్వామి పట్టాభిషేకం మహోత్సవాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాలలోని ప్రజలు భారీగా తరలివచ్చి పట్టాభిషేక మహోత్సవం జరుగుతుండగా జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ రామ భక్తిని చాటుకున్నారు. దేవాలయ ఆవరణలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు కందుల సుధాకర్ పలువురు డైరెక్టర్లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అవహేళన చేస్తుంది

### దేశాయ్ పల్లిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొన్న ప్రణవ్





జమ్మికుంట, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్) : భారత రాజ్యాంగాన్ని బిజెపి అవహేళన చేస్తుందని రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ అన్నారు. జై బాపు జై భీమ్ జై సమ్ దాన్ పరిరక్షణ యాత్ర వీణవంక మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా ప్రణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, పార్లమెంటు లో బిజెపి నేతలు రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో బిజెపి పార్టీని భూస్థాపితం చేసే విధంగా కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని భారత రాజ్యాంగాన్ని పరిరక్షించేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. దేశాయిపల్లిలో నిర్వహించిన పాదయాత్రలో గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొని ప్రణవ్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి వీణవంక మండలాధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి పలువురు కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన కేమాగ్స్ అధ్యక్షురాలు డాక్టర్ స్వేతి అనూప్





కోరుట్ల నినాదం న్యూస్ :( ఏప్రిల్ 7): ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణ కింగ్స్ గార్డెన్ లో కోరుట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. కోరుట్ల వైద్య శిబిరాన్ని పట్టణ సీనియర్ వైద్యులు ఎన్నమనేని స్వేతి అనూప్ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సందర్శించి మాట్లాడుతూ కోరుట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు ఇలాంటి వైద్య శిబిరాలు ముందు ముందు మరెన్నో నిర్వహించాలని కోరారు ఎలాంటి అవసరం ఉన్నా తాను అన్ని విధాలా అండగా ఉంటానన్నారు అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రతి పేదవాడికి వైద్య ఖర్చులు అందిస్తున్నామని, ఇప్పటివరకు కోరుట్ల నియోజకవర్గంలో రెండు కోట్ల రూపాయల వరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు కోరుట్ల పట్టణ సీనియర్ వైద్యురాలు కేమాగ్స్ అధ్యక్షురాలు స్వేతి అనూప్ రావు మాట్లాడుతూ ఇందులో ఆడవారికి బ్రెస్ట్ క్యాన్సర్, షుగర్ టెస్ట్, హిమగ్లోబిన్, బోన్ డెన్సిటీ, ఈసీజీ, డెంటల్, గైనకాలజీ పరీక్షలు చేశామని ఇందులో సుమారుగా 1000 మంది పాల్గొని పరీక్షలు చేసుకున్నారని వచ్చిన వారికి ఐ ఎం ఏ తరుపున ఉచితంగా మందులు ఇచ్చామన్నారు. అనంతరం వచ్చిన డాక్టర్లకు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఐఎంఏ వైద్యులు డాక్టర్ అనూప్ రావు డాక్టర్ రేగొండ రాజేష్, డాక్టర్ జోష్న డాక్టర్ శృతి డాక్టర్ అనురాధ జగదీశ్వర్ డాక్టర్ దీప్తి డాక్టర్ అవినాష్, డాక్టర్ వేణుగోపాల్ డాక్టర్ మధుశ్రీ డాక్టర్ పోహ్లా నరేష్ డాక్టర్ ముక్కు ఇంద్రనీల్ డాక్టర్ గీత ఇంద్రనీల్ డాక్టర్ అనురాగ్ డాక్టర్ మహదేవ్ డాక్టర్ రమేష్ డాక్టర్ గుండ్ల శిరీష అన్వేష్ డాక్టర్ మనోహర్ డాక్టర్ సోమేష్ కోరుట్ల పట్టణానికి చెందిన వైద్యులు మాజీ కౌన్సిలర్లు స్థానిక నాయకులు జమాత్ ఇస్లామీ హిందూ ఉమెన్స్ వింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్





జమ్మికుంట, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్): జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంత ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పూర్తిచేసిన విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్స్ బేసిక్ పై ఉచిత కంప్యూటర్ శిక్షణ కోర్సును కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్ సోమవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి ఆధునిక సాంకేతిక కాలంలో కంప్యూటర్ విద్యకు చాలా ప్రాధాన్యత ఉందన్నారు. నెల రోజులపాటు ఈ ఉచిత శిక్షణ కొనసాగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఓదెలు కుమార్ , కంప్యూటర్ విభాగం ఇంచార్జ్ వి కిరణ్ కుమార్ అధ్యాపకులు డాక్టర్ గణేష్ ,శ్యామల ఉమ కిరణ్ ,డాక్టర్ సుప్య ,డాక్టర్ రవి ప్రకాష్ రావు ,డాక్టర్ ఈ రవి ,శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రమేష్ ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ బకాయి నిధులను విడుదల చేయాలి

**ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన యాదగిరి శేఖర్ రావు, ట్రస్మా రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, బాస్ పాఠశాలల సంఘం రాష్ట్ర కార్యదర్శి**



కరీంనగర్, ఏప్రిల్ 7(నినాదం న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా 33జిల్లాల్లో దాదాపు 180 బెస్ట్ అవైలబుల్ స్కూలు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రైవేట్ స్కూల్లో విద్య అభ్యాసం కొరకు నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్లో మొత్తం 25వేల మంది చదువుకుంటున్నారు. ఇందులో 18వేల మంది ఎస్సీ క్యాటగిరీ, 7వేల మంది ఎస్టీ క్యాటగిరీ విద్యార్థులున్నారు. ఎస్సీ హరిజనులకు 12వేల హాస్టల్ సీట్లు, డే స్కాలర్ 6వేల సీట్లు, ఎస్టీ గిరిజనులకు 7వేల సీట్లు, గత రెండు సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ పాఠశాలల ఫీజు బకాయి నిధులు విడుదల కాకపోవడంతో ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ కరస్పాండెంట్లు ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జిల్లా ప్రజావాణిలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ట్రస్మా రాష్ట్ర గౌరవాధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఇప్పటికీ 2సంవత్సరాల నుండి 200 కోట్ల నిధులు విడుదల చేయాల్సి ఉందని కాంగ్రెస్ ప్రభుత్వంలో వున్న మంత్రులు, ఎమ్మెల్యేలు తమకు అనుకూలంగా ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్లకు కేవలం 50కోట్లు మాత్రమే నిధులు కేటాయింపులు చేసుకున్నారని, ఇంకా 150 కోట్లు నిధులు మంజూరు చేయాల్సి ఉందని ఇప్పటికీ జాడే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పాఠశాలలో చదువుతున్నటి హరిజన, గిరిజన పిల్లలే కాబట్టి ఇలాంటి తారతమ్యాన్ని చూపించడం తగదని, పేద విద్యార్థులకు లబ్ది చేకూర్చే ఇలాంటి పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం శోచనీయం అని అన్నారు. ఇది విద్యా వ్యవస్థకు గొడ్డలి పెట్టు లాంటిదని, ఇప్పటికైనా 150కోట్ల నిధులను విడుదల చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని వారు అన్నారు. ఫీజు బకాయిల విడుదల కోసం రాష్ట్ర మంత్రులను ఎవరిని కలిసిన కూడా ప్రయోజనం లేకుండా పోయిందని, గత రెండు సంవత్సరాలుగా హాస్టల్ విద్యార్థుల కోసం చేసిన అప్పులకు వడ్డీ చెల్లించలేక, బిల్డింగ్ రెంట్లు కట్టలేక, ఉపాధ్యాయుల జీతాలు చెల్లించలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని యాదగిరిశేఖర్‌రావు అన్నారు.

## ఘనంగా జివి రామకృష్ణారావు జన్మదిన వేడుకలు



కరీంనగర్, ఏప్రిల్ 7(నినాదం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కరీంనగర్ నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరి శంకర్ సోమవారం రోజున మానకొండూరు లోని వారి నివాసంలో కలిసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జీవి రామకృష్ణ రావును గజమాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొని మిఠాయిలను తినిపించు కున్నారు. నగర బిఆర్ అధ్యక్షుడు చల్ల హరి శంకర్ మాట్లాడుతూ, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మరింత ఉన్నతపదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చల్ల హరి శంకర్ వెంట కరీం నగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ బండారు వేణు, మాన కొండూరు మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్,మండల యూ త్ అధ్యక్షులు అపప శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు యాదగిరి. సీనియర్ నాయకులు నెల్లి శంకర్, గడ్డం నాగరాజు, మానకొండూరుకు సంబంధించిన నాయకులు పాల్గొన్నారు.

## సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి





కరీంనగర్, ఏప్రిల్ 7(నినాదం న్యూస్): జై బాపు,జైభీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర రాంనగర్ టెలిఫోన్ క్వార్టర్స్ నుండి ప్రారంభమై 14,15,37,55,56,59,60 డివిజన్ల మీదుగా ముఖరంపుర జ్యోతిబా పూలే గ్రౌండ్ వరకు కొనసాగింది.ఈపాదయాత్రను ఉద్దేశించి సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, డా.బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అందరికి సమాన హక్కులు కల్పించి ప్రజా జీవితాల్లో వెలుగులు నింపిందని దాన్ని కొన్ని పార్టీలు మారుస్తాం అని చెప్పి పార్లమెంట్ సాక్షిగా వ్యాఖ్యానాలు చేస్తున్నాయని ఆ పార్టీలను ఖండించాలని రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.అదే విధంగా వంద సంవత్సరాల క్రితం అంటే 1995 లో మహాత్మా గాంధీ జాతీయ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడుగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా స్వాతంత్ర్యం కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టారని ఇది నేటి తరానికి తెలువాల్సిన అవసరం ఉందని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ పాదయాత్ర అన్ని డివిజన్లు పూర్తి అయ్యేంతవరకు కొనసాగుతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్,తాజుద్దీన్,మల్లికార్జున రాజేందర్, మెన్నార్ర్ రాంరెడ్డి, ఇరుమళ్ళ మల్లేశం,పెద్దిగారి తిరుపతి కొట్టె ప్రభాకర్,కర్ర రాజశేఖర్, గౌడ్,శ్రీనివాస్,తమ్మిడి ఎల్లా,జ్యోతిరెడ్డి,కీర్తి కుమార్,రాజశేఖర్,జూపాక సుదర్శన్,మూల జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలి

- అభిశ్రీ ఫౌండేషన్ చైర్మన్ ఆవుల వెంకటేశ్వర్లు
- కార్యాలయం ప్రారంభించిన వెంకటేశ్వర్లు



జమ్మికుంట, మార్చి 7 (నినాదం న్యూస్): వికలాంగులకు, దివ్యాంగులకు, నిరుపేద విద్యార్థులకు, వితంతువులకు ఆదుకోవడానికి, నిరుద్యోగులకు యువతకు ఉపాధి కల్పించడం కోసం వారికి అండగా ఉండటానికి గొప్ప లక్ష్యంతో అభిశ్రీ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్లు అన్నారు. జమ్మికుంట పట్టణంలోని హెచ్ పి పెట్రోల్ పంపు సమీపం లో బ్రాంచ్ కార్యాలయాన్ని సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అభి శ్రీ ఫౌండేషన్ చైర్మన్ ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ఫౌండేషన్ ఏర్పాటు చేసినప్పటి నుండి సుమారు 4 వేల మంది వికలాంగులకు, దివ్యాంగులకు సేకరించి ఉచిత భోజనం, వసతి కల్పించి విద్యతో పాటు కంప్యూటర్ శిక్షణ నేర్పించి ఎదిరికి ఉద్యోగ అవకాశం కల్పించి సమాజంలో గౌరవంగా తల ఎత్తుకొని తిరిగేలా తయారు చేశామన్నారు. అదే విధంగా అనేక సేవా కార్యక్రమాలు అభి శ్రీ ఫౌండేషన్ చేస్తుందన్నారు. ఈ ప్రాంతంలోని టీం లీడర్స్ మరింత సేవ చేయాలని గొప్ప సంకల్పంతో జమ్మికుంటలో తమ బ్రాంచ్ కార్యాలయం ప్రారంభించడం అభినందనీయం అని అన్నారు.అభి శ్రీ ఫౌండేషన్ కుటుంబ సభ్యులను అందరినీ అభినందించారు. అనంతరం అర్హులైన టీం లీడర్స్ నీ శాలువాలతో ఘనంగా సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీమ్ లీడర్ పాషా, కో - ఆర్డినేటర్ బైరి సత్యం, దీకొండ రాజేందర్, మరియా ల్యాడ్ బాబాజీ, ప్రదీప్ పాటు సుమారు 50 మంది టీమ్ లీడర్స్ పాల్గొన్నారు.

## శ్రీ మహంకాళి అమ్మవారి పునర్నిర్మాణ కోసం ఆర్థిక సాయం



అల్గునూర్, ఏప్రిల్7 (నినాదం న్యూస్) : మచ్చ బొల్లారం డివిజన్లోని దొడ్డిలి బజార్ గల శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ కోసము రూపాయలు 100116 చెక్కును మచ్చ బొల్లారం డివిజన్ భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ కంచ్చు రాజిరెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాచర్ల శ్రీనివాస్, అజయ్ రెడ్డి, కర్ర శ్రీ, బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## నాసిరకం కలుపు మందుతో రైతుకు నష్టం

### - విచారించిన వ్యవసాయ అధికారులు




నేరెడువర్ల ఏప్రిల్ 07(నినాదం న్యూస్): జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు హుజూరాబాద్ నగర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకుడు రవి నేరేడుచర్ల మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో కలుపు మందు కొట్టడం వలన నష్టపోయిన రైతును సంబంధిత డీలర్‌ని పిలిపించి విచారణ చేపట్టారు. గత వారం మండల వ్యవసాయ అధికారి జావేద్ విచారణ చేపట్టి నివేదికను జిల్లా అధికారికి పంపారు.సోమవారం జిల్లా అధికారి ఆదేశాల మేరకు సంబంధిత రైతు,శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ షాపు యజమాని మునిరెడ్డి వెంకటరెడ్డిని పిలిపించి విచారించారు.వాస్తవాలు తెలుసుకొని నివేదికను జిల్లా అధికారికి పంపనున్నట్లు వారు తెలిపారు.

## ప్రతి రోజూ ఈ ఒక్కటి తినండి.. యవ్వనంగా కనిపిస్తారు..! అస్సలు మిస్సవ్వకండి..!



బ్రోకోలీలో విటమిన్, విటమిన్, విటమిన్, విటమిన్‌లతో పాటు బీటా కెరోటిన్, ఫైటోన్యూట్రియెంట్స్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.ఇవి శరీరంలో టాక్సిన్లు తొలగించడంలో సహాయపడతాయి. చర్మ కణాల పునరుత్పత్తి ప్రక్రియను వేగవంతం చేస్తాయి. దాంతో చర్మం తాజాగా, మెరిసేలా కనిపిస్తుంది.బ్రోకోలీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని సూర్యకాంతి కారణంగా కలిగే హానికర ప్రభావాల నుండి కాపాడతాయి. అల్ట్రావయలెట్ రేడియేషన్ వల్ల చర్మం గోధుమగా మారడం, మచ్చలు రావడం వంటి సమస్యలను తగ్గించడంలో ఇది సహాయకరంగా ఉంటుంది.బ్రోకోలీలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అందుకే ఇది చర్మానికి తేమను అందిస్తుంది. వేసవిలో పొడిగా మారే చర్మాన్ని మృదువుగా, మెత్తగా ఉంచుతుంది. దీని తినడం వల్ల చర్మంపై పొడిబారడం తగ్గి, సహజ మెరుపుతో మెరిసిపోతుంది.బ్రోకోలీలో విటమిన్ %ఖ% సమృద్ధిగా ఉంటుంది. ఇది చర్మంపై ఉండే నల్ల మచ్చలు, మొటిమల మచ్చలు, గాయం మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. సహజమైన ప్రక్రియ ద్వారా చర్మాన్ని క్రమంగా శుభ్రంగా చేస్తుంది.బ్రోకోలీలో ఉండే బీటా కెరోటిన్ చర్మానికి ఆరోగ్యాన్ని అందిస్తుంది. ఇది చర్మ కణాలను పునరుత్పత్తి చేయడంలో తోడ్పడుతుంది. దాంతో చర్మం ఉజ్వలంగా మారుతుంది. వయస్సు పెరిగినా చర్మం యవ్వనంగా కనిపించడానికి ఇది సహాయపడుతుంది.బ్రోకోలీలో ఉండే విటమిన్ %ూ% చర్మంపై ఉండే అధిక ఆయిల్ ఉత్పత్తిని నియంత్రిస్తుంది. ఎక్కువ జిడ్డు ఉన్నవారికి ఇది సహాయపడుతుంది. అదే సమయంలో చర్మం పొడిబారకుండా కూడా చూస్తుంది. ఇది ఒక విధంగా బ్యాలెన్స్‌డ్‌గా చర్మాన్ని ఉంచుతుంది.ప్రతి రోజు ఆహారంలో బ్రోకోలీని చేర్చడం వల్ల చర్మానికి మేలు మాత్రమే కాకుండా.. మొత్తం శరీర ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. ఇది ముడిగా, సలాడ్‌లా, లేదా తక్కువ ఉప్పుతో వేసి పక్క వంటకంగా తినవచ్చు. బ్రోకోలీ వల్ల చర్మం కాంతివంతంగా మారడమే కాదు.. వయస్సు ప్రభావాలు ఆలస్యం అవుతాయి.





# సమ్మర్ కేర్ పిల్లలు జాగ్రత్త..!







- ఎండాకాలంలో విజృంభించనున్న వ్యాధులు
- ఆటలమ్మ, కామెర్లతో పొంచి ఉన్న ప్రమాదం
- పిల్లలకు జాగ్రత్తలు మేలంటున్న వైద్యులు
- అప్రమత్తతతోనే ఆరోగ్యం పదిలం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఎండలు మండుతున్నాయి. ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. మరోవైపు సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదాలున్నాయి. వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో జ్వరం, జలుబు, అతిసారం, విరేచనాలు, డయేరియా, ఆటలమ్మ (చికెన్ ఫాక్స్), కామెర్లు వంటి వ్యాధులు సోకే ప్రమాదాలున్నాయి. ఈ నేపథ్యంలో పలు వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మారుమూల అటవీ గ్రామాల్లో ఆటలమ్మ( చికెన్ ఫాక్స్), కామెర్లు , హైపటైటిస్ లాంటి వ్యాధులు అధికంగా సోకుతాయి. అయితే ఈ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు పాటిస్తే మేలని వైద్యులు అంటు న్నారు. అప్రమత్తతతోనే ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకుం టామని వైద్య నిపుణులు చెబుతున్నారు. జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుంది

**కామెర్లు హైపటైటీస్..!**
నీరు, ఆహారం కలుషితం కావడం వల్ల ఈ వ్యాధి వస్తుం ది. ఇది కూడా వైరస్ వల్ల వ్యాప్తి చెందుతుంది.

**లక్షణాలు ఇవి..!**
వ్యాధి కనిపించడానికి వారం రోజుల ముందే ఆకలి తగ్గుతుంది. నోటికి రుచి తెలియదు. మూత్రం పచ్చగా రావడం, కళ్లు పచ్చబడతాయి. నోరు నాలుక కింద భాగంలో పచ్చదనం స్పష్టంగా కనిపిస్తుంది. కాలేయం పెరుగుతుంది. కడుపు కుడివైపు నొప్పిగా ఉంటుంది. వాంతులు కావచ్చు.

**జాగ్రత్తలివీ..!**
చికిత్స కంటే నివారణే సరైన మార్గం. నీరు ఆహారం కలుషితమైతే ఇది వస్తుంది. అందుకే కాచి వడబోసిన నీరు తాగాలి. పరిశుభ్రత పాటించాలి.

**అతిసారం.. నీళ్ల విరేచనాలు..!**
నీరు, ఆహారం కలుషితం కావడం వల్ల అతిసారం, నీళ్ల విరేచనాలు వంటి వ్యాధులు వస్తాయి. వైరస్, బ్యాక్టీరియా వల్ల కూడా అతిసారం రావొచ్చు. ఒక్కోసారి బ్యాక్టీరియా వల్ల కలరాతో విరేచనాలు, వాంతులు అవుతాయి.

**ఇవీ లక్షణాలు..!**
అతిసారం, నీళ్ల విరేచనాలు ఈ రెండింటి లక్షణాలు దాదాపు ఒక్కటే. అతిసారం వచ్చిన వారిలో వాంతులు అవుతాయి. నీళ్ల విరేచనాలు అయ్యేవారికి కావు. రెండు సందర్భాలలోను శరీరం నుంచి లవణాలు ఎక్కువ కోల్పోతారు. దీంతో రోగులు నీరసించిపోతారు. ఒక్కోసారి నాడి అందదు. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటే మూత్రమే రాకపోవచ్చు.

**ముందు జాగ్రత్తలు..!**
కాచి వడ పోసిన నీరు తాగాలి. మట్టి కుండలో నిల్వ ఉంచిన నీటిని ఉపయోగించవద్దు. వ్యక్తిగత పరిశు భ్రత పాటించాలి. మల విసర్జనకు ముందు తర్వాత తప్పని సరిగా సబ్బుతో చేతులు కడుక్కోవాలి. పాత్రలను మట్టితో కడగవద్దు. సబ్బుతో మాత్రమే కడగాలి.

**ఆటలమ్మ (పొంగు, చికెన్ ఫాక్స్)..!**
సాధారణంగా ఈ వ్యాధి చిన్న పిల్లల్లో కనిపిస్తుంది. గాలి ద్వారా వ్యాప్తి చెందే ఈ వ్యాధి ఒకరిలో కలిపించిందంటే మరొకరికి సోకే అవకాశం ఉంటుందిజ దీన్ని ‘ సెకండరీ అటాక్ రేట్’ అని వ్యవహరిస్తారు. ఈ సమయంలో కుటుంబ సభ్యులకు, పరిసరాల్లోని పిల్లలకు వ్యాధి సంక్రమించే ప్రమాదం ఉంటుంది.

**ఇవి లక్షణాలు..!**
శరీరం నిండా దద్దుర్లు (పొంగు) వంటివి రావడం. కాస్తంత జ్వరంతో పాటు తల, వెన్ను, గొంతునొప్పి ఉండవచ్చు. ఈ దద్దుర్లు శరీరం పైనే గాక అన్న వాహిక సేగు లోపల కూడ వస్తాయి.

**జాగ్రత్తలు..!**
గాలి ద్వారా ఇతరులపై సోకే అవకాశం ఎక్కువే. వ్యాధి సోకిన వారు మూడు వారాలు విధిగా ఉండాల్సిందే. శరీరంపై వ్యాధి తగ్గిన తద్దుర్లు తగ్గేవరకు తేలికపాటి ఆహారం తినాలి. చిన్నపిల్లల్లో ఇన్ఫెక్షన్లను నిరోధించడానికి దద్దుర్లను గీరుకోకుండ చూడాలి. రోగికి ఉపయోగించే ఉపకరణాలు వేరుగా ఉంచాలి. ఈ వ్యాధి కంటే దీని వల్ల వచ్చే తదుపరి ఇన్ఫెక్షన్లతో ఎక్కువ ప్రమాదం.

**ఎండాకాలంలో జాగ్రత్తలు పాటించాలి..!**



ఎండాకాలంలో జాగ్రత్తలు పాటించాలి. చిన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి. వ్యాధులు సంక్రమించిన తరువాత హాస్పిటల్ల చుట్టూ తిరగడం కన్నా ముందు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వ్యాధులు రాకుండా నివారించవచ్చు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలి. వ్యాధులు సోకినప్పుడు దగ్గరలో ఉన్న ఆసుపత్రుల్లో సంప్రదించాలి. తాజా ఆహార పదార్థాలను తీసుకోవాలి. మంచి నీళ్ళు అధికంగా తీసుకోవాలి.

**-డాక్టర్ ఎల్, వర్షి మానసిక వైద్య నిపుణులు సుమ హాస్పిటల్ కరీంనగర్**

## మార్కెట్

### దేశంలో అభిమానులను చూరగొన్న అగ్రశ్రేణి హావెల్స్

**అడ్వాన్స్ టెక్నాలజీతో మరిన్ని హంగులు!**

రోజువారీ అనుభవాలను మెరుగుపరిచే వినూత్న పరిష్కారాలను అందించడం ద్వారా ఆధునిక జీవన ప్రదేశాలను మార్చడంలో హావెల్స్ ముందంజలో ఉంది. వినియోగదారుల అవసరాలను లోతుగా అర్థం చేసుకోవడంతోపాటు కంపెనీ గృహ జీవితంలోని ప్రతి అంశంలో తన అడుగు విస్తరించింది. క్రియాత్మకంగా మాత్రమే కాకుండా సౌకర్యవంతమైన, స్టైలిష్, భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే వాతావరణాన్ని సృష్టిస్తుంది.ప్రముఖ ఫాస్ట్-మూవింగ్ ఎలక్ట్రికల్ గూడ్స్ కంపెనీ అయిన హావెల్స్ ఇండియా లిమిటెడ్, ఇప్పటికే జరుపుకున్న ప్రచారాన్ని తాజా దృక్పథంతో మెరుగుపరుస్తోంది. దాని సాంకేతికంగా అభివృద్ధి చెందిన, ఇంధన సామర్థ్యం, ఆకర్షణీయమైన అభిమానుల శ్రేణితో డైనమిక్ వినియోగదారు అవసరాలను తీర్చడంలో దాని నిబద్ధతను ప్రదర్శిస్తోంది. హావెల్స్ (వెలుతురు కింద), స్టీల్త్ (డైరెక్ట్ వాయిస్ కమాండ్), (ఇంధన ఆదా) ఫ్యాన్, సెరా ఫ్యాన్స్, ఎపిక్ సిగ్నియా వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఫ్యాన్లను అందుబాటులోకి తీసుకువచ్చింది హావెల్స్. హావెల్స్ విశ్వసనీయ పేరుగా కొనసాగుతోంది, నిరంతర పురోగతి, డ్రైవింగ్ ఇన్నోవేషన్ ద్వారా ఫ్యాన్ విభాగంలో బలమైన ఉనికిని కొనసాగిస్తోంది. స్మార్ట్ సెన్స్ టెక్నాలజీని ప్రవేశపెట్టడం, ఆకర్షణీయమైన, అత్యుత్తమ ఫ్యాన్లను డిజైన్ చేయడం వరకు, తాజాగా కొత్త ఫ్యాన్ శ్రేణిని ప్రారంభించింది. కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడానికి హావెల్స్ నిరంతరం వినూత్న పరిష్కారాలను అందిస్తోంది. హావెల్స్ ఫ్యాన్లు అధిక పనితీరు బలం స్థిరత్వం మరియు డక్టిలిటీతో వస్తాయి. హావెల్స్ ఫ్యాన్లు వాయిస్ కంట్రోల్, ఎనేబుల్స్, ఆటోమేటిక్ స్పీడ్ అడ్జస్ట్‌మెంట్, ప్రీమియం సౌందర్య శాస్త్రం, హై ఎయిర్ డెలివరీ, రిమోట్ ఆపరేషన్, రివర్స్ రొటేషన్, తక్కువ నాయిస్, లైట్ వెయిట్ వంటి హైటెక్ ఫీచర్లతో అమర్చడం జరిగింది. విశ్వసనీయతకు మారుపేరుగా, హావెల్స్ దాని స్థిరమైన పురోగతి, డ్రైవింగ్ ఆవిష్కరణపై దృష్టి సారించడంతో ఫ్యాన్ విభాగంలో బలమైన ఉనికిని చాటుతోంది. స్మార్ట్ సెన్స్ టెక్నాలజీ నుండి అద్భుతంగా రూపొందించిన ఫ్యాన్లు, టెక్నాలజీ వరకు, హావెల్స్ కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడానికి వినూత్న ఆఫర్‌లను ప్రవేశపెట్టింది. గది అలంకరణకు అనుగుణంగా సైడ్ చేంజబుల్ రివర్సిబుల్ ప్రీమియం వుడ్ బ్లేడ్‌లు.ఆటోమేటిక్ స్పీడ్ అడ్జస్ట్‌మెంట్ కోసం తేమ- ఉష్ణోగ్రత కోసం స్మార్ట్ సెన్సింగ్.శీతాకాలంలో వెచ్చని గాలిని ప్రసరించడానికి రివర్స్ రొటేషన్.డిమ్మబుల్, ట్యూనబుల్ టెక్నిక్‌తో మూడ్ మారుతున్న అండర్‌లైట్.

## బ్యాంకు వినియోగదారులు.. ఈ మెసెజ్‌తో జాగ్రత్త..

ఓటీపీ (వన్ టైమ్ పాస్‌వర్డ్) మోసాలు ఈ రోజుల్లో చాలా సాధారణంగా మారాయి. మీ బ్యాంక్ ఖాతాలు, ఆన్‌లైన్ వాలెట్లు లేదా వ్యక్తిగత సమాచారాన్ని సురక్షితంగా ఉంచుకోవడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం.లేదంటే మీ అకౌంట్ లోని సొమ్మంతా మోసగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోతుంది. ఈ మోసాల నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోవడానికి ఏం చేయాలో చూద్దాం.

**ఓటీపీని ఎవరితోనూ పంచుకోవద్దు**
బ్యాంక్ అధికారి, కస్టమర్ కేర్ ఏజెంట్ లేదా ఎవరైనా ఫోన్‌లో ఓటీపీ అడిగితే అస్సలు చెప్పొద్దు. బ్యాంకులు లేదా నిజమైన సంస్థలు ఎప్పుడూ ఓటీపీ కోసం కాల్ చేయవు. ఇది గుర్తుంచుకోండి. ఓటీపీ మీ ఖాతాకు తాళం లాంటిది.

**అనుమానాస్పద కాల్స్‌కు స్పందించొద్దు**
“మీ ఖాతా బ్లాక్ అయింది” లేదా “మీకు రివార్డ్ వచ్చింది, ఓటీపీ చెప్పండి” అంటూ కాల్స్ వస్తే జాగ్రత్త! వెంటనే ఫోన్ పెట్టేయండి. నిజమైన సమస్య ఉంటే, బ్యాంక్ అధికారిక యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా చెక్ చేయండి.

**లింక్‌లపై క్లిక్ చేయొద్దు**
ఓటీపీ కోసం వచ్చిన మెసేజ్‌లో ఏదైనా లింక్ ఉంటే దాన్ని తాకొద్దు. మోసగాళ్లు ఫేక్ లింక్‌ల ద్వారా మీ ఫోన్‌లోకి చొరబడి సమాచారం దొంగిలించవచ్చు. లింక్ క్లిక్ చేయకుండా, ఓటీపీని మాన్యువల్‌గా ఎంటర్ చేయండి.

**స్క్రీన్ షేరింగ్ యాప్‌లకు దూరంగా ఉండండి**
“మీ సమస్యను సాల్వ్ చేస్తాం” అంటూ ఎనీ డెస్క్, టీమ్ వ్యూవర్ లాంటి యాప్‌లను డౌన్‌లోడ్ చేయమని అడిగితే అస్సలు వినొద్దు. ఇవి మీ ఫోన్‌ను పూర్తిగా మోసగాళ్ల చేతుల్లోకి ఇచ్చినట్టే.



**రెండు-దశల ధృవీకరణ (2ఎఫ్ఏ) ఆన్ చేయండి**
మీ బ్యాంక్ ఖాతా, ఈమెయిల్, లేదా ఇతర ఆన్‌లైన్ ఖాతాలకు రెండు-దశల ధృవీకరణ ఆప్షన్ ఉంచండి. ఓటీపీతో పాటు మరో లేయర్ రక్షణ ఉంటే మోసం జరిగే అవకాశం తగ్గుతుంది.

**మీ ఫోన్‌ను సురక్షితంగా ఉంచండి**
ఫోన్‌లో లాక్ సెట్ చేయండి. పాస్‌వర్డ్ లేదా ఫింగర్‌ప్రింట్ ఉపయోగించండి. ఓటీపీ మెసేజ్‌లు ఎవరి చేతికీ చిక్కకుండా చూసుకోండి.

**మోసం జరిగితే వెంటనే రిపోర్ట్ చేయండి**
ఒకవేళ మీ ఓటీపీ దొంగలకు చిక్కి, డబ్బు పోయినట్టు అనిపిస్తే వెంటనే మీ బ్యాంక్‌కు ఫోన్ చేసి ఖాతాను బ్లాక్ చేయండి. సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయండి.

యాక్సిస్ బ్యాంకు కొత్త ఏ ం ద:ా . . తా జా గా భారతదేశంలో ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో ఒకటైన యాక్సిస్ బ్యాంక్, వినియోగదారుల భద్రతను మెరుగుపరచడానికి, ఓటీపీ సంబంధిత మోసాల నుంచి కస్టమర్లను కాపాడేందుకు కొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. ‘ఓపెన్’ యాప్‌లో తొలిసారిగా ‘ఇన్-యాప్ మొబైల్ ఓటీపీ’ సౌలభ్యాన్ని ప్రారంభించింది. ఈ సరికొత్త సౌలభ్యం ఎస్ ఎంఎస్ ద్వారా ఓటీపీ పంపే బదులు, నేరుగా సమయ ఆధారిత పాస్‌వర్డ్‌లను (టీవోటీపీ) సృష్టిస్తూ టెలికాం నెట్‌వర్క్‌లపై ఆధారపడే అవసరాన్ని తొలగిస్తుంది. ఇది వేగవంతమైన, అత్యంత సురక్షిత ప్రామాణీకరణను అందిస్తూ మోసాల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. సైబర్ బెదిరింపులు పెరుగుతున్న నేపథ్యంలో, ముఖ్యంగా ఎస్ ఎంఎస్ ఆధారిత ఓటీపీలను లక్ష్యంగా చేసిన సిమ్ స్వాప్, ఫిషింగ్ దాడుల సందర్భంలో, యాక్సిస్ బ్యాంక్ ‘ఇన్-యాప్ మొబైల్ ఓటీపీ’ సదుపాయం మోసాల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

## అయిల్ కంపెనీలకు సర్కార్ షాక్.

### -లీటర్‌కు రూ. 2 చొప్పున పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ పెంపు!

పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ పెంచింది కేంద్రం. పెట్రోల్ , డీజిల్ ధరలను లీటర్‌కు రెండు రూపాయల చొప్పున పెంచారు. దేశవ్యాప్తంగా పెట్రోల్ , డీజిల్ సుంకాన్ని పెంచుతూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది.పెట్రోల్ , డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీని రూ.2 పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. పెరిగిన ధరలు ఇవాళ సోమవారం(ఏప్రిల్ 7) అర్ధరాత్రి 12 గంటల నుంచి అమల్లోకి వస్తాయి. అయితే ఎక్సైజ్ సుంకం ఆయిల్ కంపెనీలే భరిస్తాయని, పెట్రోల్ ధరల్లో ఎలాంటి మార్పు లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. సామాన్యుడిపై ఎలాంటి భారం ఉండదని తెలిపింది.దేశవ్యాప్తంగా అయిల్ కంపెనీలకు షాకిచ్చింది కేంద్ర సర్కార్. ప్రజలపై మళ్లీ పెట్రోల్ బాంబు పడింది. పెట్రోల్ , డీజిల్ ధరలను లీటర్‌కు రెండు రూపాయల చొప్పున పెంచారు. దేశవ్యాప్తంగా పెట్రోల్ , డీజిల్ ధరలకు ఎక్సైజ్ సుంకాన్ని పెంచుతూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకాన్ని రూ.2 పెంచింది. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు సోమవారం(ఏప్రిల్ 7) అర్ధరాత్రి 12 గంటల నుంచి వర్తిస్తాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరగడం , భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించిన తరువాత కేంద్రం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని విధిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఎక్సైజ్ సుంకం నేరుగా సామాన్యుడి జేబుపై భారం పడదని కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర తగ్గింది. దీని దృష్ట్యా ప్రభుత్వం భారత్ పెట్రోలియం, రిలయన్స్, హిందూస్తాన్ పెట్రోలియం వంటి పెట్రోలియం కంపెనీలపై ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.2 పెంచింది. ఇప్పుడు ఆ దేశ చమురు కంపెనీ పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిందా లేదా ప్రస్తుత ధరలకే ప్రజలకు పెట్రోల్, డీజిల్ సరఫరా చేస్తూనే ఉందా అనేది చూడాలి.అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర గత కొన్ని రోజులుగా 15 శాతం తగ్గింది. ప్రస్తుతం, అంతర్జాతీయ మార్కెట్లో 1 బ్యారెల్ ముడి చమురు ధర %వి%63.34, ఇది దాని అత్యల్ప స్థాయి. అటువంటి పరిస్థితిలో, దేశంలో పెట్రోల్, డీజిల్ సరఫరా చేసే కంపెనీల లాభాలు పెరిగాయి.

## స్టాక్ మార్కెట్లో గందరగోళం..

# 5 నిమిషాల్లోనే 19 లక్షల కోట్లు అవిరి!

అమెరికా-చైనా మధ్య సుంకాల యుద్ధం, ఆర్థిక మాంద్యం భయం స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులను కదిలించాయి. సోమవారం(ఏప్రిల్ 7), స్టాక్ మార్కెట్ దాదాపు 5 శాతం క్షీణతను చవిచూసింది.దీనివల్ల పెట్టుబడిదారులు రూ.20 లక్షల కోట్లకు పైగా నష్టపోయారు. సెన్సెక్స్ 3,939.68 పాయింట్లు క్షీణించింది. అదే సమయంలో, నిఫ్టీ కూడా 1,160 పాయింట్లకు పైగా క్షీణించింది. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాల రోజున సంభవించిన క్షీణత తర్వాత ఈ క్షీణతను అతిపెద్ద క్షీణతగా పరిగణిస్తున్నారు ఆర్థిక నిపుణులు. స్టాక్ మార్కెట్ దాదాపు 6 శాతం క్షీణతను నమోదు చేసింది. ఒక్క రోజులోనే పెట్టుబడిదారులు రూ.31 లక్షల కోట్లు నష్టపోయారు.అయితే, గత 3 దశాబ్దాలకు పైగా, స్టాక్ మార్కెట్లో ఇలాంటి సందర్భాలు చాలా ఉన్నాయి. స్టాక్ మార్కెట్లో పెద్ద క్షీణత కనిపించింది. 1992లో హర్షద్ మెహతా కుంభకోణం వెలుగులోకి వచ్చినప్పుడు, ఒకే రోజులో దాదాపు 13 శాతం తగ్గుదల కనిపించింది. 2008 ఆర్థిక సంక్షోభాన్ని ఎవరు మర్చిపోగలరు? 2015 %-% 2016లో పతనం తర్వాత, స్టాక్ మార్కెట్ కొంతవరకు కోలుకుంది. కానీ కోవిడ్ స్టాక్ మార్కెట్‌ను మింగేసింది. మార్చి 23న, స్టాక్ మార్కెట్ ఒకే రోజులో 13 శాతానికి పైగా పడిపోయింది. 1992 నుండి 2024 వరకు, ఏ సందర్భంలో స్టాక్ మార్కెట్లో ఒక రోజులో అతిపెద్ద క్షీణత కనిపించింది. పెట్టుబడిదారులు ఎంత నష్టాన్ని చవిచూశారో తెలుసుకుందాం.

**హర్షద్ మెహతా కుంభకోణం**
ఏప్రిల్ 1992 లో హర్షద్ మెహతా కుంభకోణం వెలుగులోకి వచ్చింది. దీని కారణంగా ఏప్రిల్ 29న 570 పాయింట్లు అంటే



12.77% సెన్సెక్స్ క్షీణత నమోదు చేసింది. హర్షద్ మెహతా, బిగ్ బుల్, బ్యాంకుల నుండి రూ. 1,000 కోట్లు అపహరించడం ద్వారా స్టాక్ మార్కెట్‌ను తన ఆటబొమ్మగా చేసుకున్నాడు. ఈ కుంభకోణం బయటపడినప్పుడు, ప్రజల్లో భయాందోళనలు వ్యాపించాయి. దీని ప్రభావంతో 1990లలో పెట్టుబడిదారుల రూ.4,000 కోట్ల డబ్బు మాయమైంది. ఈ గందరగోళాన్ని తొలగించడానికి సెబీ పుట్టింది.

**2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభం**
జనవరి 2008 నుండి మార్చి 2009 వరకు ప్రపంచ ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంది. దీని కారణంగా 61.5% తగ్గుదల (21,206 నుండి 8,160) సెన్సెక్స్ పతనం చవిచూసింది. జనవరి 21, 2008న 1,408 పాయింట్లు (7.4%) నష్టపోయింది. అమెరికాలో లెమాన్ బ్రదర్స్ కుప్పకూలింది. అది అందరినీ కదిలించింది. %ఖీ××%లు భారతదేశం నుండి చాలా వేగంగా నగదును ఉపసంహరించుకున్నారు. ఆ పరిస్థితులు ఆర్థిక మాంద్యంకు దారి తీశాయి. ఆ సమయంలో ట్రిలియన్ల డాలర్లు ఆవిరయ్యాయి. కానీ భారతదేశ బ్యాంకులు బలంగా ఉన్నాయి. 2010 నాటికి, సెన్సెక్స్ తిరిగి పుంజుకుంది.

**షేర్ మార్కెట్ క్రాష్**
చైనాలో 2015 భయాందోళనలు కారణంగా ఆగస్టు 24, 2015 షేర్ మార్కెట్ క్రాష్ అయ్యింది. సెన్సెక్స్ 1,624 పాయింట్లు (5.94%) క్షీణత నమోదు చేసుకుంది. చైనా యువాన్ పతనం, ప్రపంచ మార్కెట్లలో భయాందోళనలు. బ్రెక్సిట్ భయాందోళనలు, చౌకైన చమురును ఆర్థికంగా దెబ్బతీశాయి. భారతదేశం కూడా ఈ క్షీణతలో చిక్కుకుంది. దాని కారణంగా ఒక్క రోజులోనే 7 లక్షల కోట్ల రూపాయలు నష్టపోయాయి. ఇది ఒక హెచ్చరిక. రెండు వైపులా ప్రపంచ సంబంధాలు దెబ్బతిన్నాయి.

## అర్జీల పరిష్కారం సత్వరమే పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి, ఏప్రిల్ 07(నినాదం న్యూస్):** అర్జీల పరిష్కారం సత్వరమే పరిష్కరించాలని ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కాకర్లపల్లిలో సన్న బియ్యం పంపిణీ



**మంథని ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** మంథని మండలం కాకర్లపల్లి గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డు దారులకు సన్నరకం బియ్యం పంపిణీ చేశారు. సోమవారం కాకర్లపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి పాలాభిషేకం చేశారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనవేన ఓదెలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మెండె రాజయ్య మాట్లాడుతూ మా నాయకుడు ఐటి పారిశ్రామల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇచ్చిన మాట ప్రకారం ఆనాడు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఉండి ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలో ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ పేద ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు సన్న బియ్యం అట్టడుగు వర్గాల ఉన్న పేద ప్రజలకు రెండు పూటలా కడుపునిండా అందించే విధంగా శ్రీధర్ బాబు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల బాగోగులు చూస్తోందన్నారు. ఎక్కడా రాజీలేకుండా దశల వారీగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తూ అభివృద్ధి దిశలో ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ల శంకర్, తన్నీరు లక్ష్మణ్, అకుల మల్లయ్య ,ఇసంపెల్లి మహేందర్, చెవుల బాపు ఎలగందుల రవి, భాస్కర్ల రాజయ్య ఎలకుర్తి కత్తన్న వర్షబోయిన రాజయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలగందుల వెంకటేష్ ఉపాధ్యక్షులు ఎలకుర్తి మహేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు గుంటుకు గణేష్ బడుగు సతీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లి లో గడ్డి మందు త్రాగిన వ్యక్తి మృతి

**పెద్దపల్లి నినాదం మార్చి 7(నినాదం న్యూస్):**



జూలపల్లి గ్రామానికి చెందిన ఎం.డి. అజ్గర్ పాషా తండ్రి హైదర్,వ 43 సం, అనునతడు,ఇరిగేషన్ శాఖ లో లష్కర్గా విధులు నిర్వహిస్తున్నాడు. అజ్గర్ పాషాకు ఇద్దరు కూతుర్లు ఉన్నారు.పెద్ద కూతురికి వివాహం కాగా,రెండో కూతురు సల్మా 19 సం,,లు అనునామే అదే గ్రామానికి చెందిన వ్యక్తిని ప్రేమించి తల్లిదండ్రులకు తెలియకుండా వివాహం చేసుకున్నది. తల్లిదండ్రులను కాదని ప్రేమ వివాహం చేసుకున్నదని బాధపడుతూ, మనస్థాపం చెంది మార్చి 06. ఆదివారం రోజున ఉదయం 8.00గంటలకు తాను కౌలుకు చేస్తున్న పొలం వద్ద గడ్డి మందు త్రాగగా, చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి,తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం లో చికిత్స పొందుతూ,ఆదివారం రాత్రి మృతి చదినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతుని భార్య ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జూలపల్లి ఎస్సై సి.హెచ్. సనత్ కుమార్ తెలిపారు.

## జూనియర్ కళాశాల కాంప్లెక్స్‌లోని 5 నెంబర్ షాప్ సీజ్

### -కళాశాల ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి




**సుల్తానాబాద్, ఎప్రిల్ 07 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాల దుకాణ సముదాయంలోని ఐదో నెంబర్ షాపును పై అధికారుల ఆదేశాల మేరకు సీజ్ చేశామని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామ చంద్రారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, ఎలాంటి లీజు అగ్రిమెంట్ లేకుండా షాపులో వ్యాపారం నిర్వహించడం చ ట్టవిరుద్ధమని, పై అధికారుల ఆదేశాల మేరకు సీజ్ చేశామని అన్నారు. అలాగే కామని రాజలింగు మరణాంతరం వారి కుమారులు ఏక అభిప్రాయం లేనందున లీజు అగ్రిమెంట్ చేసుకోలేకపోయారని అన్నారు. అగ్రిమెంట్ కొరకు మూడు దఫాలుగా చర్చలు నిర్వహించామని ,చర్చలు సఫలం కాలేద ని పై అధికారులకుతెలిపామని అన్నారు. అందులో భాగంగానే సోమవారం మధ్యాహ్నం12 గంట లకు స్థానిక ఎస్సై, తాహసిల్దార్ వారి సహకారం తో షాపును స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వినోద్, తో పాటు పోలీస్ సిబ్బంది, కాలేజీ ఇబ్బంది పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి

### -డబ్ల్యూజేఐ ఉగాది పంచాంగం ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి,ఏప్రిల్ 07(నినాదం):**



వర్కింగ్ జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ. అన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) రూపొందించిన శ్రీవిశ్వావసు నామ సంవత్సర పంచాంగ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా నిలుస్తూ సమస్యలను వెలుగులోకి తేవడంతో పాటు, ప్రభుత్వ పథకాల అభివృద్ధి ఫలాలను లబ్దిదారులకు చేరవేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు రాణాప్రతాప్ రజ్జాభయ్య మాట్లాడుతూ, జర్నలిజాన్ని నమ్ముకుని కడుపేదరికాన్ని అనుభవిస్తున్న జర్నలిస్టులకు డబ్ల్యూజేఐ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహ కార్యనిర్వహణ కార్యదర్శి బెజ్జంకి నరేష్,నాయకులు ఎర్రోజు వేణుగోపాల్,జంగ సంపత్,రేవెల్లి తిరుపతి,పూసాల వెంకటేష్,మంథని క్రిష్ణ, పెర్క నీరజ్పాల్గొన్నారు.

### రాజీవ్ యువ వికాసంతో

# మైనారిటీ క్రైస్తవ యువతకు ఉపాధి

- ఈ నెల 14 లోపు రాజీవ్ యువ వికాసం పథకంకు దరఖాస్తులు చేసుకోవాలి
- పెద్దపల్లి జిల్లా ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ ఎం.మహిపాల్ రెడ్డి



**గోదావరిఖని ఏప్రిల్ 07 (నినాదం న్యూస్)** తెలంగాణ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా క్రైస్తవ మైనారిటీ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించబడిరదని పెద్దపల్లి జిల్లా ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ ఎం.మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాస్టర్ పి.డిక్మెట్ తెలిపారు. ఈ పథకానికి ఈ నెల 14లోపు దరఖాస్తు చేసుకోవడానికి గడువు ఉందని తెలిపారు. గోదావరిఖనిలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీస్ చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఫోటో, స్టడీ సర్టిఫికెట్, మొబైల్ నెంబర్, రవాణా రంగ పథకాల కోసం శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కోసం పట్టాదార్ పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, హానీ కలిగించే సమూహ ధృవీకరణ పత్రాలతో ఆన్ లైన్ నందు దరఖాస్తుల సమర్పించాలని అన్నారు. వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 55 సంవత్సరాల వయసు గల వారు, వ్యవసాయ అనుబంధ పథకాలకు 21 నుంచి 60 సంవత్సరాల వయసు గల వారు అర్హులని, మీరు ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50 వేల రూపాయల, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని అన్నారు. గత 5 సంవత్సరాలుగా మైనారిటీ కార్పోరేషన్ ప్రభుత్వం నుంచి సబ్సిడీ పొందిన వ్యక్తులు, కుటుంబ సభ్యులు ఈ పథకానికి అనర్హులని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద మైనారిటీ నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ఈ ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ మైనారిటీ యువత ఆన్ లైన్ పోర్టల్ వెబ్ సైట్ లేదా సంబంధిత మండల ఎంపీడీవో కార్యాలయాలు, పట్టణాలలో మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన క్రైస్తవులకు గరిష్ఠంగా రూ.4లక్షల వరకు ఆర్థిక సహాయం లభిస్తుందని, సహాయం కింద 70 నుంచి వంద శాతం సబ్సిడీ అందించబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని క్రైస్తవులందరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యక్షులు పాస్టర్ బి.రవి పాల్, సంయుక్త కార్యదర్శి పాస్టర్ జె.ప్రజార్షి, ఉపకోశాధికారి పాస్టర్ డి.గాబ్రియేల్, కార్యనిర్వాహక సభ్యులు పాస్టర్ రవి వర్మ, పాస్టర్ ఈ.థామస్, పాస్టర్ చందర్ పాల్, పాస్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

## సన్న బియ్యం సూపర్.. అంటున్న జనం...

### -సన్న బియ్యం కోసం క్యూ కడుతున్న జనం..

### -గతంలో రేషన్ షాపు వైపు చూడని వారు సైతం పరుగులు



**సుల్తానాబాద్, ఎప్రిల్ 07(నినాదం న్యూస్):** సన్న బియ్యం నిజంగానే పేదోడి కడుపు నింపే ప థకం. ఇన్నాళ్లు దొడ్డు బియ్యం తిన లేక అమ్ము కుంటున్న తరుణంలోసర్కారు సన్నబియ్యం ప్రా రంభించడంతో ప్రజలు ఇక పస్తులు ఉండ వలసి న అవసరం లేదని,సంతోషం వ్యక్తం చేస్తున్నారు .రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకం గా ప్రవేశపెట్టిన స న్న బియ్యం పథకం ప్రజాదరణ పొందుతుంది. రే షన్ దుకాణాల్లో సన్న బియ్యం తీసుకునేందుకు లబ్ధిదారులు క్యూకడుతున్నారు.ఉగాది పండుగ రోజున సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభిం చారు. ఈనెల ఎమ్మెల్యే చింతకుంట విజయ రమ ణారావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్న య్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపా ల ప్రకాష్ రావులు ప్రారంభించారు.దీంతో సుల్తా నాబాద్ మండలంలో అన్ని రేషన్ షాపుల్లో డీలర్లు రేషన్ కారు దారులకు సన్న బియ్యం పంపిణీ చే స్తున్నారు.మొన్నటి వరకు రేషన్ షాప్ వైపు చూడ ని వారంతా సన్నబియ్యం పంపిణీ మొదలు కాగా నే ఆగమేఘాల మీద పరుగులు పెట్టకుంటూ వ స్తున్నారు. డీలర్లు సాయంత్రం 8 గంటల వరకు దుకాణంలో ఉంటూ అర్హులైన వారందరికీ అందజే స్తున్నారు. సన్నబియ్యం పంపిణీ చేసినప్పటికి ఇ ప్పటివరకు నగం కోటా ఖాళీ అయిందని, ఈనెల 10లోగా పూర్తికావచ్చనిడీలర్లు బావిస్తున్నారు.ప్రస్తుతం తాము బియ్యం పంపిణీ చేసేందుకు సహా యకులను పెట్టుకునేపరిస్థితివచ్చిందనిచెప్పారు. మండలంలో 19911 రేషన్ కార్డులు ఉండగా 5 3,239 యూనిట్లకు గాను 358.524 టన్నుల స న్న బియ్యాన్ని 43 మంది రేషన్ డీలర్ల కేటాయిం చి ప్రతి నెల పంపిణీ చేస్తున్నారు.సన్న బియ్యం అన్నం బాగుందని, మాలాంటి పేద కుటుంబాలకు సన్న బియ్యం అందించిన సీఎం రేవంత్ రెడ్డికి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు కు ప్రత్యే క కృతజ్ఞతలు తెలుపుతున్నామని అంటున్నారు.

## కాకతీయ పాఠశాలలో ఒలంపియాడ్ బహుమతులు అందజేత



**మంథని ఏప్రిల్ 7( నినాదం న్యూస్):** మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆసియాలోని అతిపెద్ద ఒలంపియాడ్ ఎస్ ఓ ఎఫ్ నిర్వహించిన ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్, నేషనల్ సైన్సు ఒలంపియాడ్ లో మెడల్ ఆఫ్ డిస్టింక్షన్ ,గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ సాధించిన విద్యార్థులకు పాఠశాల ఆవరణలో సోమవారం అభినందన సభ నిర్వహించారు. ఈ పోటీ పరీక్షల్లో మొత్తము 457 మంది పరీక్షకు హాజరయ్యారు. హాజరైన విద్యార్థులలో 306 మంది విద్యార్థిని విద్యార్థులు లెవెల్ టూ కు ఎంపికయ్యారు. లెవెల్ వన్ లో ఎన్ఎస్ఓ నుండి గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సెన్స్ కి 103 మంది ఎంపికయ్యారు. మెడల్ ఆఫ్ డిస్టెన్స్ కు 51 మంది ఐ ఎం ఓ ఎంపికైనారు. గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సెన్స్ కు 164 మంది ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్స్ , గోల్డ్ మెడల్స్ తో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల సిఆర్పి మల్లయ్య, మంథని మండల ట్రస్మా అధ్యక్షులు అశోకన్, స్టేట్ రిసోర్స్ పర్సన్ గిట్ల భరత్ రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. ఇటీవల డీఎస్సీలో ఫిజికల్ సైన్స్ లో మండల టాపర్ గా నిలిచిన శీలం దేవేందర్ రెడ్డిని పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి శాలువాతో సన్మానించారు. సి ఆర్ పి మల్లయ్య మాట్లాడుతూ కాకతీయ పాఠశాలలో పాఠశాల స్థాయి నుండి ఐఐటి పోటీ పరీక్షలకు ముందస్తుగానే విద్యార్థినీ విద్యార్థులను సిద్ధం చేయడం అభినందనీయమని ప్రశంసించారు. మారుమూల ప్రాంత విద్యార్థినీ విద్యార్థులకు కూడా ఇలాంటి పోటీ పరీక్షల గురించి అవగాహన కల్పించి ముందస్తుగా సంసిద్ధులను చేయడం పాఠశాలకే గర్వకారణమని భరత్ రెడ్డి అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయిలో విద్యానందిస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ టి యు మండల ప్రెసిడెంట్ కిషోర్ పాఠశాల డైరెక్టర్స్ రవికిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, ప్రవంతి, పావనీ, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం భోజనాన్ని ఆరగించిన సిర్పూర్ ఎమ్మెల్యే



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 07(నినాదం న్యూస్)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ మండలం మారుమూల గ్రామమైన ఊట్పల్లిలో సోమవారం సన్న బియ్యం లబ్ధిదారుడు గిరిజనుడైన మర్సకోల లింగు ఇంట్లో సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్సీ దండే విఠల్ భోజనం చేశారు.ఈ సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ రేషన్ షాపులో ఇచ్చే సన్న బియ్యం అన్నం ముద్ద అయితే రెండు మూడు నెలలు పాతబడిన తర్వాత వండుకుంటే ముద్ద అయ్యే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారులందరూ సన్న బియ్యం పథకాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. సన్నబియ్యం పథకానికి కేంద్ర ప్రభుత్వం 80 శాతం నిధులుస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం నిధులు కలుపుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి సన్న బియ్యం పథకం వల్ల ఆహార భద్రత సమకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డేవిడ్ అడిషనల్ కలెక్టర్ (సివిల్ సప్లైస్ ), ,కాగజ్ నగర్ ఎమ్మార్వో కిరణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల భద్రతే షీ టీం ప్రధాన కర్తవ్యం

### ఎస్సై హైమ



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 7(నినాదం న్యూస్):** మహిళల భద్రత షీ టీం ముఖ్య లక్ష్యం అని ఎస్సై హైమ పేర్కొన్నారు. సోమవారం నస్పూర్ లోని సృష్టి ఇన్ స్టి ట్యూట్ 12 వ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు షీ టీమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ... ఆకతాయిల ఆట కట్టించి మహిళలకు రక్షణ కల్పించేది షి టీం కర్తవ్యం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు వారి పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్గురించి తెలపాలని, మహిళలు ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఫిర్యాదు పై తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి సంబంధిత విభాగాలకు సమాచారం అందజేయడం ద్వారా ఫిర్యాదు చేసిన మహిళకు షీ టీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు. ఆకతాయిల నుండి మరి ఏ ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలనుకుంటే 6303923700 నెంబర్ సంప్రదించాలని కోరారు. అలాగే అత్యవసర సమయంలో డయల్ 100 కి ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అనంతరం వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ స్టి ట్యూట్ డైరెక్టర్లు అంబాల రాజ్ కుమార్, భాస్కర్,శంకర్, షీ టీం సభ్యులు జ్యోతి, శ్రీలత,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్యంతో చదివితే ఉజ్వల భవిష్యత్తు

### -ఆర్వి లిటిల్ కిడ్స్ అధినేత సమత లింగమూర్తి





**ఎలిగేడు (సుల్తానాబాద్), ఏప్రిల్ 07(నినాదం న్యూస్):** లక్ష్యంతో చదివితే విద్యార్థులకు ఉజ్వల భవిష్య త్తు ఉంటుందని ఆర్వి లిటిల్ కిడ్స్ ఇంగ్లీష్ మీడి యం స్కూల్ అధినేత సమత లింగమూర్తి అన్నా రు. సోమవారం పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రంలో ఆర్ వి లిటిల్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ, తమ పాఠశాల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాట లు వేసే విధంగా తీర్చిదిద్దుతుందని అన్నారు. వి ద్యార్థులు విద్యాబుద్ధులతో అంతేకాకుండా సం స్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ప్రతి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. వి ద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణం గా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. వి ద్యార్థులు అనుకున్న లక్ష్యాలను చేరుకునే విధం గా తమ పాఠశాల ఎప్పుడు కృషి చేస్తుందని తె లిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని వి ద్యార్థులు చేసిన సాంస్కృత కార్యక్రమాలుఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యా యుల పాటు విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పేదల కడుపు నింపేందుకు ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ



**చెన్నూర్ ఏప్రిల్. 7 ( నినాదం న్యూస్ ):** రాష్ట్రంలోని పేదల కడుపు నింపేందుకు ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాపా గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పీటీసీ కరుణాసాగర్రావు, హేమంత్ రెడ్డి అన్నారు. చెన్నూర్ మండలంలోని కొమ్మెర గ్రామంలో ప్రజా పంపిణీ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని పేదలకు సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీ కృష్ణ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం పేదల అభ్యున్నతికి పెద్దపీటవేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కుంట శంకర్, రాజా గౌడ్, పవన్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 07(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల, సిర్పూర్ మండల కేంద్రాలలో లబ్ధిదారులకు సోమవారం సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డ పెళ్లి కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు పుష్పలత, శ్రీనివాస్, భాజపా మండల అధ్యక్షులు విజయ్, మాజీ సర్పంచ్‌లు బందురావు, శ్యామల, గురుదాస్, కవిరాజ్, శ్రీను, మధు, విజయ్, చొకారామ్, శంకర్, అశోక్, మహేష్, రంగన్న, జావిద్, భూమన్న, నాగేందర్, శంకర్, సాయి, అశోక్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- మహిళా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం
- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ,ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** నిరుపేదలకు అండగా, మహిళా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని డేగబాబు ఫంక్షన్ హాల్ లో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి చెక్కులు 470 చెక్కులకు గాను నాలుగు కోట్ల 70 లక్షల 54, 520 మంజూరైనట్లుగా తెలిపారు. కోదాడ మండలం 202, మునగాల మండలం 90, అనంతగిరి మండలం 62, చిలుకూరు మండలం 60, నడిగూడెం మండలం 56 చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని కుల, మతాలకు అతీతంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ప్రతి ఇంటికి కుటుంబ భారాన్ని మోసే ఇంటి పెద్దగా బాధ్యతలు నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు గత ప్రభుత్వాల మాదిరిగా అరచేతిలో స్వర్గాన్ని చూపే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలకు పరిమితం కాలేదని గుర్తు చేశారు.ప్రతి కుటుంబ పేదరిక సమస్యను ఆదుకోవడానికి పార్టీ ప్రాధాన్యత నిస్తుందని తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కోదాడ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, నడిగూడెం మండల అధ్యక్షులు బూత్కూరు వెంకటరెడ్డి, మునగాల మండల అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కోదాడ పట్టణ ఉపాధ్యక్షులు ఎడవెల్లి బాల్ రెడ్డి,తాసిల్దార్లు వాజిద్ అలీ, హిమ బిందు, ఆంజనేయులు, సరిత, ధ్రువ కుమార్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

### 2 లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయడమే

# ప్రభుత్వ లక్ష్యం : శ్రీధర్ బాబు



తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఇంజినీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ 'ఎడ్గర్ పాంగ్' నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధులు సోమవారం(ఏప్రిల్ 7) డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబుతో ప్రత్యేక సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అవగాహన ఒప్పందం చేస్తున్నారు. తాజా నిర్ణయంతో రాష్ట్రంలో నిరుద్యోగ ఇంజనీర్లకు మేలు జరుగుతుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.'ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్ గా తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు సింగపూర్ ప్రతినిధులకు వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, అక్కడే ఏర్పాటు చేయబోతున్న ఏఐ యూనివర్సిటీ గురించి తెలిపారు. ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయన్నారు.గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)కు హబ్ గా హైదరాబాద్ మారుతుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఏడాది వ్యవధిలోనే ఐటీ, హాస్పిటాలిటీ, ఇతర రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యాయని చెప్పారు. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. పరిశ్రమల ఏర్పాటును ఒక్క హైదరాబాద్ కే పరిమితం చేయకుండా వరంగల్, కరీంనగర్ లాంటి ఇతర నగరాలకు విస్తరించేలా పారిశ్రామి కవేత్తలను ప్రోత్సహిస్తున్నామన్నారు. తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలపై స్థానిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించాలని ప్రతినిధుల బృందాన్ని కోరారు. టెక్నాలజీ, స్కిల్ డెవలెప్ మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కాన్సూల్ వైష్ణవి వాసుదేవన్, ఫస్ట్ సెక్రటరీ(ఎకానమిక్) వివేక్ రఘు రామన్, పాల్గొన్నారు.

### ఓట్ల కోసమే

# బీజేపీ ప్రజల మధ్య మత చిచ్చు







- ఎమోషనల్ బ్లాక్ మేయిలర్స్..
- వారికి రాజ్యాంగ విలువల పట్ల గౌరవం లేదు
- కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికలు జరుపకుండ అయిదు ఏండ్లుగా నామినేటెడ్ వ్యక్తులతో పాలన సాగదీస్తున్నరు
- పాద యాత్రలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఏప్రిల్07, (నినాదం న్యూస్):** బీజెపి దేశవ్యాప్తంగా అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టి జై బాపు.. జై భీం.. జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో జరిగింది. సోమవారం 4 వ వార్డు గాంధీ విగ్రహం నుంచి పికెట్ లోని అంబేద్కర్ విగ్రహం వరకూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి చేస్తున్న మత రాజకీయాలు దేశాన్ని ముక్కలు చేస్తుందని, ప్రజలను మభ్యపెడుతూ జనాలను ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేస్తుందన్నారు. ఆ పార్టీ స్వార్ధ రాజకీయాల కోసం అత్యంత పవిత్రమైన రాజ్యాంగాన్ని, రాజ్యాంగ రచయితను అవమానపరుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ దళిత రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్య పరచడమే ఈ పాదయాత్ర ఉద్దేశ్యం అని అన్నారు. అధికారం ఒకే చోట కేంద్రీకృతం అవ్వకుండా అధికార వికేంద్రీకరణలో భాగంగా స్థానిక సంస్థలను ఏర్పాటు చేసింది రాజ్యాంగం కానీ ఆ రాజ్యాంగ స్ఫూర్తికి ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ కంటోన్మెంటులో బోర్డు ఎన్నికలు నిర్వహించకుండా ఐదేళ్లకు పైగా కేంద్ర ప్రభుత్వం నామినేటెడ్ మెంబర్ తో పరిపాలన సాగిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతోందని ఎమ్మెల్యే శ్రీగణేష్ విమర్శించారు.ఈ పాదయాత్రలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కంటోన్మెంట్ కోఆర్డినేటర్ వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన శ్రీ మహామ్మాయిదేవి ఆలయం

- నేటి నుంచి 5 రోజులపాటు అత్యంత వైభవంగా వేడు కలు
- ప్రతిరోజు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, నిత్య అన్నదాన కార్యక్రమాలు




**సుల్తానాబాద్,ఏప్రిల్ 07 (నినాదం న్యూస్):** ఈనెల 8 నుంచి 12 వరకు ఐదు రోజులపాటు అత్యంత వైభవంగా జరిగే శ్రీశ్రీశ్రీ మహ మ్మాయిదేవి ఆలయంబ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది.సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలో గల రాజీ వ్ రహదారికి అతి సమీపంలో హుస్సేమియావా గు తీరాన వెలసిన శ్రీ అఖిలాం డకోటి బ్రహ్మాండ నాయకి ఆది పరాశక్తియైన శ్రీశ్రీశ్రీ మహమ్మాయి దేవి బ్రహ్మోత్సవములు అత్యంత వైభవంగా జరిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ బ్రహ్మోత్సవ నిర్వాహకులు దేవర కొండ కృష్ణ మాచార్యులు తెలిపారు.శ్రీ మహామ్మాయి దేవి స్వయంభువుగా వెలిసిన దేవాలయాల్లో భారతదేశం లో ఉన్న పురాతన దేవాలయంలో ఇది రెండవది. ఒకటి ముంబై పట్టణం లోనూ,రెండవదిచిన్నకల్వ ల గ్రామంలోనూ కలదు.ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలు కమణీయంగా, కన్నుల పండుగగా జరిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తున్నారని సూచించారు. అలాగే ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల్లో అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాది మంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని మాట్లాడారు. ఈ ఐదు రోజుల పాటు ప్రతినిత్యం పురోహితులు, వే ద పండితుల మంత్రోచ్ఛరణములతో కూడిన ప్ర త్యేక పూజలు, హెూమాలు, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలా గే ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించ బ డుతుందని అన్నారు. అలాగే ఉమామహేశ్వర స్వాముల కళ్యాణం హనుమాన్ జయంతి వేడుక లు ఘనంగా జరుపబడతాయని తెలిపారు.

## నినాదం సినిమా


### ఒమన్‌లో

# విజయ్, రష్మిక ఎంజాయ్





గత కొద్ది రోజులుగా విజయ్ దేవరకొండ-రష్మికల రిలేషన్ షిప్ గురించి ఎన్నో వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. కాని దానికి వారు సరైన క్లారిటీ ఇవ్వడం లేదు. ఓ రకంగా దోబూచులాడుతున్నారు. ఫెస్టివల్స్ ని కలిసే సెలబ్రేట్ చేసుకుంటున్నారు. వెకేషన్స్‌కి కలిసే వెళుతున్నారు. ఇద్దరిలో ఎవరి బర్త్ డే అయిన కూడా ఏదో వెకేషన్‌కి వెళ్లి అక్కడే కలిసి చేసుకుంటున్నారు. అయితే ఏప్రిల్ 5న రష్మిక బర్త్ డే కాగా, ఆమె తన బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం ఒమన్ వెళ్లారు. అక్కడ దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది 'విజయ్ దేవరకొండ ఎక్కడ?' అంటూ కామెంట్ చేశారు.అయితే విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు షేర్ చేయడంతో ఇద్దరు కలిసే ఉన్నారనే చర్చ మొదలైంది. విజయ్ దేవరకొండ అండ్ రష్మిక ఇద్దరు విడివిడిగా ఒమన్ వెళ్లినట్టు తెలుస్తుంది. రష్మిక కంటే ఒక్క రోజు ముందు ముంబై నుంచి విజయ్ దేవరకొండ ఒమన్‌కి బయలుదేరాడు. ఆ తర్వాత రోజు నేషనల్ క్రష్ రష్మిక వెళ్ళింది. ఇద్దరు ఒకే చోటకు వెళ్లారనే సంగతి ఆడియన్స్ అందరికీ అర్ధమవుతుంది. మొదట రష్మిక మందన్నా పంచుకున్న ఫోటోలలో ఆమె సముద్రపు ఒడ్డున బోట్‌లో విందు ఆరగిస్తుంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ సముద్ర తీరంలో గుర్రపు స్వారీ చేస్తున్న ఫోటోలను, నడుస్తున్న ఫోటోలను విడుదల చేశారు. అవి చూసాక ఇద్దరు ఒకే చోట ఉన్నారని నెటిజన్స్ భావిస్తున్నారు. తమ ప్రేమ గురించి విజయ్ దేవరకొండ ఇలా క్లూ ఇచ్చాడని, వీలైనంత తొందరలోనే వారి రిలేషన్ షిప్‌కి సంబంధించి పూర్తి క్లారిటీ అయితే వస్తుందని నెటిజన్స్ అంటున్నారు. సినిమాల విషయానికి వస్తే విజయ్ దేవరకొండ హీరోగా జెర్సీ మళ్ళీరావా సినిమాల ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబోలో 'కింగ్‌డమ్ చిత్రం రూపొందుతుంది. కొద్ది రోజుల క్రితం సినిమాకి సంబంధించిన టీజర్ విడుదల కాగా, ఇది సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ సారి విజయ్ దేవరకొండ ఎలాగైన పాన్ ఇండియా హిట్ కొట్టడం కన్ఫర్మ్ అని ఫ్యాన్స్ భావిస్తున్నారు.



# బేబీ హీరోయిన్‌కు ఆఫర్లు

బేబీ సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలో స్టార్ డమ్ సంపాదించుకుంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో వరుస ఆఫర్స్ వచ్చాయి. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ సరసన జాక్ చిత్రంలో నటిస్తుంది ఈ వయ్యారి. ఈ మూవీ ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలకానుంది. ఈ క్రమంలోనే జాక్ మూవీ ప్రమోషన్లలో భాగంగా సిద్ధు, వైష్ణవి ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవల భీమవరంలోని విష్ణు కాలేజీలో నిర్వహించిన ఈవెంట్లో జాక్ చిత్రయూనిట్ సందడి చేసింది. ఈ కార్యక్రమంలో అక్కడి విద్యార్థులతో సిద్దు, వైష్ణవి ఇంట్రాక్ట్ అయ్యారు. అక్కడి స్టూడెంట్స్ చేసిన అల్లరి, డ్యాన్సులు చూసి మురిసిపోయారు. ఈ క్రమంలోనే స్టేజ్ మీద వైష్ణవి మాట్లాడుతూ స్టూడెంట్ లైఫ్, కాలేజీ జీవితం గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. అదే సమయంలో భీమవరంలో అని మర్చిపోయి రాజమండ్రి అనేసింది. ప్రస్తుతం జాక్ సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. కొన్ని రోజులుగా హీరో సిద్ధు జొన్నలగడ్డతో కలిసి పలు ఇంటర్వ్యూలు, ఈవెంట్లలో పాల్గొంటుంది. తాజాగా భీమవరంలో జరిగన ఈవెంట్లో పాల్గొన్న ఈ బ్యూటీ ఆ ఊరు పేరునే మర్చిపోయింది. దీంతో ఆమెకు హీరో సిద్ధు జొన్నలగడ్డ సాయం చేశారు.



# ధనుష్‌పై శివకార్తికేయపై చేయి

కోలీవుడ్‌లో ఇప్పుడు మీడియం హీరోలదే హవా! యాంకర్‌గా వచ్చి ఆపైన సినిమాల్లోకి వచ్చి అంచెలంచెలుగా ఎదిగి ఇవాళ తారాస్థాయిని చేరుకున్నాడు శివ కార్తికేయన్. అయితే... తమిళ చిత్రసీమలో ఇవాళ ఏ స్థాయి హీరోకూ సాలిడ్ హిట్స్ అనేవి పడటం లేదు. అజిత్ కు మంచి విజయం దక్కి చాలా కాలమే అయ్యింది. దాంతో అతని అభిమానులు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' మీదే ఆశలు పెట్టుకున్నారు. ఇక విజయ్ ఇప్పుడు సినిమాల మీద కంటే... రాజకీయాల మీదనే ఎక్కువ దృష్టి పెడుతున్నాడు. పొంగల్ కు రాబోతున్న 'జన నాయగన్' ఆయన చివరి చిత్రం అనే ప్రచారం బాగా జరుగుతోంది. ఇక రజనీకాంత్ 'జైలర్' సక్సెస్ తర్వాత వచ్చిన 'లాల్ సలామ్' ఆడలేదు. దాంతో ఆగస్ట్ 14న రాబోతున్న 'కూలీ'తో ఆయన తిరిగి సక్సెస్ ట్రాక్ ఎక్కుతాడని నమ్ముతున్నారు. కమల్ హాసన్ నటించిన 'విక్రమ్' మంచి విజయాన్ని అందుకున్నా... ఆ తర్వాత సోలోగా చేసిన 'ఇండియన్ -2' పరాజయం పాలైంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741